# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## ఏపీలో మొట్టమొదటి క్యాంటం డీప్‌టెక్ ఇంక్యుబేటర్

గన్నవరం మేధా టవర్స్ వేదికగా నేడు ప్రారంభం

- వివరాలు 6 లో..



# పెట్టుబడుల జాతర

- పేద, మధ్యతరగతికి పారిశ్రామికాభివృద్ధి ఫలాలు
- ఉద్యోగాలే కాదు..కంపెనీలు పెట్టేలా సహకారం
- స్టార్టప్‌లను ప్రోత్సహిస్తూ ఆర్టీఐహెచ్ సేవల వినియోగం
- ఇథనాల్.. సెమీ కండక్టర్ల పరిశ్రమలకు ప్రోత్సాహం
- మైక్రో ఇరిగేషన్ ఎక్విప్మెంట్ పార్క్ ఏర్పాటుకు చర్యలు
- పారిశ్రామిక ప్రాంతాల వద్ద తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం
- 18వ ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.30,515 కోట్ల పెట్టుబడులకు బోర్డు ఆమోదం

2

సచివాలయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో 18వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. 50 కంపెనీల ఏర్పాటుకు సంబంధించి రూ.30,515 కోట్ల పెట్టుబడులకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ కంపెనీల ద్వారా మొత్తంగా 29677 ఉద్యోగాలు రానున్నాయి. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా పేద, మధ్యతరగతి వారికి ఉద్యోగాలు కల్పించడమే కాదు.. సామాన్యులు కూడా కంపెనీలు స్థాపించే అవకాశం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. స్టార్టప్ కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహం అందిస్తూ ఆర్టీఐహెచ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




## కోల్‌కతాకు లోకేష్

### నేడు ఐసీసీ ప్లీనరీకి హాజరు

మంత్రి నారా లోకేష్ గురువారం సాయంత్రం కోల్‌కతా చేరుకున్నారు. తెలుగువారు, ఆ రాష్ట్ర అధికారులు ఘనస్వాగతం పలికారు. శుక్రవారం ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలు అనే అంశంపై ఐటీసీ సోనార్ హోటల్‌లో జరిగే ప్లీనరీలో లోకేష్ పాల్గొంటారు.

## పశ్చిమబెంగాల్ సీఎంతో లోకేష్ భేటీ

- ఏపీలో సంక్షేమ పాలన, పెట్టుబడులపై వివరణ
- రెండురాష్ట్రాల బంధం బలోపేతానికి ఆకాంక్ష
- మత్స్యసంపద,ఎగుమతుల్లో సహకరించుకుందాం
- టీటీడీ ఆలయ నిర్మాణానికి స్థలం కోసం విజ్ఞప్తి



పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారిని కోల్‌క తాలో మంత్రి నారా లోకేష్ గురువారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీలో అమలుచేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం, సంక్షేమ పాలన మెకానిజం, డిజిటల్ గవర్నెన్స్, రియల్ టైమ్ మానిటరింగ్ ఫలితాలను వివరించారు. రెండు రాష్ట్రాల సాంస్కృతిక బంధాలను మరింత బలోపేతం చేద్దామని కోరారు. మత్స్యసంపద పెంపు, ఎగుమతుల్లో పరస్పర సహకారంతో మరింత అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు.
ఈ ప్రతిపాదనలపై సువేందు అధికారి సానుకూలంగా స్పందించారు.

5



## తిరుపతికి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ

జేఎస్ఎస్ మహా విద్యాపీఠంతో ఒప్పందం

లోకేష్ సమక్షంలో ఎంవోయూ

3

ప్రజాప్రభుత్వంలో తిరుపతికి మరో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ తరలిరానుంది. మైసూరుకు చెందిన జేఎస్ఎస్ మహావిద్యాపీఠం ఆధ్వర్యంలో జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ క్యాంపస్ సెంటర్ ఏర్పాటుకు లోకేష్ సమక్షంలో ఏపీ ఉన్నత విద్యామండలి జగద్గురు శ్రీ శివరాత్రీశ్వర మహా విద్యాపీఠంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది.

### పొగాకు రకం ఏదైనా కనిష్ఠం

## కిలో రూ.200కి తగ్గకూడదు



- నో బిడ్, లో బిడ్ తేడా ఉండకూడదు
- మార్కెట్‌కు వస్తే తిరిగి వెనక్కు వెళ్లకూడదు
- అనధికారిక కొనుగోళ్లపై కఠిన చర్యలు
- రైతులను ఆదుకునేలా కేంద్రంతో చర్చిస్తాం
- ట్రేడర్లు, పొగాకు రైతులతో సమీక్షలో చంద్రబాబు

పొగాకు రైతుల ప్రయోజనాలను కాపాడడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మార్కెట్‌లో పొగాకు రకం ఏదైనా కిలో రూ.200 కంటే తగ్గడానికి వీల్లేదని స్పష్టం చేశారు. సచివాలయంలో పొగాకు రైతులు, ట్రేడర్లతో సమావేశం నిర్వహించి పొగాకు ధరలపై సమీక్షించారు. రైతులు మార్కెట్‌కు తెచ్చిన పొగాకు బేళ్లను వెనక్కి పంపే పరిస్థితులు అస్సలు ఉండకూడదని, మార్కెట్లోకి వచ్చిన పొగాకును కంపెనీలు కొనుగోలు చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. పొగాకు మార్కెట్ స్థిరీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు.

- వివరాలు 4 లో..

### సీఎం చంద్రబాబు చొరవతో

## ఆక్వా ఫీడ్ ధరల తగ్గింపు

- తయారీదారులు, రైతులతో సమావేశం
- ధరల స్థిరీకరణ కమిటీ.. నివేదికకు ఆదేశం
- నిర్ణయాలపై కృతజ్ఞతలు తెలిపిన రైతాంగం

4



చైతన్యరథం

# పేద, మధ్యతరగతికి

# పారిశ్రామికాభివృద్ధి ఫలాలు



- ఉద్యోగాలే కాదు.. కంపెనీలు పెట్టేలా సహకారం
- స్టార్టప్‌లను ప్రోత్సహిస్తూ ఆర్టీఐహెచ్ సేవల వినియోగం
- ఇథనాల్..సెమీ కండక్టర్ల పరిశ్రమలకు ప్రోత్సాహం
- మైక్రో ఇరిగేషన్ ఎక్విప్మెంట్ పార్క్ ఏర్పాటుకు చర్యలు
- పారిశ్రామిక ప్రాంతాల వద్ద తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం
- 18వ ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.30,515 కోట్ల పెట్టుబడులకు బోర్డు ఆమోదం

అమరావతి(చైతన్యరథం): పారిశ్రామికాభివృద్ధి ఫలాలు పేద, మధ్యతరగతి ప్రజలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఏపీలో ఏర్పాట య్యే పారిశ్రామిక ఎకో సిస్టంను రూపొందించాలని స్పష్టం చేశా రు. పరిశ్రమలు, కంపెనీలను ధనికులే స్థాపించగలరనే భావన పోయేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో 18వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ కంపెనీల ఏర్పాటుకు అనుమతులిచ్చారు. మొత్తంగా 50 కంపెనీ లకు సంబంధించి రూ.30,515 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ కంపెనీల ద్వారా మొత్తంగా 29677 ఉద్యోగాలు రానున్నాయి.

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్దఎత్తున పారిశ్రామికాభివృద్ధి జరుగుతోంది. అందు లో భాగంగా పేద, మధ్యతరగతి వారికి ఉద్యోగాలు కల్పించడమే కాదు.. సామాన్యులు కూడా కంపెనీలు స్థాపించే అవకాశం కల్పిం చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు స్టార్టప్ కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహం అందిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్టీఐహెచ్ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్టీఐహెచ్ పరిధిలోని స్టార్టప్ కంపెనీల కు వెంచర్ క్యాపిటలిస్టుల నుంచి పెట్టుబడులు వచ్చేలా చూడాలి. ఈ విధానాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలి. దీనికి అనుగుణంగా ఎకో సిస్టం ఏర్పాటు చేసే అంశంపై అధికారులు ఫోకస్ పెట్టాలి. ఇక వచ్చే పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్ తయారుచేసే దిశగా విద్యాశాఖ ఆలోచన చేయాలి. పరిశ్రమలు, ప్రాజెక్టుల్లో ఎలాంటి ట్రెండ్స్ వస్తున్నాయో గమనించి దానికి అనుగుణంగా కరిక్యులమ్ రూపొందించాలి. రోబోటిక్స్ లాంటి ఆధునిక టెక్నాల జీ కోర్సులు కూడా మన విద్యాసంస్థల్లో ఉండాలి. వివిధ ప్రాజెక్టు లకు సంబంధించి నాన్ సీరియస్ ప్లేయర్స్‌కు ఏపీలో చోటులేదు. ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చాక వెంటనే పనులు మొదలు పెట్టేలా చూడాలి. పనులు ప్రారంభించని సంస్థలతో టచ్‌లో ఉం టూ ఫాలో అప్ చేయాలని స్పష్టం చేశారు.

## ఆటోమేషన్‌లో పారిశ్రామిక అనుమతులు

ఇథనాల్ తయారీ విషయంలో ముందడుగు వేయాలి. 40 శాతం ఇథనాల్ బ్లెండ్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. ఇథనాల్ తయారీ పరిశ్రమలను ప్రోత్సహిస్తే రైతులకు ప్రయోజ నం కలుగుతుంది. ఇథనాల్ బేస్డ్ ఇంధనం ఎక్కువగా ఉపయోగిస్తే దిగుమతి చేసుకునే ఇంధన భారం తగ్గుతుంది. బయో ఫ్యూయల్స్ రంగాన్ని మరింత ప్రోత్సహించాల్సి ఉంది. ఈ విషయంపై ఆయిల్ కంపెనీలతో సంప్రదింపులు జరపాలి. అలాగే వివిధ రంగాల్లో ప్రాజెక్టులు తీసుకురావడంతో పాటు విద్యుత్ సరఫరా అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రాజెక్టులు వచ్చేలా చూడాలి.

ఈ ఏడాది డిమాండ్‌లో 17 శాతం వృద్ధి నమోదైంది. ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య విభాగాల వినియో గానికి అనుగుణంగా విద్యుత్ ఎంత అవసరం అవుతుందో అంచ నాలు తయారుచేయాలి. సోలార్ విండ్, పంప్డ్ స్టోరేజితో పాటు బెస్(బీఈఎస్ఎస్) టెక్నాలజీకే ఇక భవిష్యత్. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీకి అనుగుణంగా పంప్డ్ స్టోరేజీ సహా ఇతర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు చేపట్టాలి. లిథియం అయాన్ బ్యాటరీల ఉత్పత్తిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. ఈవీలకు ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీలపై దృష్టి పెట్టాలి. బ్యాటరీ టెక్నాలజీపై ఎక్కువ దృష్టి పెట్టండి. డేటా సెంటర్ల ఏర్పాటు విషయంలో విద్యుత్ వినియోగం అనేది అత్యంత కీలకం. డేటా సెంటర్ల అనుమతుల విషయంలో దీన్ని దృష్టిలో పెట్టుకోవాలి. సెమీ కండక్టర్లపై ఎక్కువ దృష్టి సారించాలి. దానికి సంబంధించిన ఎకోసిస్టంపై ఎక్కువ ఫోకస్ చేయాలని సూచించారు.

## మైక్రో ఇరిగేషన్‌కు ప్రాధాన్యం

ఇక మైక్రో ఇరిగేషన్ రైతుల కోసం మైక్రో ఇరిగేషన్ ఎక్విప్మెం ట్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి. మైక్రో ఇరిగేషన్ పరిక రాల తయారీ కంపెనీలను ఎంకరేజ్ చేద్దాం. భవిష్యత్తులో హార్టికల్చర్, ఫ్లోరీకల్చర్‌కు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. దీంతో మైక్రో ఇరిగేషన్‌కు ప్రాధాన్యత పెరుగుతుంది. ఈ క్రమంలో మైక్రో ఇరిగేషన్ పరికరాల పరిశ్రమలను ప్రోత్సహించా ల్సిన అవసరం ఉంది. దీని వల్ల రైతులకూ తక్కువ ధరలో మైక్రో ఇరిగేషన్ ఎక్విప్మెంట్ అందుబాటులోకి వస్తుంది. అమరావతిలో ఏఐ, ఆల్గారిథమ్స్ క్వాంటం అప్లికేషన్ల రూపకల్పన మొదలైంది. ప్రాజెక్టుల అనుమతులు, భూ కేటాయింపులు వంటివి సులభత రంగా అందించాలి. దీంతో పాటు రాజకీయ జోక్యం అనేది లేకుం డా చూడాలి. అన్ని నిబంధనలు పాటించిన ప్రాజెక్టులకు ఆటోమా షన్ పద్ధతిలో అనుమతులు లభించే విధానాన్ని అనుసరిస్తే రాజకీయ జోక్యం తగ్గిపోతుంది. ఆ దిశగా అధికారులు ఆలోచన లు చేయాలిఅమరావతి క్వాంటం వ్యాలీకి సంబంధించి ఓ ఎకోసిస్టమ్ రావాలి. టవర్లతో పాటు టెక్నాలజీ పార్క్ రావాలి. క్వాంటం అప్లికేషన్లతో పాటు క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు కూడా రావాలి. మరోవైపు ఆటోమొబైల్ పరిశ్రమలకు శ్రీసిటీ సహా అనంతపురం జిల్లా కూడా కీలకం. తిరుపతి, శ్రీసిటీలు రాయల్ ఎన్ ఫీల్డ్, ఇసుజు, హీరో లాంటి ఆటోమొబైల్ కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయి. అనంతపురంలో కియా కార్ల ఉత్పత్తి జరుగుతోంది. పుట్టపర్తిలో 5వ జనరేషన్ ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ఫెసిలిటీ కేంద్రం వేగంగా గ్రౌండ్ కావాలి. ఫైటర్ జెట్ తయారీ కేంద్రం పనుల విషయంలో నిరంతరం ఫాలో అప్ చేస్తూ ఉండాలి. కేంద్రా నికీ ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలి. ఏమైనా ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కారం చూపాలి. బెంగుళూరు-పుట్టపర్తి డిఫెన్స్ కారిడార్‌గా మారుతుంది. ఏరోస్పేస్ కారిడార్‌గా ఈ ప్రాంతాన్ని మార్చాలి. తాడిపత్రి- అనంతపూర్ మధ్య ఓ ఎయిర్ స్ట్రిప్ వచ్చే లా చూడాలని సూచించారు.

## జొన్నగిరి.. స్వర్ణగిరి

పర్యాటకులు ఎక్కువ సమయం రాష్ట్రంలో గడిపేలా హోటళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి. మహీంద్రా క్లబ్ సంస్థ బీచ్ రిసార్ట్స్, పులికాట్ లేక్ వద్ద కూడా ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారు. అరకు లాంటి ప్రాంతాల్లోనూ ఐటీడీఏ భాగ స్వామ్యంతో మహీంద్రా ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. టెంపుల్ టూరిజంను ప్రోత్సహించేలా కొత్తగా అభివృద్ధి చెందుతున్న పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రాలను గుర్తించివాటి వద్ద పెట్టుబడులు వచ్చేలా చూడాలి. తిరుపతి, అమరావతి, విశాఖలలో బాబా రామ్‌దేవ్ యోగా

- (మిగతా వివరాలు 3లో)





## ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేస్తేనే ప్రోత్సాహకాలు: మంత్రి లోకేష్

ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేస్తేనే ప్రోత్సాహకాలు, మినహాయిం పులను అమలు చేయాలని మంత్రి నారా లోకేష్ సూచించారు. భూ కేటాయింపులు జరిగిన తర్వాత వేగంగా ప్రాజెక్టులు ప్రారంభం కావాలి. అప్పుడే జీఎస్టీ సహా వివిధ మార్గాల ద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తుందని. అప్పుడు ప్రోత్సాహకాలు ఇవ్వ వచ్చని అభిప్రాయపడ్డారు. ఇక ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను స్థానిక పరి శ్రమలతో మ్యాపింగ్ చేసి దానికి అనుగుణంగా నైపుణ్యాలు పెంచుతున్నామని వివరించారు. ఆంధ్రా యూనివర్సిటీలో రేర్ ఎర్త్ మినరల్స్ పరిశోధనపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇటీవల చేపట్టిన రష్యా పర్యటనలో తాను గమనించిన అంశాలను లోకేష్ ప్రస్తావించారు.రష్యాలో క్వాంటం అప్లికేష న్లకు సంబంధించి ఓ ప్రత్యేకమైన ఎకోసిస్టమ్ ఏర్పాటు అయిందని చెప్పారు.

# తిరుపతికి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ

- జేఎస్ఎస్ మహా విద్యాపీఠంతో ఒప్పందం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంవోయూ
- 20 వేల మందికిపైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



అమరావతి(చైతన్యరథం): ప్రజాప్రభుత్వంలో తిరుపతికి మరో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ తరలిరానుంది. మైసూరుకు చెందిన జేఎస్ఎస్ మహా విద్యాపీఠం ఆధ్వర్యంలో తిరుపతిలో జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ క్యాంపస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ సమక్షం లో ఏపీ ఉన్నత విద్యామండలి జేఎస్ఎస్(జగద్గురు శ్రీ శివరాత్రీశ్వర) మహావిద్యాపీఠంతో అవగాహనా ఒప్పం దం కుదుర్చుకుంది. ఏపీ ఉన్నత విద్యా శాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేఎస్ఎస్ మహావిద్యాపీఠం టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, జేఎస్ఎస్ ఏహెచ్ఈఆర్ ప్రో ఛాన్సలర్ బి.సురేష్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్చుకున్నారు.ఈ ఒప్పందం ప్రకారం తిరుపతిలో జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్ క్యాంపస్ కేంద్రాన్నిఏర్పాటు చేయ నున్నారు. మైసూరు హెడ్ క్వార్టర్‌గా ఉన్న జేఎస్ఎస్ ఏహెచ్ఈఆం నాక్ నుంచి ఏ-ప్లస్‌ప్లస్ గుర్తింపు పొందిన డీమ్డ్ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందింది. ఎన్ఐఆర్ఎఫ్ 2025 ర్యాం కింగ్స్‌లో విశ్వవిద్యాలయాల విభాగంలో 21వ స్థానం, ఓవరాల్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో 38వ స్థానాన్ని దక్కించు కుంది. 70 ఏళ్ల చరిత్ర కలిగిన జేఎస్ఎస్ విద్యాసంస్థకు ఇది ప్రధాన విద్యాసంస్థగా ఉండగా భారత్‌తోపాటు విదేశాల్లో 300కు పైగా విద్యాసంస్థల ను నిర్వహిస్తోంది.

## అందుబాటులో 74 కోర్సులు

ప్రతిపాదిత తిరుపతి క్యాంపస్‌లో ఐదు సమగ్ర విద్యా పాఠశాల లను ఏర్పాటు చేయనున్నారు. అడ్వాన్స్‌డ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీస్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ అండ్ బిహేవియరల్ సైన్సెస్, హెల్త్‌కేర్ అండ్ అలైడ్ సైన్సెస్, మేనేజ్‌మెంట్, ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ టూరిజం, లా, హ్యూమానిటీస్, పాలసీ అండ్ గవర్నెన్స్ ఏర్పాటుచేయనున్నారు. ఈ క్యాంపస్‌లో మొత్తం 74 కోర్సులు అందుబాటులో ఉండనుండగా.. పూర్తిస్థాయిలో కార్యక లాపాలు ప్రారంభమైన తర్వాత 10 వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసించే అవకాశం ఉంటుంది. అదనంగా హెల్త్‌కేర్‌లో ఏఐ, సెమీకండక్టర్ అప్లికేషన్స్, హెల్త్ పాలసీ అండ్ గవర్నెన్స్, పరిపా లన, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్నాలజీ, హెల్త్‌కేర్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్, ఏరోస్పేస్ మెడిసిన్ వంటి రంగాల్లో ఆరు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయనున్నారు. వీటికి తోడుగా విశాఖ పట్నం, చెన్నై, బెంగళూరులో పరిశ్రమల అనుసంధాన కేంద్రాలు కూడా నెలకొల్పనున్నారు.

## సింగిల్ విండో విధానంలో అనుమతులు

ఈ ఒప్పందం ప్రకారం తిరుపతిలో భూమి కేటాయింపు, అవసరమైన చట్టబద్ధ అనుమతుల కోసం సింగిల్ విండో వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం కల్పించనుంది. క్యాంపస్ అభివృద్ధికి సంబంధిం చిన మొత్తం వ్యయాన్ని జేఎస్ఎస్ మహావిద్యాపీఠమే భరించడంతో పాటు యూజీసీ నుంచి అవసరమైన అనుమతులను పొందనుంది. అమలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు 60 రోజులలోపు జాయిం ట్ స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. స్వర్ణాంధ్ర విజన్‌కు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేలకుపైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్రంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, పరిశోధకులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ సంస్థ తోడ్పాటును అందించనుంది. ఈ కార్యక్రమంలో మైసూరు జేఎస్ఎస్ ఏహెచ్ఈఆర్ రిజిస్ట్రార్ డా.బి.మంజునాథ, జేఎస్ఎస్ ఏహెచ్ఈఆర్ డీన్(రీసెర్చ్) ప్రశాంత్ ఎం.విశ్వనాథ్, కేపీఎంపీ అడ్వైజరీ సర్వీసెస్ అసోసియేట్ డైరెక్టర్ ఎస్.రాఘవన్, స్పెషలిస్ట్ రోమిత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# పేద, మధ్యతరగతికి పారిశ్రామికాభివృద్ధి ఫలాలు

(2వ పేజీ తరువాయి)

కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. గండికోట, పోలవరం ప్రాజెక్టు, అనంతపురం, కర్నూలు వద్ద పెద్దఎత్తున హోటళ్లు రావాల్సి ఉంది. హార్సిలీ హిల్స్ వద్ద మంచి రిసార్టులు ఏర్పాటు చేస్తే టూరిస్టులు మరింతగా పెరుగుతారు. సూర్యలంక బీచ్ మాస్టర్ ప్లాన్ తయారు చేయాలి. బెస్ట్ బీచ్ టూరిజం స్పాట్‌గా సూర్య లంకను తీర్చిదిద్దాలి. పర్యాటక కార్యకలాపాలు పెద్ద ఎత్తున జరిగేలా చర్యలు చేపట్టాలి. అమరావతిలో వచ్చే పెట్టుబడులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఓ కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేయాలి. డిస్ట్రిక్ట్ కూలింగ్, పైప్డ్ గ్యాస్, విద్యుత్ లాంటివి పూల్‌గా ఇచ్చే పరిస్థితి వస్తే ప్రాజెక్టుల వ్యయం తగ్గుతుంది.

రేర్ ఎర్త్ మినరల్స్‌కు ఏపీ కేంద్రంగా మారాలి. రేర్ ఎర్త్ మినరల్స్‌కు సంబం ధించిన ఎండ్ టూ ఎండ్ సొల్యూషన్స్ ఏపీలో అందుబాటులో ఉండేలా ఎకోసిస్టమ్ రావాలి. రేర్ ఎర్త్ మినరల్స్‌పై ఓ ప్రత్యేక విద్యా సంస్థ ఏర్పాటు చేస్తే బాగుంటుందేమో ఆలోచన చేయాలి. జొన్నగిరి గోల్డ్‌మైన్ 1000 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. జొన్నగిరి అత్యంత పురాతన చరిత్ర ఉంది. ఒకప్పుడు జొన్నగిరికి స్వర్ణగిరి అని పేరుంది. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రాధాన్యత, ప్రోత్సాహం ఇవ్వాలి. విశాఖ నగరంలో ప్రస్తుత సదుపాయాలను మరింత మెరుగుపరుస్తూనే శాటిలైట్ టౌన్‌షిప్‌లు అభివృద్ధి జరిగేలా చూడాలి. పరిశ్రమలతోపాటు హౌసింగ్ కూడా ఉండాలి. పారిశ్రామిక ప్రాంతాల వద్ద అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు జరిగేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని, టీజీ భరత్, కందుల దుర్గేష్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్‌రెడ్డి, సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

| కంపెనీలు | పెట్టుబడులు | ఉద్యోగావకాశాలు | ప్రాంతం |
|---|---|---|---|
| 1. ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ | రూ.6000 కోట్లు | 750 | అనంతపురం |
| 2. ఆరాధ్య బయోఫ్యూయెల్ | రూ.75.78 కోట్లు | 402 | కృష్ణా జిల్లా |
| 3. సమయ్ బయో సీఎన్‌జీ చిత్తూర్ | రూ.120 కోట్లు, | 260 | చిత్తూరు |
| 4. శ్రీవాయు బయోఫ్యూయెల్స్, | రూ.67.22 కోట్లు | 150 | కాకినాడ |
| 5. ఆంధ్రా బయో ఎనర్జీ, | రూ.96.40 కోట్లు | 518 | అనకాపల్లి |
| 6. వికిసిత్ అగ్రి గ్రీన్ ఎనర్జీ, | రూ.141.65 కోట్లు | 300 | ఎన్టీఆర్ జిల్లా |
| 7. కంట్రోల్ ఎస్ డేటా సెంటర్, | రూ.2788.30 కోట్లు | 160 | అనకాపల్లి |
| 8. జెట్ ఫ్యాబ్ ఇండియా, | రూ.740 కోట్లు | 1049 | తిరుపతి జిల్లా |
| 9. ఇన్ఫినిక్స్ టెక్నాలజీ సొల్యూషన్స్ | రూ.170 కోట్లు | 4000 | విశాఖపట్నం |
| 10. ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ | రూ.50 కోట్లు | 1000 | విశాఖపట్నం |
| 11. ఈ-ప్యాక్ డ్యూరబుల్, మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీస్ | రూ.1084.31కోట్లు | 1600 | నాయుడుపేట, శ్రీసిటి, తిరుపతి |
| 12. ఆంబర్ ఎంటర్‌ప్రైజెస్ | రూ.445 కోట్లు | 1250 | శ్రీసిటి, తిరుపతి |
| 13. ఎంసీఎన్‌ఈఎక్స్ ఇండియా, | రూ.347 కోట్లు, | 1633 | శ్రీసిటీ, తిరుపతి |
| 14. వరుణ్ హాస్పిటాలిటీ ప్రై.లిమిటెడ్ | రూ.280.33 కోట్లు | 600 | అమరావతి |
| 15. ఇంద్రోయల్ హాస్పిటాలిటీ సర్వీసెస్ | రూ.539 కోట్లు | 600 | అమరావతి |
| 16. విజయనగర్ ఇన్వెస్ట్మెంట్స్ ఇన్‌ఫ్రా | రూ.53.35 కోట్లు | 225 | ఆనందపురం, విశాఖ |
| 17. దైవిక్ హోటల్స్ ప్రైలిమిటెడ్ | రూ.186.84 కోట్లు | 500 | అమరావతి |
| 18. శుభసంకల్ప్, | రూ.174.52 కోట్లు, | 300 | |
| 19. వెసెల్లా 5 స్టార్ హోటల్స్, రిసార్ట్స్ | రూ.210.14 కోట్లు | 300 | కర్నూలు |
| 20. దుర్గా కండేవ్-పద్మా హాస్పిటాలిటీ | రూ.163.36 కోట్లు | 400 | విశాఖపట్నం |
| 21. వైట్ ఓక్ రిసార్ట్స్ | రూ.79.01 కోట్లు | 250 | విశాఖపట్నం |
| 22. ఎస్ఏఎఫ్ ఒన్ ఇండియా - ఎస్పీ కాంపాక్ట్ లిమిటెడ్ | రూ.1900 కోట్లు | 2500 | కాకినాడ |
| 23. ప్రోటీరియల్ ఇండియా | రూ.2,250 కోట్లు, | 530 | అనకాపల్లి |
| 24. నాన్ మాగ్నెటెక్ ప్రై.లిమిటెడ్ | రూ.1250 కోట్లు, | 400 | తిరుపతి |
| 25. ఏపీ జెఎస్ డబ్ల్యూ స్టీల్స్ | రూ. 1230.20 కోట్లు | 155 | ప్రకాశం జిల్లా |
| 26. వయోనా ఎనర్జీ | రూ.468 కోట్లు | 1300 | నెల్లూరు జిల్లా |
| 27. బెర్జర్ పెయింట్స్ | రూ.176.82 కోట్లు | 40 | సత్యసాయి జిల్లా |
| 28. డివైస్ ఫార్మా టెక్ | రూ.213.9 కోట్లు | 114 | తిరుపతి జిల్లా |
| 29. ప్రసాద్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, | రూ.63.94 కోట్లు | 200 | ఏలూరు |
| 30. రెనాటస్ ప్రొడక్ట్స్, | రూ.350 కోట్లు, | 370 | తిరుపతి జిల్లా |
| 31. ప్రీమియర్ ఎనర్జీస్ ఇంగాట్ వేఫర్ | రూ.3936.20 కోట్లు | 540 | తిరుపతి |
| 32. జీరో 21 రెన్యూవబుల్ ఎనర్జీ | రూ.525 కోట్లు | 625 | కర్నూలు |
| 33. అనంత్ టెక్నాలజీస్ | రూ.1000 కోట్లు | 750 | నెల్లూరు జిల్లా |
| 34. స్పేస్ ఫీల్డ్స్ ప్రై.లిమిటెడ్, | రూ.46.83 కోట్లు | 300 | అనంతపురం |
| 35. ఐకామ్ టెలీ | రూ.895 కోట్లు | 1320 | జగ్గయ్యపేట |
| 36. అవెరాన్ పానల్స్ | రూ.1123 కోట్లు | 1200 | గుడిపల్లె, చిత్తూరు |
| 37. సర్లా ఏవియేషన్ | రూ.330 కోట్లు | 40 | తిమ్మసముద్రం, అనంతపురం |
| 38. న్యూట్రీ ఫీడ్స్ అండ్ ఫార్మ్స్ | రూ.216 కోట్లు | 480 | చిత్తూరు |
| 39. పతంజలి ఆయుర్వేద్ | రూ.370.10 కోట్లు, | 2000 | విజయనగరం |
| 40. క్యూపీఐ ఏఐ ఇండియా | రూ.47.16 కోట్లు | 9 | అమరావతి |
| 41. ఇంజిన్యువటీ నెక్సస్ టెక్నాలజీస్, | రూ. 0.5 కోట్లు | 21 | అమరావతి |
| 42. సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్-సి.డాట్ | రూ.10 కోట్లు | 5 | |
| 43. క్యూబిట్ ఫోర్స్ | రూ.100 కోట్లు | 100 | అమరావతి క్వాంటం వ్యాలీ |
| 44. ఆటోమోనిక్స్, | రూ.79.8 కోట్లు | 190 | అమరావతి క్వాంటం వ్యాలీ |
| 45. క్రిప్ట్ షీల్డ్ , | రూ10 కోట్లు | 20 | అమరావతి |
| 46. క్వాంటం బయో సైన్సెస్, | రూ.22.5 కోట్లు | 10 | అమరావతి |
| 47. ఫ్రూగల్ ఏఐ, | రూ.2.6 కోట్లు | 6 | అమరావతి |
| 48. క్యూరియమ్ | రూ.0.45 కోట్లు | 5 | అమరావతి |
| 49. క్యూక్రిషి, | రూ.25 కోట్లు | 100 | అమరావతి |
| 50. ఎస్ఏఎస్ క్యూట్ ఎలక్ట్రానిక్స్ | రూ.60 కోట్లు | 100 | అమరావతి |
| మొత్తం | రూ.30,515 కోట్ల | 29,677 | |

## సీఎం చంద్రబాబు చొరవతో

# ఆక్వా ఫీడ్ ధరల తగ్గింపు

- తయారీదారులు, రైతులతో సచివాలయంలో సమావేశం
- ధరల స్థిరీకరణ కమిటీ ఏర్పాటు.. నివేదికకూ ఆదేశం
- ఫీడ్ ధర తగ్గింపు, విద్యుత్ రాయితీపై రైతుల ధన్యవాదాలు




అమరావతి(చైతన్యరథం): ఆక్వా ఫీడ్ ధరల పెంపుతో గత కొన్నిరోజులుగా తలెత్తిన సమస్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిష్కారం చూపించారు. అటు ఆక్వా రైతులపై అధిక భారం పడకుండా, ఇటు ఫీడ్ తయారీదారులు నష్టపోకుండా ప్రస్తుత ధరపై కిలోకు రూ.4 తగ్గించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. దీనికి ఫీడ్ తయారీదారులు, ఆక్వా రైతులు అంగీకరించారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో ఫీడ్ ధర కిలోకి ఇప్పుడున్న ఎంఆర్‌పీ రూ.112 నుంచి రూ.108కి తగ్గనుంది. దీనిపై చేపలు, రొయ్యల సాగు రైతులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. సచివాలయంలో గురువారం ఉన్నతాధికారులు, ఆక్వారైతులు, ఫీడ్ తయారీదారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ధర తగ్గించడంతో పాటు ఆక్వా ఫీడ్ ధర స్థిరీకరణలో భాగంగా ఆక్వా రైతులు, తయారీదారులు, అధికారులతో ఒక కమిటీ వేయాలని ఆదేశం చారు. 20 రోజుల్లోగా కమిటీ నివేదిక సమర్పించాలని, అనంత రం ధరపై తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఫీడ్ ధరలతో పాటు ప్రాసెసింగ్ విధానం, కాలుష్య నియంత్రణపైనా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు.

### కూటమి ప్రభుత్వంలో మేలు జరిగింది

గత ప్రభుత్వ హయాంలో ఫీడ్ ధరలు ఆరుసార్లు పెంచారని, అయినా నాటి ప్రభుత్వం ధర తగ్గింపుపై ఎటువంటి చొరవ తీసుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆక్వా రైతులు ఈ సందర్భంగా తెలిపారు. 2019లో కిలో ఫీడ్ ధర రూ.87.80 ఉంటే గత ప్రభుత్వం దిగిపోయే నాటికి ఆ ధర రూ.107.80కి చేరిందని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫీడ్ ధర రూ.5.80 తగ్గించిందన్నారు. తామెప్పుడూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించలేదని, ఇటీవల కొందరు ఆక్వా రైతుల ముసుగులో రాజకీయం చేశారని చెప్పారు. ఆక్వా సాగుకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇస్తున్నందుకు ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఒకప్పుడు గోదావరి జిల్లాలకే పరిమితమైన ఆక్వా సాగును శ్రీకాకుళం జిల్లా నుంచి నెల్లూరు జిల్లా వరకు తీర ప్రాంతం పొడవునా విస్తరించేలా చేసిన ఘనత సీఎం చంద్రబాబు దేనని రైతులు గుర్తుచేశారు.

### సమస్యలు విన్నవించిన రైతులు

ప్రస్తుతం ఆక్వాసాగులో ఎదురవుతున్న సమస్యలను ముఖ్యమం త్రితో సమావేశంలో ఆక్వా రైతులు వెల్లడించారు. సాగుకు వినియోగించే అన్ని వస్తువుల ధరలు పెరిగినా ఆక్వా ఉత్పత్తుల ధరలు మాత్రం పెరగడం లేదని పేర్కొన్నారు. ముడిసరుకు ధర పెరిగినప్పుడు ఫీడ్ ధర పెంచుతున్నారు కానీ, ముడిసరుకు ధర తగ్గినప్పుడు మాత్రం ఫీడ్ ధర తగ్గించడం లేదని తెలిపారు. దీనికితోడు ప్రాసెసింగ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. మత్స్యశాఖ నుంచి రైతులకు అందించే రాయితీలపైనా అందరికీ అవగాహన కల్పించాలని రైతులు కోరారు. రాయితీలకు సంబంధించి నిర్దేశించిన ఎంప్యానెల్ విషయంలో మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రొయ్యల చెరువులకు బీమా సౌకర్యాన్ని విస్తృత పరిచేలా చూడటంతో పాటు, నర్సరీ పాండ్స్ ఏర్పాటుకు ప్రోత్సాహం అందించాలన్నారు. అలాగే చేపలు, రొయ్యల చెరువులకు నీటి వనరులు అందించాలని రైతులు చేసిన విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. నీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేదని తెలిపారు.

### సోయా ధర పెరిగిందన్న ఫీడ్ కంపెనీల ప్రతినిధులు

సోయా, ఫిష్ మీల్ వంటి ముడిసరుకు కొరత ఉందని, దేశీయంగా వీటి ధర కూడా అధికంగా ఉందని ఫీడ్ కంపెనీల ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ధర తక్కువగా ఉన్న అమెరికా నుంచి సోయా దిగుమతులకు అనుమతి లేకపోవడంతో దేశీయ మార్కెట్లో రెట్టింపు ధరకు కొంటున్నామని వివరించారు. దీంతో ధరలు పెంచాల్సి వచ్చిందని వివరించారు. వాస్తవంగా రూ.20 ధర పెంచాల్సి ఉన్నప్పటికీ రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ధర పెంపును రూ.12కి పరిమితం చేశామని చెప్పారు.

### ఆక్వా రైతులకు రూ.1,543 కోట్ల విద్యుత్ రాయితీ

లక్షలాది మంది ఆధారపడిన ఆక్వా రంగాన్ని పరిరక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉందని, ఈ రెండేళ్లలో రూ.1,543 కోట్ల మేర విద్యుత్ రాయితీ రూపంలో ఆక్వాసాగుకు ఇచ్చామని చంద్రబాబు వివరించారు. ఇప్పుడు కంపెనీలు ఫీడ్ ధరల పెంచ డంతో జోక్యం చేసుకున్నామని చెప్పారు. ధరల సమస్య పరిష్కా రానికి అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని.. అప్పుడే ఇద్దరికీ లబ్ధి కలుగుతుందని తెలిపారు. రైతులు కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకునేందుకు ఆలోచన చేయాలని సూచించారు. చేపలు, రొయ్యల రైతులు ఇద్దరికీ తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతును సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. రైతు సంఘాలు సమావేశాలు నిర్వహించుకుని సమస్యలకు పరిష్కారాలు వెతకాలని చెప్పారు. ఆక్వారంగాన్ని ఆధునికీకరించేలా, సాంకేతిక వినియోగం పెరిగేలా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజల ఆహారపు అలవా ట్లు మారాయని, ఆక్వా ఉత్పత్తులకు మరింత డిమాండ్ పెరిగిందని దీనిని వినియోగించుకోవాలని కోరారు. అమెరికా ఆంక్షలతో వేరే దేశాలకు మార్కెట్ విస్తరించేలా చేశామని చెప్పారు. నాణ్యత, సర్టిఫికేషన్ విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిరప పంటకు పురుగుమందులు వినియోగించడంతో ఇటీవల ఎగుమతులను చైనా తిరస్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు, ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పొగాకు రకం ఏదైనా కిలో రూ.200కి తగ్గకూడదు

- నో బిడ్, లో బిడ్ తేడా ఉండకూడదు
- మార్కెట్‌కు వస్తే తిరిగి వెనక్కు వెళ్లకూడదు
- అనధికారిక కొనుగోళ్లపై కఠిన చర్యలు
- రైతులను ఆదుకునేలా కేంద్రంతో చర్చిస్తాం
- ట్రేడర్లు, పొగాకు రైతులతో సమీక్షలో చంద్రబాబు





అమరావతి(చైతన్యరథం): పొగాకు రైతుల ప్రయోజనాలను కాపాడడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మార్కెట్‌లో పొగాకు రకం ఏదైనా కిలో రూ.200 కంటే తగ్గడానికి వీల్లేదని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో పొగాకు రైతులు, ట్రేడర్లతో సమావే శం నిర్వహించి పొగాకు ధరలపై సమీక్షించారు. ఇటు రైతులు, అటు ట్రేడర్ల సమస్యలను తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పొగాకు రైతులను ఆదుకునేందుకు ట్రేడర్లు, కొనుగోళ్ల కంపెనీలు నూటికి నూరు శాతం మానవీయ కోణంలో రైతులకు సహకరిం చాలని స్పష్టం చేశారు. పొగాకు వేలం కేంద్రాల్లో నో బిడ్, లో బిడ్ అనే మాటలకు తావుండకూడదన్నారు. రైతులు మార్కెట్‌కు తెచ్చిన పొగాకు బేళ్లను వెనక్కి పంపే పరిస్థితులు అస్సలు ఉండకూడదని చెప్పారు. మార్కెట్లోకి వచ్చిన పొగాకును కంపెనీలు కొనుగోలు చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. దీనికి అనుగుణంగా అన్ని పొగా కు వేలం ప్లాట్‌ఫారమ్‌లను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని చేయాలని ఆదేశించారు. అలాగే పొగాకు కంపెనీలన్నీ తప్పనిసరి గా కొనుగోళ్లు చేపట్టాలని, ఏ ఒక్క కంపెనీ కూడా వెనక్కు వెళ్లడానికి వీల్లేదని స్పష్టం చేశారు. టొబాకో బోర్డ్ పరిధిలో కాకుండా అనధికారికంగా కొనుగోళ్లు జరిపిన వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని, అవసరమైతే అరెస్టులు చేస్తామని హెచ్చరిం చారు. తనకు రైతుల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ ఏడాది పొగాకు ట్రేడర్లు, కంపెనీలు ప్రభుత్వానికి, రైతులకు సహకరించాలని కోరారు. రాబోయే ఏడాది నుంచి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని, ప్రత్యా మ్నాయ పంటలను ప్రోత్సహిస్తామని తెలిపారు. అలాగే పొగాకు మార్కెట్ స్థిరీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్ని స్తుందని వెల్లడించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. రైతులు, టొబాకో బోర్టు ప్రతినిధులను వెంట పెట్టుకుని ఢిల్లీ వెళ్లి సంబంధిత మంత్రులు, అధికారులను కలవాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయు డును ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డీవీబీ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, టొబాకో బోర్డ్ ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# పశ్చిమబెంగాల్ సీఎంతో లోకేష్ భేటీ

- ఏపీ సంక్షేమం అమలు, పెట్టుబడులపై వివరణ
- రెండురాష్ట్రాల బంధం బలోపేతానికి ఆకాంక్ష
- మత్స్యసంపద, ఎగుమతుల్లో సహకరించుకుందాం
- టీటీడీ ఆలయ నిర్మాణానికి స్థలం కోసం విజ్ఞప్తి










కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారిని కోల్‌కతాలో మంత్రి నారా లోకేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంగళగిరి చేనేత శాలువాతో సీఎంను లోకేష్ సత్కరించారు. ఏపీలో అమలుచేస్తున్న స్పీడ్ ఆఫ్‌డూయింగ్ బిజినెస్ విధానం గురించి లోకేష్ వివరించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా గరిష్ఠ ప్రయోజనంతో కూడిన సంక్షేమ పథకాలు అర్హులైనవారికి పారదర్శకంగా అందజేస్తున్న ఏపీ ప్రభుత్వ మెకానిజాన్ని వివరించారు.పశ్చిమబెంగాల్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఏపీలో అమలవుతున్న డిజిటల్ గవర్నెన్స్, రియల్-టైమ్ మానిట రింగ్ ఫలితాలను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ - పశ్చిమబెంగాల్ మధ్య ఉన్న సాంస్కృతిక బంధాలను మరింత బలోపేతం చేద్దామని కోరారు. పశ్చిమబెంగాల్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించాలని, తిరుమలలో పశ్చిమ బెంగాల్ భవన్ నిర్మాణానికి అన్నివిధాలాసాయం అందిస్తామని విన్నవించారు. మత్స్యసంపద పెంపు, ఎగుమతుల విషయంలో పరస్పర సహకారంతో మరింత అభివృద్ధి సాధించవచ్చని అభిప్రా యపడ్డారు. ఈ ప్రతిపాదనలపై సువేందు అధికారి సానుకూలంగా స్పందించారు.

## ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణలో

# ఆంధ్రప్రదేశ్ ప్రథమం

- పీఎంశ్రీ నిధుల వినియోగంలో ముందంజ
- కస్తూర్బా హాస్టళ్లలో బాలికలకు పూర్తిగా బెడ్స్
- కడప మోడల్‌లో 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణం
- పీటీఎం నాటికి పూర్తిస్థాయిలో విద్యార్థిమిత్ర కిట్లు
- జూనియర్ కళాశాల విద్యార్థులకు పంపిణీకి చర్యలు
- ఇక నుంచి అనాథ పిల్లలకు తల్లికి వందనం నిధులు
- విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకం నిధుల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో ఉందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎంశ్రీ పథకంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన అధికారులను అభినందించారు. కడప మోడల్‌లో ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 844 స్మార్ట్ కిచెన్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ప్రారంభించామని, మెగా పీటీఎం నాటికి పూర్తిస్థాయిలో కిట్ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని 430 కేజీబీవీల్లో విద్యనభ్య సిస్తున్న 1,06,360 మంది విద్యార్థినులకు 53,180 బంక్ బెడ్స్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని సూచించారు. కేజీబీవీల తో పాటు ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో కూడా బంక్ బెడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియ ర్ కళాశాలల్లో చదువుకునే 2,03,430 మంది విద్యార్థులకు కూడా కిట్ల పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూళ్ల అనుమతుల్లో అనవసరమైన నిబంధనలను తొలగించాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్లలో నిర్ణయించిన ఫీజులను స్కూళ్ల వెలుపల బోర్డులపై ప్రదర్శించడంతో పాటు పబ్లిక్ డొమైన్‌లో పొందుపర్చాలని ఆదేశించారు.

### అనాథ పిల్లలకూ తల్లికి వందనం

రాష్ట్రంలోని అనాథ పిల్లలకు కూడా తల్లికి వందనం పథకం డబ్బులు అందేలా పక్కా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పథకం అమలు కోసం పిల్లల గార్డియన్ల వివరాలను కచ్చితంగా సేకరించాలని, ఒకవేళ ఎవరూ లేని పక్షంలో ఆ నిధులను నేరుగా జిల్లా కలెక్టర్‌కు పంపి అక్కడ నుంచి పిల్లలకు అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా అనాథ పిల్లల బ్యాంక్ ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేసి వారి చదువు పూర్తయిన తర్వాత ఆ సొమ్మును స్వతంత్రంగా వినియోగించుకునేలా ఒక శాశ్వత విధా నం ఆలోచన చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అటువంటి నిర్ణయం తీసుకోవడం వల్ల తల్లిదండ్రులు లేని పిల్లల చదువుకు ఆటంకం కలగకుండా వారి భవిష్యత్తుకు బలమైన ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.

### ఆన్‌లైన్‌లో తెలుగు అకాడమీ పుస్తకాలు

తెలుగు అకాడమీ ముద్రించే టెక్స్ట్‌బుక్స్ ప్రజలకు సులభంగా అందుబాటులోకి వచ్చేలా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఈ-కామర్స్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా విక్రయించాలని ఆదేశించా రు. ప్రజలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసే సదుపా యాన్ని వీలైనంత త్వరగా కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు వారి హాజరుశాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా చదువులో వెనుక బడిన కర్నూలు, అనంతపురం, మార్కాపురం, అల్లూరి సీతారామ రాజు, మరియు పోలవరం తదితర జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆయా జిల్లాలలో ఉపాధ్యాయుల లభ్యతను సమీక్షి స్తూ విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు ఒక ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల పాఠశాల హాజరు 95 శాతానికి తగ్గకుండా పక్కా చర్య లు తీసుకోవాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా అత్యంత పారదర్శకంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### మాతృభాషను విస్మరించొద్దు

పబ్లిక్ పరీక్షల్లో ఫెయిలవుతున్న విద్యార్థుల్లో అధిక శాతం మ్యాథ్స్, సైన్స్, తెలుగు సబ్జెక్టుల్లో విఫలమవుతున్న విషయాన్ని అధికారులు మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో మాతృభాష తెలుగును విస్మరించరాదు. ఈ విషయంలో ఉపాధ్యాయులను అప్రమత్తం చేయాలి. ఆయా సబ్జెక్టుల్లో బ్రిడ్జి కోర్సు మెటీరియల్ తయారుచేసి విద్యార్థులకు అందజేయాలి. వెనుకబడి న విద్యార్థులను గుర్తించి ఇప్పటినుంచే వారికి అదనపు తరగతులు నిర్వహించి శిక్షణ ఇవ్వాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపర్చడంపై టీచర్లు శ్రద్ధ వహించాలి. సాధ్యమైనంత త్వరగా హైస్కూలు విద్యార్థులకు క్రోమ్ బుక్స్‌తో కూడిన కంప్యూటర్ ల్యాబ్స్ అందజేతకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్‌బాషా, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా, సమగ్ర శిక్ష స్పెషల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, విద్యామౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ విమల విద్యాలయానికి పూర్వవైభవం

- మంత్రి లోకేష్ కృషితో పునరుద్ధరణ
- రాష్ట్ర విద్యాశాఖ పరిధిలోకి పాఠశాల
- విశాఖ వ్యాలీ స్కూల్ మోడల్‌లో నిర్వహణ



అమరావతి(చైతన్యరథం): నలభై ఏళ్లుగా విద్యలో వెలుగు దివ్వెగా నిలిచిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్ ఉక్కునగరం సెక్టార్-6లో ఉన్న విశాఖ విమల విద్యాలయానికి మంత్రి నారా లోకేష్ చొరవతో పూర్వవైభవం వచ్చింది. ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యాలయం ఆరంభం అయ్యేలా చూడాలని విద్యాశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆ విద్యాలయా నికి రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఆర్థిక సహాయాన్ని అకస్మాత్తుగా నిలిపివేయడంతో జూన్ 2024లో బడి మూతబడింది. దాంతో ఆర్థిక ఇబ్బందులతో చీకట్లు కమ్ముకున్నాయి. గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రతిష్టాత్మక విశాఖ విమల విద్యాలయాన్ని ఎలాగైనా పునఃప్రారంభించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. ఇది ఒక పాఠశాల సమస్యగా చూడకుండా దశాబ్దాలుగా ఓ వెలుగు వెలిగిన ప్రతిష్టాత్మక విద్యాలయంగా భావించి కొనసాగించే కృతనిశ్చయం తో లోకేష్ భావించారు. మంత్రి ప్రత్యక్ష పర్యవేక్షణలో వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంగా పనిచేయడంతో విశాఖ విమల విద్యాలయం పునఃప్రారంభం అయింది. ప్రభుత్వమే



పాఠశాల నిర్వహణ బాధ్యతలను తీసుకుంది. విశాఖ వ్యాలీ స్కూల్ మోడల్ లోనే కలెక్టర్ చైర్మన్‌గా విశాఖ విమల విద్యాలయాన్ని నిర్వహించి పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా కృషి చేయాలని విద్యాశాఖ మంత్రి లోకేష్ దిశానిర్దేశం చేశారు. విశాఖ స్టీల్ ప్రైవేట్ పరం కాకుండా కేంద్రంతో మాట్లాడి రూ.12 వేల కోట్లు ప్యాకేజీ సాధించిన కూట మి ప్రభుత్వం కృషిలో మంత్రి నారా లోకేష్ కీలకపాత్ర పోషిం చారు. స్టీల్ ప్లాంట్ పరి రక్షణకు పనిచేసినట్టే మూతబడిన విశాఖ విమల విద్యాలయంను తెరిపించేందుకు కృషి చేశారు. జూన్ 12న విశాఖ విమల విద్యాలయంను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మళ్లీ ప్రారంభిం చారు. యూకేజీ వరకూ 55, 1 నుంచి 10వ తరగతి వరకూ 723 విద్యార్థులు ఈ విద్యాసంవత్సరంలో చేరారు. పునఃప్రారంభం రోజునే వందలాది మంది పిల్లలు చేరడం విశాఖ విమల విద్యాలయం ప్రతిష్టను చాటిచెబుతోంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పాఠశాలలో నేటి నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని కూడా ఆరంభించారు.

### విశాఖ విమల విద్యాలయం చరిత్ర

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు 1984లో ఆర్‌సీఎం దయాసిస్ వారితో ఒప్పందం చేసుకుని విశాఖ విమల విద్యాలయంను ప్రారంభించారు. ఫ్రీ ఎడ్యుకేషన్ లక్ష్యంగా ప్రాజెక్టు స్కూలుగా దశాబ్దాలుగా నడిచింది. జూన్ 2024లో విశాఖ విమల విద్యాలయంను ఆర్‌సీఎం దయాసిస్ మూసివేసింది. మూసివేసే నాటికి సుమారు 2,200 మంది విద్యార్థులు, 100 మంది బోధన, బోధనేతర ఉద్యోగులు పనిచేసేవారు. నేడు పున:ప్రారంభం కావడంతో వేలాది మంది విద్యార్థులకు వెలుగుబాట అయింది. ప్రశ్నార్థకమైన టీచర్లు, సిబ్బంది భవితవ్యానికి ఒక భరోసా దొరికింది.

# ఏపీలో మొట్టమొదటి క్వాంటం డీప్‌టెక్ ఇంక్యుబేటర్

- గన్నవరం మేధా టవర్స్ వేదికగా నేడు ప్రారంభం
- అమరావతితో చేతులు కలుపుతున్న చండీఘర్
- అక్కడి యూనివర్సిటీతో క్రాస్ బోర్డర్ పార్టనర్‌షిప్

అమరావతి(చైతన్యరథం): ప్రపంచం "నాలెడ్జ్ ఎకానమీ" వైపు పరుగెడుతోంది.. ఈ రేసులో ఆంధ్రప్రదేశ్ ఒక అడుగు ముందే ఉంది.. సాధారణ సాఫ్ట్‌వేర్ సర్వీసుల కాలం దాటి అత్యున్నత స్థాయి పరిశోధనలతో కూడిన డీప్ టెక్ వైపు అడుగులు వేస్తోంది. ఇతరుల టెక్నాలజీని వాడటం కాదు.. ప్రపంచానికి కావాల్సిన టెక్నాలజీని మనమే సృష్టించే దిశగా ఒక మహావిప్లవం మొదలవుతోంది. గన్నవరం మేధా టవర్స్ వేదికగా శుక్రవారం ప్రారంభం కాబో తున్న ఏపీ మొట్టమొదటి'క్వాంటం ఇంక్యుబేటర్' దీనికి సజీవ సాక్ష్యం. వ్యూహాత్మక భాగస్వామ్యంలో రాష్ట్రాన్ని గ్లోబల్ మ్యాప్‌లో నిలబెట్టే ఆ 3కీలక అంశాలు ఉన్నా యి. సాధారణంగా భారతీయ యూనివర్సిటీలు తమ రాష్ట్రాలకే పరిమితం అవుతాయి. మరి ఇక్కడ చండీ గఢ్ యూనివర్సిటీ ఎందుకు? అనే అనుమానం రావ డం సహజం.కానీ క్వాంటం లాంటి అత్యున్నత సాంకే తిక తకు సరిహద్దులు లేవు.ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ, అమరావతి క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఆర్టీఐహెచ్ సీఈవో ధాత్రీరెడ్డిల నేతృత్వం లో చండీగఢ్ యూనివర్సిటీతో చేతులు కలపడం వెనుక ఒక బలమైన "విన్-విన్" స్ట్రాటజీ ఉంది.




### ఏపీకి దొరికే 'రెడీమేడ్' బలం

చండీగఢ్ యూనివర్సిటీకి చెందిన టెక్నాలజీ బిజినెస్ ఇంక్యు బేటర్ ఇప్పటికే 250కి పైగా డీప్ టెక్ స్టార్టప్ లను సక్సెస్‌ఫుల్‌గా రన్ చేస్తోంది. ఆ అనుభవంతో కేంద్ర ప్రభుత్వనిధులు(NIDHI గ్రాంట్లు) తెచ్చే రూట్, వారి గ్లోబల్ ఇన్వెస్టర్ నెట్‌వర్క్ ఇప్పుడు నేరుగా ఏపీ యువతకు అందుబాటులోకి రాబోతున్నాయి.

### పంజాబ్‌కు దొరికే 'మ్యానుఫ్యాక్చరింగ్' రూట్

ఉత్తరాదికి చెందిన ఈ స్టార్టప్‌ల ఐడియాలను, చిప్ డిజైన్‌లను కమర్షియల్ ప్రొడక్ట్స్‌గా మార్చడానికి ఏపీలో ఉన్న బలమైన తయారీ రంగం ఒక అద్భుత మైన వేదికగా నిలుస్తుంది. అమరా వతిలో శాశ్వతమౌలిక సదుపాయాలు సిద్ధమయ్యే లోపే గన్నవరం మేధా టవర్స్ నుంచి పనులు రాకెట్ స్పీడ్‌తో ప్రారంభించడానికి ఈ భాగస్వామ్యం పునాది వేసింది.

### 4వ పారిశ్రామిక విప్లవానికి 'ఐదు మూలస్తంభాలు'

ఈ ఇంక్యుబేటర్ సాధారణ యాప్‌ల తయారీ కోసం కాదు. రాబోయే కాలాల్ని శాసించే 5 డీప్ టెక్ రంగాలపై ఇది ఫోకస్ పెడుతుంది.

***క్వాంటం టెక్నాలజీ:*** సాధారణ కంప్యూటర్లు చేయలేని సంక్లిష్ట గణనలను సెకన్లలో పూర్తి చేసే సూపర్ పవర్ టెక్నాలజీ.

***ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్:*** నిర్ణయాధికార సామర్థ్యాన్ని పెంచే సరికొత్త కృత్రిమ మేధ.

***అడ్వాన్స్‌డ్ సెమీకండక్టర్లు:*** చిప్ డిజైన్, తయారీలో మన దేశానికి స్వయం సమృద్ధి ఉంటుంది.

***రోబోటిక్స్/ స్పేస్ టెక్నాలజీ:*** ఆటోమేషన్, అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త ఆవిష్కరణలు.

### వర్టికల్లీ ఇంటిగ్రేటెడ్ ఎకానమీ

రాష్ట్రంలో ఇప్పటికే బలంగా ఉన్న తయారీ రంగాన్ని (శ్రీసిటీ, విశాఖ, తిరుపతి క్లస్టర్స్) ఈ సెమీకండక్టర్, రోబోటిక్స్ రంగాలతో లింక్ చేయబోతున్నారు. అంటే డిజైన్ నుంచి ప్రొడక్షన్ వరకు అంతా మన ఏపీలోనే జరగనుంది.

### గేమ్ ఛేంజర్ ఎకోసిస్టమ్/ఎకనామిక్ మల్టిప్లైయర్ ఎఫెక్ట్

డీప్ టెక్ స్టార్టప్‌లకు సాధారణ స్టార్టప్‌ల కంటే ఎక్కువ పెట్టుబ డి, సుదీర్ఘ పరిశోధన అవసరం. వాటి కోసం ఈ ఇంక్యుబేటర్ ఒకే గొడుగు కింద మెంటార్‌షిప్, ఇన్వెస్టర్ నెట్‌వర్క్, మార్కెట్ లింకేజ్ అందించబోతోంది. దీనివల్ల రాష్ట్ర ఆర్థిక రంగంలో మూడు అద్భుతమైన మార్పులు రాబోతున్నాయి.

### రివర్స్ బ్రెయిన్ డ్రెన్, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్స్

పీహెచ్‌డీ స్థాయి నిపుణులు, అత్యున్నత నైపుణ్యం కలిగిన యువత విదేశాలకు వెళ్లకుండా స్వరాష్ట్రంలోనే కొత్త ఆవిష్కరణలు చేసే అవకాశం లభిస్తుంది. డీప్ టెక్ రంగంలో వచ్చే ఉద్యోగాలు సాధారణ ఐటీ ఉద్యోగాల కంటే 2 నుంచి 3 రెట్లు ఎక్కువ వేతనా న్ని అందిస్తాయి.

ఇది రాష్ట్ర తలసరి ఆదాయాన్ని భారీగా పెంచు తుంది. ఏపీ ఒక హై-టెక్ డెస్టినేషన్‌గా ప్రమోట్ అవ్వడం వల్ల అమరావతిలో రాబోతున్న ఐబీఎం క్వాంటం సెంటర్‌తోపాటు మరిన్ని అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడతాయి. కేంద్ర ప్రభుత్వ 'నేషనల్ క్వాంటం మిషన్' లక్ష్యాల కు అనుగుణంగా ఉత్తరాదికి చెందిన ఇంక్యుబేషన్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాన్ని, ఏపీకి చెందిన 'పరిశోధన, తయారీరంగాన్ని' కలిపే ఒక క్రాస్-బోర్డర్ టెక్నాలజీ బ్రిడ్జ్ ఇది. ఆంధ్రప్రదేశ్ కేవలం సాంకేతికతను వాడే స్థాయి నుంచి ప్రపంచానికి అవసరమైన సాంకేతికతను సృష్టించే (క్రియేటర్) స్థాయికి ఎదుగుతోంది. గ్లోబల్ డీప్ టెక్ మ్యాప్‌లో ఏపీ ఒక ధృవతారగా నిలబడటానికి ఇప్పుడొక పునాది పడింది.

# రైతు కష్టాన్ని అర్థం చేసుకున్న సీఎం

- ఆక్వా, పొగాకు, తోతాపూరి రైతు సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయాలు
- తోతాపూరి మామిడికి కేజీకి రూ.4 ప్రోత్సాహకం
- ఫీడ్ ధర కేజీకి రూ.4 తగ్గింపు
- పొగాకు కనీస ధర రూ.200 తగ్గకూడదు
- ఆర్థిక సవాళ్లున్నా రైతు సంక్షేమంలో రాజీ లేదు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ చూపారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం సాయంత్రం సీఎం క్యాంపు కార్యాలయం వెలుపల మీడియాతో మాట్లాడిన ఆయన, ఆక్వా ఫీడ్ ధరలు, వర్జీనియా పొగాకు కొనుగోళ్లు, తోతాపూరి మామిడి రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో విస్తృత సమీక్ష నిర్వహించి రైతులకు మేలు చేసే కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ పరిస్థితులు, ముడి సరుకుల ధరల పెరుగుదల కారణంగా ఫీడ్ కంపెనీలు ధరలు పెంచాల్సిన అవసరం ఉందని తెలిపినా రైతులపై భారం పడకూడదన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు జోక్యం చేసుకున్నారని చెప్పారు. ఫీడ్ ధరలను ఏకపక్షంగా పెంచడానికి ప్రభుత్వం అనుమతించలేదని, రైతులు, కంపెనీల మధ్య సమన్వయం ద్వారా అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయానికి రావాలని సీఎం సూచించారని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పరస్పర అంగీకారంతో పరిమిత స్థాయిలో ధరల సవరణకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఫీడ్ ధర కేజీకి ఇప్పుడున్న ఎంఆర్‌పీ రూ.112 నుంచి రూ.108కి తగ్గనుంది. ఆక్వా ఫీడ్ ధర స్థిరీకరణలో భాగంగా ఆక్వా రైతులు, తయారీదారులు, అధికారులతో ఒక కమిటీ వేయాలని, 20 రోజుల్లోగా కమిటీ నివేదిక సమర్పించాలని, అనంతరం ధరపై తుది నిర్ణయం తీసుకుంటామని సీఎం చెప్పినట్లు మంత్రి తెలిపారు.

### వర్జీనియా పొగాకు రైతులకు అండగా ప్రభుత్వం

అంతర్జాతీయ మార్కెట్లలో వర్జీనియా పొగాకు ఉత్పత్తి పెరగడం, ఎగుమతి పరిస్థితులు మారడం వల్ల ధరలు ప్రభావితమైనప్పటికీ రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. పొగాకు వేలం కేంద్రాల్లో అన్ని కొనుగోలు సంస్థలు తప్పనిసరిగా పాల్గొనాలని, పొగాకు బోర్డు పరిధిలోని అన్ని ప్లాట్‌ఫారమ్‌లు పూర్తిస్థాయిలో పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. రైతులు తీసుకొచ్చిన పొగాకును తిరస్కరించే పరిస్థితి ఉండకూడదని, మార్కెట్‌లో పొగాకు రకం ఏదైనా కిలో రూ.200 కంటే తగ్గడానికి వీల్లేదని సీఎం ఆదేశించారని, పొగాకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. వేలం కేంద్రాల వెలుపల జరిగే అనధికార కొనుగోళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా భవిష్యత్తులో మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సాగు విస్తీర్ణంపై రైతులకు ముందస్తు మార్గదర్శకాలు అందించే చర్యలు చేపడతామని తెలిపారు.

### తోతాపూరి మామిడి రైతులకు కేజీకి రూ.4 ప్రోత్సాహకం

తోతాపూరి మామిడి ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ రైతులకు నష్టం జరగకూడదన్న సంకల్పంతో గత ఏడాదిలాగే ఈ ఏడాది కూడా తోతాపూరి మామిడికి కిలోకు రూ.4 చొప్పున ప్రభుత్వ ప్రోత్సాహకం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు వెల్లడించారు. పల్ప్ పరిశ్రమల్లో నమోదు చేసుకుని మామిడిని విక్రయించిన రైతుల ఖాతాల్లో నేరుగా ప్రోత్సాహక మొత్తాన్ని జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నిర్ణయం వేలాది మంది మామిడి రైతులకు గణనీయమైన ఊరటనిస్తుందని చెప్పారు. జూన్ 20న పల్నాడు జిల్లాలో నిర్వహించనున్న కార్యక్రమంలో పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సాయం జమ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.2,000, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5,000 చొప్పున రైతులకు అందజేస్తామని వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలో రైతు సంక్షేమానికి ఇంతటి ప్రాధాన్యం ఇవ్వడం అరుదైన విషయమని అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిష్కార మార్గాలు అన్వేషిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుల ఆదాయం పెరగడం, గిట్టుబాటు ధరలు లభించడం, ఉత్పత్తి వ్యయాలు తగ్గించడం, అవసరమైన చోట ప్రభుత్వ జోక్యంతో రైతులకు రక్షణ కల్పించడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహారెడ్డి, దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యులు, ఆసుపత్రుల పనితీరుపై మరింత నిఘా

- కూటమి రెండో ఏడాది పాలనలో మరింతగా మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు
- ఆరోగ్యాంధ్ర, నూతన జనాభా నిర్వహణకు అనుగుణంగా చర్యలు
- రెండేళ్ల పాలనా ఫలితాలపై సీఎంకు మంత్రి సత్యకుమార్ సమగ్ర నివేదిక
- సాయం అందించినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ వైద్య సేవలను మెరుగుపరచడానికి వైద్యారోగ్య శాఖ చేసిన ప్రయత్నాలు, సాధించిన ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం సమగ్రమైన నివేదికను అందజేశారు. నాలుగు పేజీల సమీక్షతో కూడిన లేఖతో పాటు విభాగాలవారీగా సాధించిన ఫలితాలపై 8 పేజీల నివేదికను మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి పంపారు.

### వైద్యులు, ఆసుపత్రుల స్థాయిలో పనితీరు మదింపు

గత ప్రభుత్వం నుంచి ఆరోగ్య రంగంలో వారసత్వంగా సంక్రమించిన సమస్యల్ని పరిష్కరించి ప్రజారోగ్య వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టడం ద్వారా మొదటి ఏడాది కంటే రెండో ఏడాదిలో మరింత సానుకూల ఫలితాలు లభించాయని మంత్రి తన లేఖలో ముఖ్యమంత్రికి వివరించారు. మొదటి ఏడాదిలో వైద్యులు, ఇతర సిబ్బంది హాజరు 7 శాతం పెరగ్గా రెండో ఏడాది పాలనలో హాజరు 28.13 శాతం పెరిగిందని, తదనుగుణంగా వైద్య సేవల్లో భారీ పురోగతిని సాధించామని మంత్రి తెలిపారు. విస్తృతమైన ప్రభుత్వ వైద్య సేవలకు సంబంధించి మొత్తమ్మీద సానుకూల ఫలితాలు లభించినా ఆసుపత్రులవారీగా, ప్రాంతాలవారీగా పనితీరులో వ్యత్యాసాలు కనిపించాయని, వీటిని అధిగమించి వ్యవస్థ పూర్తి సామర్థ్యాన్ని ప్రజలకు అందజేసే దిశగా చర్యల్ని చేపట్టాల్సిన అవసరాన్ని గుర్తించామని మంత్రి వివరించారు.

### 12,756 ప్రభుత్వాసుపత్రులు, 13,000 వైద్యులు

10,032 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, 1145 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 560 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 244 సెకండరీ ఆసుపత్రులు, 38 బోధన మరియు స్పెషాలిటీ ఆసుపత్రులతో కలిపి మొత్తం 12,756 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో 13,000కు పైగా వైద్యులు పనిచేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తన నివేదికలో వెల్లడించారు.

ప్రతి వైద్యుడు, ఆసుపత్రి స్థాయిలో పనితీరును నిరంతరం సమీక్షిస్తూ ప్రజలకు మరింత అధిక స్థాయిలో నాణ్యమైన వైద్య సేవల్ని అందిస్తామని, ఈ దిశగా లక్ష్యాలను రూపొందిస్తామని మంత్రి వివరించారు. ఒక రోజులో ఒక వైద్యుడు అందించాల్సిన ఓపీ, ఐపీ, శస్త్ర చికిత్సల సేవల సంఖ్యను ప్రమాణీకరించి వీటి ఆధారంగా వైద్యుల లభ్యతను బట్టి ఆయా ఆసుపత్రులు అందించాల్సిన సేవల సంఖ్యలను నిర్ధారించి తదనుగుణంగా లక్ష్యాల్ని నిర్దేశిస్తామని మంత్రి వివరించారు. ఈ ప్రమాణాల మేరకు నిరంతర పర్యవేక్షణతో మూడు నెలలకోసారి ప్రతి వైద్యుడు మరియు ప్రతి ఆసుపత్రి అందించిన సేవల్ని అంచనా వేసి లక్ష్యాల మేరకు పనితీరును మెరుగుపరుచుకోవాల్సిన అవసరాన్ని వెల్లడిస్తామని మంత్రి తెలిపారు. దీని ద్వారా ప్రజారోగ్య వ్యవస్థ పూర్తి సామర్థ్యాన్ని ఆచరణలో అందుకోవడానికి అవకాశముంటుందని అన్నారు. ఈ రీతిన ప్రతి వైద్యుడు, నర్స్, టెక్నీషియన్ మరియు ఆసుపత్రుల జవాబుదారీతనాన్ని పెంచడానికి పటిష్టమైన చర్యల్ని చేపడతామని మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి వివరించారు.

### ఆయుష్ సేవలకు ఊతం

కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఆయుష్ సేవల విస్తరణకు చేసిన ప్రయత్నాలు ఫలించాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గత ప్రభుత్వం ఈ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో రూ.124 కోట్ల కేంద్ర సాయాన్ని పొందగలిగిందని మంత్రి తెలిపారు. కేంద్ర సాయంతో కొత్త 6 ఏకీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుతో పాటు 3 కొత్త కాలేజీల స్థాపనకు అనుమతులు సాధించామని మంత్రి వివరించారు.

### డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో భారీ వృద్ధి

నిరాశానిస్పృహల్లో ఉన్న ప్రతిపక్షం అసత్య ప్రచారాలకు భిన్నంగా గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం భారీ వృద్ధి సాధించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి సోదాహరణంగా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకం కింద సగటున 8.20 లక్షల మంది మాత్రమే లబ్ధి పొందగా ఈ సంఖ్య 74 శాతం పెరిగి ఏడాదికి 14.27 లక్షల మంది లబ్ధి పొందారని మంత్రి వివరించారు. సగటు సాలీనా ఖర్చు రూ.2,415 కోట్ల నుంచి 57 శాతం పెరిగి కూటమి పాలనలో రూ.3,805 కోట్లకు పెరిగిందని, ఏడాదికి గత ప్రభుత్వం రూ.1,987 కోట్లు మాత్రమే నెట్‌వర్క్ ఆసుపత్రులకు విడుదల చేయగా ఇది కూటమి హయాంలో 66 శాతం పెరిగి రూ.3,300 కోట్లకు పెరిగిందని మంత్రి వెల్లడించారు.

### ఆరోగ్యాంధ్ర దిశగా...

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో రూపొందిన ఆరోగ్యాంధ్రప్రదేశ్ విజన్‌కు అనుగుణంగా, దీనికి అనుబంధమైన నూతన జనాభా నిర్వహణ లక్ష్యాల్ని సాధించే దిశగా అవసరమైన వ్యవస్థాగత ఏర్పాట్లపై రానున్న మూడేళ్లలో వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ దృష్టి సారిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రికి వివరించారు. లక్ష్య సాధనకు దోహదం చేసే వివిధ అంశాలకు సంబంధించి సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుకు కార్యక్రమాల రూపకల్పన చేపడతామని మంత్రి తెలిపారు.

అరుదైన వ్యాధులు (రేర్ డిసీజెస్) పెరుగుతున్న నేపథ్యంలో వీటి నియంత్రణకు అవసరమైన విషయ విజ్ఞాన సేకరణ, పరిశోధనలు, పరిష్కార మార్గాలు, సంబంధిత వైద్య సేవలు అందించడానికి అవసరమైన వ్యవస్థాగత ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాల్ని సంజీవిని పథకంతో అనుసంధానం చేసి పూర్తి స్థాయిలో డిజిటల్ వైద్య సేవల్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసి వైద్య సేవల్ని పొందడంలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తొలగించడానికి కృషి చేస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తన నివేదికలో ముఖ్యమంత్రికి వివరించారు. గత రెండేళ్లుగా ఆరోగ్య రంగానికి సంబంధించి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం హితోధికంగా రాష్ట్రానికి సాయాన్ని అందించడం వల్ల మంచి ఫలితాల్ని సాధించగలిగామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తన లేఖలో వ్యాఖ్యానించారు.

# మలేషియాలో ఘన వ్యర్థాల నిర్వహణ

- విధానాల అధ్యయనంలో మంత్రి
- రెండు రోజుల పర్యటనలో భాగంగా మలేషియా చేరిన నారాయణ
- కౌలాలంపూర్‌లోని భారత హైకమిషన్ కార్యాలయంలో ఘన స్వాగతం



అమరావతి/మలేషియా (చైతన్య రథం): రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ రెండు రోజుల పర్యటన నిమిత్తం మలేషియా చేరుకున్నారు. కౌలాలంపూర్‌లోని భారత హైకమిషన్ కార్యాలయంలో అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మలేషియాలోని క్లాంగ్ పార్లమెంట్ సభ్యుడు గణపతిరావు, మంత్రి పప్పారాయుడు మంత్రి నారాయణను మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. అనంతరం మలేషియాలో ఘన వ్యర్థాల నిర్వహణ రంగంలో అమలవుతున్న ఆధునిక విధానాలను అధ్యయనం చేసే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. సెలంగార్ రాష్ట్రంలోని ఖణజుదీ వేస్ట్ మేనేజ్‌మెంట్ సంస్థ కార్యాలయంలో మంత్రి నారాయణకు అక్కడి అధికారులు సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. గృహాలు, వాణిజ్య సంస్థలు, పరిశ్రమల నుంచి ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాలను సేకరించడం, రవాణా చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం వంటి అంశాలను వివరించారు. ముఖ్యంగా వ్యర్థాల విభజన, సాంకేతిక వినియోగం, రీసైక్లింగ్ వ్యవస్థలు, ప్రజల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న విధానాలపై మంత్రి ఆసక్తిగా తెలుసుకున్నారు. మధ్యాహ్నం మంత్రి నారాయణ క్షేత్రస్థాయిలో పలు వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను సందర్శించారు.

బయో మెడికల్ వేస్ట్, ఇండస్ట్రియల్ వేస్ట్, పౌల్ట్రీ వ్యర్థాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్లాంట్ల పనితీరును పరిశీలించారు. వ్యర్థాల శుద్ధి, పర్యావరణ పరిరక్షణ, శక్తి ఉత్పత్తి, రీసైక్లింగ్ ప్రక్రియలపై అక్కడి నిపుణులతో చర్చించారు. అనంతరం సెన్విరో ఇండస్ట్రియల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించిన మంత్రి, ప్రమాదకర మరియు పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణలో అనుసరిస్తున్న అత్యాధునిక సాంకేతిక విధానాలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ మలేషియా అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ కూడా మంత్రితో పాటు పాల్గొన్నారు. మలేషియాలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి వాటిలో రాష్ట్రానికి అనుకూలమైన విధానాలను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణలో మలేషియా సాధించిన పురోగతి, సాంకేతిక వినియోగం, సమర్థవంతమైన నిర్వహణ వ్యవస్థలు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలో ఆధునిక వ్యర్థాల నిర్వహణ వ్యవస్థల అభివృద్ధికి ఈ పర్యటన దోహదపడనుంది.

### అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా..

# ఆర్థిక కష్టాలున్నా.. చంద్రబాబు పాలనలో సంక్షేమం ఆగలేదు

- ఓవైపు అప్పులు కడుతూనే.. ప్రజలకు సంక్షేమ పథకాలు
- ఎన్నికల మాటమేరకు మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ
- ఉద్యోగాలు సైతం ఇచ్చేశాక.. వైసీపీ రాద్ధాంతం చేస్తోంది
- శాంతి భద్రతల విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదు
- హోంమంత్రి, మహిళలపట్ల వైసీపీ నేతల అనుచిత వ్యాఖ్యలు
- వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి ఘనుడు జగన్
- కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం
- ఒంగోలులో కూటమి రెండేళ్ల విజయోత్సవ సభకు హాజరు



ప్రకాశం/ఒంగోలు (చైతన్య రథం): అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ఒంగోలులో నిర్వహించిన కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవ సభలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి డా. స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రూ.10 లక్షల కోట్ల అప్పు ఉంది. ఓవైపు ఆ అప్పులు తీర్చుకుంటూ మరో వైపు ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం. ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. డీఎస్సీ అయిపోయి ఉద్యోగాలు కూడా ఇస్తే వైసీపీ ఇప్పుడు నిద్ర లేచి రాద్ధాంతం చేస్తోంది. ఒక కులానికే ఎక్కువ పోస్టులు ఇచ్చారని ప్రతిపక్షం ఆరోపిస్తోంది. పచ్చ కళ్ళ వాళ్లకు లోకమంతా పచ్చగానే కనపడుతుంది. డీఎస్సీపై ఆరోపణలు నిరూపించమని మంత్రి లోకేష్ సవాల్ విసిరితే జగన్ అండ్ కో పారిపోయారు. శాంతి భద్రతల అంశంలో ఎవరిని ఉపేక్షించేది లేదు. గంజాయి, డ్రగ్స్ విషయంలో పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. వైసీపీ నేతలు హోంమంత్రి, మహిళలపై అసభ్యకరంగా మాట్లాడుతున్నారు. బూతుల పార్టీలో ఉన్న సిద్ధాంతమే మహిళలను కించపరిచేలా మాట్లాడిస్తోంది. “నేను వాడి పడేసిన కారుని వాడుతున్నావు” అంటూ హేళనగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వ వాహనాలు, ఆస్తులు మీ సొత్తు కాదు, అవి ప్రజల సొత్తు. జగన్ పాలన వల్లే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకు పరిమితం చేశారు. నిస్సిగ్గుగా మాట్లాడడం వైసీపీ నేతల దురహంకారానికి నిదర్శనం.

వెలిగొండ ప్రాజెక్టును ఆరోజు పూర్తి చేశామంటూ నాడు జగన్ టెంకాయలు కొట్టారు. ఇప్పుడు మేము పూర్తి చేస్తుంటే రూ.500 కోట్లు ఎలా సరిపోతాయని ప్రశ్నిస్తున్నారు. అంటే వైసీపీది మోసపూరిత, ద్వంద వైఖరి. రిషికొండపై ప్యాలెస్ నిర్మాణం విలువ పేదల ఇళ్లకు ఉపయోగిస్తే చాలా మందికి సొంతిల్లు వచ్చేది. జగన్ కోట్లాది రూపాయల ప్రజల సొమ్ముతో విలాసమైన భవనాన్ని నిర్మించుకున్నారు. పోలవరం, వెలిగొండ, అమరావతి నిర్మాణం మళ్లీ వెనక్కి పోకుండా ఉండాలంటే కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలి. కూటమి ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# కోటి దాటిన యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు

- 13 జిల్లాల్లో వందశాతం దాటిన రిజిస్ట్రేషన్లు
- వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): యోగాంధ్ర-2026 రిజిస్ట్రేషన్ల లక్ష్యంలో 96.82 శాతం వృద్ధి నమోదైంది. 1,04,93,947 లక్ష్యం కాగా గురువారం సాయంత్రం నాటికి 1,01,60,652 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 28కి 13 జిల్లాల్లో నూరు శాతానికి మించి రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం ఒక ప్రకటన జారీచేశారు. దీనికిముందు సచివాలయంలో ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, ఇతర అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఈ నెల 21న నిర్వహించనున్న యోగాసన కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష జరిపారు. అధికారులు ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి మంత్రికి నివేదించారు.

**2 రోజుల ముందుగానే..**

అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ నెల 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 21న రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జరిగే యోగాసన కార్యక్రమాల్లో 1,04,93,947 మందిని భాగస్వాముల్ని చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లాల్లోని జనాభా ప్రాతిపదికన లక్ష్యాన్ని నిర్దేశించారు. దీనికి అనుగుణంగా యోగాంధ్ర పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్లు మొదలయ్యాయి. రిజిస్ట్రేషన్ల నమోదులో జిల్లాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో మంగళగిరిలోని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పడిన వార్ రూం ద్వారా నిత్యం పర్యవేక్షణ కొనసాగుతోంది. ఈ నెల 20వ తేదీనాటికి రిజిస్ట్రేషన్లు ముగియాల్సి ఉంది. అయితే గురువారం నాటికే 1,01,60,652 రిజిస్ట్రేషన్లు జరగడం గమనార్హం.

**విజయనగరం జిల్లా టాప్**

ఈ క్రమంలో విజయనగరం జిల్లాలో 107.57 శాతం, చిత్తూరు-104.75 శాతం, పశ్చిమ గోదావరి-104.48 శాతం, ఏలూరు-104.13 శాతం, మార్కాపురం జిల్లాలో 104.09 శాతం చొప్పున రిజిస్ట్రేషన్లు జరిగాయి. కాకినాడ, అనకాపల్లి, అనంతపురం, గుంటూరు, నంద్యాల, పార్వతీపురం మన్యం, ప్రకాశం, శ్రీసత్యసాయి, విశాఖ జిల్లాల్లో కూడా రిజిస్ట్రేషన్లు వంద శాతం దాటాయి. అల్లూరి సీతారామరాజులో 99.50 శాతం, పోలవరం-98.30 శాతం, కర్నూలు-96.22 శాతం, శ్రీకాకుళం జిల్లాలో 95.75 శాతం చొప్పున రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. శుక్రవారం నాటికి మరికొన్ని జిల్లాల్లో వంద శాతం వరకు రిజిస్ట్రేషన్లు జరగనున్నాయి.




రాష్ట్రవ్యాప్తంగా మాస్టర్ ట్రైనర్స్ ప్రోగ్రాం కింద 5,600 మందికి శిక్షణ ఇవ్వాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. లక్ష్యాన్ని మించి రికార్డు స్థాయిలో 7,754 మంది ట్రైనర్లు పేర్లు నమోదు చేసుకుని శిక్షణ పొందారు. మండల స్థాయిలో ట్రైనర్స్ ట్రైనింగ్ కేటగిరిలో ఈ నెల 7 నుంచి జూన్ 11వ తేదీ వరకు 2.5 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ లక్ష్యాన్ని కూడా అధిగమించి 2,60,381 మందికి శిక్షణ ఇచ్చారు. పోలవరం, మార్కాపురం, పశ్చిమగోదావరి జిల్లాలు ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచాయి.

### సుస్థిర వ్యవసాయ విధానాల అమలుకు

# సమన్వయంతో ముందుకు సాగాలి

***రైతుల ఆదాయ వృద్ధే ప్రభుత్వ లక్ష్యం - కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని ఉద్ఘాటన***



గుంటూరు (చైతన్య రథం): రైతుల ఆదాయం పెంచడమే వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల అంతిమ లక్ష్యం కావాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మతో కలసి సుస్థిర వ్యవసాయ విధానం మరియు వ్యవసాయ అనుబంధ విభాగాల పనితీరుపై ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి, ఆధునిక సాగు పద్ధతుల ప్రోత్సాహం, పంటల వైవిధ్యీకరణ, ఉద్యానవన శాఖలతో సమన్వయం వంటి అంశాలపై మంత్రి అధికారులతో విస్తృతంగా చర్చించారు. రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో మరింత విస్తృతంగా వినియోగిస్తూ ఉత్పాదకత పెంపుతో పాటు రైతుల జీవనోపాధి మెరుగుపడేలా కార్యాచరణ చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సుస్థిర వ్యవసాయ విధానాల ద్వారా ప్రకృతి వనరుల పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు అనుకూలమైన వ్యవసాయ వ్యవస్థను నిర్మించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కేంద్ర మంత్రి అన్నారు. గ్రామ స్థాయిలో పంట ప్రణాళిక తయారు చేసేందుకు అభ్యుదయ రైతు, వ్యవసాయ శాస్త్రవేత్త, వ్యవసాయ, ఉద్యానవన అధికారులు తదితరులతో కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. తెగుళ్లను తట్టుకునే విధంగా నూతన విత్తన వంగడాల అభివృద్ధికి కృషి చేయడం, మూడో పంట వేసేందుకు రైతులను సమాయత్తం చేయడం, నియోజకవర్గ స్థాయిలో వ్యవసాయ యాంత్రీకరణ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, ప్రతి మండలంలో డ్రోన్ పైలట్ శిక్షణను అందివ్వడం వంటి కార్యక్రమాలతో వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా చేస్తామన్నారు. సమావేశంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క పొగాకు రైతుకూ అన్యాయం జరగనివ్వం

**- కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది**

**- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి భరోసా**



అమరావతి (చైతన్య రథం): ఈ వ్యవసాయ సీజన్‌లో ఏ ఒక్క పొగాకు రైతుకు అన్యాయం జరగనివ్వమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, రైతులు, పొగాకు బోర్డు అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మీడియాతో మాట్లాడుతూ కనిష్ట ధర రూ.200 కంటే తక్కువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నో బిడ్ అనేది లేకుండా అన్నీ కొనుగోలు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. వ్యాపారులు అందరూ అన్ని ప్లాట్‌ఫారమ్స్‌లో వేలంలో పాల్గొని రైతులకు సహకరించాలని కోరారు. భవిష్యత్తులో పొగాకు నియంత్రణపై ప్రభుత్వం, పొగాకు బోర్డు, రైతులు కలిసి చర్చిస్తాం. ఈ సీజన్‌లో ఏ ఒక్క పొగాకు రైతుకు అన్యాయం జరగనివ్వమని పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

### ఆంధ్రప్రదేశ్ గ్రామీణ యువతకు

# కేంద్రంనుంచి రూ.25 కోట్లు మంజూరు

- **డీడీయు-జీకేవై కింద కేంద్ర వాటాగా రూ.25 కోట్లు విడుదల**
- **గ్రామీణ యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ఊతం**
- **గ్రామీణ జీవనోపాధుల బలోపేతానికి కేంద్ర సహకారం**
- **ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కృతజ్ఞతలు**
- **కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్**

*గుంటూరు (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించే దిశగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం కింద కేంద్ర వాటాగా రూ.25 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ యువత సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. డీడీయూ-జీకేవై ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించే అవకాశాలు మరింత విస్తరించనున్నాయని చెప్పారు. నిధుల మంజూరుతో రాష్ట్రంలో గ్రామీణ జీవనోపాధులు బలోపేతం కావడంతోపాటు, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి సమగ్రాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, గౌరవ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పెమ్మసాని చంద్రశేఖర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంలో, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం యువత సాధికారతకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, సుసంపన్న ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి దోహదపడుతోందని పేర్కొన్నారు.*

# రెండేళ్ల కూటమి పాలనకు ప్రజలు బ్రహ్మరథం

- **అభివృద్ధికి సమాంతరంగా సంక్షేమానికీ ప్రాధాన్యత**
- **గొడ్డలి పార్టీ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలి**
- **కూటమి విజయోత్సవ సభలో మంత్రులు శ్రీనివాస్ వర్మ, రామానాయుడు**



పాలకొల్లు (చైతన్య రథం): అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యమిచ్చి కూటమి ప్రభుత్వం దూసుకు పోతోందని, అందుకు మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల కలయిక వల్లే సాధ్యపడిందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంతో పాటు గొడ్డలి పార్టీ అబద్ధాలు అసత్యాలతో విష ప్రచారాన్ని కూటమి శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పాలకొల్లు బ్రాడీపేట బైపాస్ రామచంద్ర గార్డెన్స్‌లో గురువారం ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి, కూటమి ప్రభుత్వ రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు జేజేలు పలుకుతున్నారని, దీనిని గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పనితీరును వివరిస్తూ చంద్రబాబు పవన్ కళ్యాణ్‌లకు మోదీ ఉండడమే కారణమన్నారు. మంత్రి రామానాయుడు గురించి మాట్లాడుతూ రాష్ట్రంలోనే పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తున్నారని, ఎక్కడెక్కడ నిధులు ఉన్నాయో కనిపెట్టి తీసుకువచ్చే ఘనుడని ప్రశంసించారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ పనిచేసే ఎమ్మెల్యేల్లో మంత్రి రామానాయుడు మొదటి ఉంటారన్నారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి నిమ్మల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనకు అన్ని వర్గాల ప్రజలు పూర్తి సంతృప్తి చెందారని, బ్రహ్మరథం పడుతున్నట్లు పలు సర్వేలు చెబుతున్నాయన్నారు. గొడ్డలి పార్టీ, ఆ పార్టీ అధినేత జగన్ కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధికి అడ్డు తగులుతున్నాడన్నారు. రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం రక్షణ కవచం వంటిదన్నారు. 2024లో అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నప్పటికీ ప్రజలకు ఎటువంటి లోటు లేకుండా అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా సమాంతరంగా పాలన అందిస్తున్నామన్నారు.

గత ఐదేళ్లు కక్షలు, వేధింపులు, విధ్వంసంతో పాలన అందించిన గొడ్డలి పార్టీ నేడు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకే పరిమితమై కూటమి ప్రభుత్వ పాలన గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇటీవల వెన్నుపోటు అనే కార్యక్రమాన్ని నిర్వహించారని, మన ప్రభుత్వంలో అమలు చేస్తున్న వృద్ధులు, వితంతువులకు రూ.2000 నుంచి రూ.3000 పెన్షన్ పెంపు, రంగులకు రూ.3000 నుంచి రూ.6000 పెంపు, కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15,000 చొప్పున తల్లికి వందనం పథకం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, డీఎస్సీ ద్వారా 16,350 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20,000, ఆటో డ్రైవర్ల సేవలో రూ.15,000, రద్దు చేసిన అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి అనేక పథకాలు అమలు చేయడం వెన్నుపోటా అంటూ ప్రజలే ప్రశ్నిస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు.

**వైసీపీ విష ప్రచారాలపట్ల ప్రజలు అప్రమత్తం**

ఒక్క ఛాన్స్ అంటే ప్రజలు నమ్మి ఐదేళ్లపాటు అధికారం ఇస్తే కక్షలు, కార్పణ్యాలు, నియంతృత్వ పోకడలతో పాలన సాగించడం మనమందరం చూసామన్నారు. ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనకు, రెండేళ్ల కూటమి పాలనకు ప్రజలు తేడా గమనించాలన్నారు. అధికారం పోయిన ఈ రెండేళ్లలోనూ జగన్ పార్టీ పరిస్థితి పిచ్చివాడి చేతిలో రాయిలా మారిందన్నారు. రోజు రోజుకి క్షీణిస్తున్న పార్టీని కాపాడటానికి, క్యాడర్ను నిలబెట్టుకోవడానికి అడ్డదారులు తొక్కుతున్నాడన్నారు. నియోజకవర్గంలో రెండేళ్లలో రూ.986 కోట్లు నిధులు తీసుకువచ్చి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నామని, ఇప్పటికే కొన్ని పూర్తిగా మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయన్నారు. శాఖల వారీగా వచ్చిన నిధులను, జరుగుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా అహర్నిశలు కష్టపడి పని చేస్తానని, అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. సభలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు నాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, బోనం చిన్న నరసయ్య, ఉన్నమట్ల కబర్డి, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజనీకుమార్, మామిడిశెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కర్నేన గౌరు నాయుడు, రోజా రమణి తదితరులు మాట్లాడారు. పాలకొల్లు నియోజకవర్గం నుంచి వేలాదిగా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అటు అభివృద్ధి.. ఇటు సంక్షేమం

- కూటమి రెండేళ్ల పాలనలో రెండు రంగాలకు అధిక ప్రాధాన్యం
- తొలిసారి బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేసిన ప్రభుత్వం
- రైతు సంక్షేమంపై ఇదీ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి
- అబద్ధపు ప్రచారాలతో జగన్ ప్రజలను మోసం చేస్తున్నారు
- 70 శాతం పూర్తైన పోలవరాన్ని జగన్ పూర్తి చేయలేదు
- జగన్ అసమర్థతపై ఇంధన మంత్రి గొట్టిపాటి సెటైర్లు





ఒంగోలు (చైతన్య రథం): నమ్మకం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సంగమమే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన అని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో గురువారం జరిగిన రెండేళ్ల కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అలాగే ప్రజల కోరిక మేరకు అశాస్త్రీయంగా గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా బాపట్ల జిల్లాలోకి వెళ్లిన అద్దంకిని, నెల్లూరు జిల్లాలోకి వెళ్లిన కందుకూరు నియోజకవర్గాలను తిరిగి ప్రకాశం జిల్లాలోకి కలిపినట్లు గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనన్ని సంక్షేమ పింఛన్లను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అందిస్తుందని మంత్రి గొట్టిపాటి వివరించారు. ఈ పింఛన్ల కోసం ప్రతీ ఏటా రూ.33 వేల కోట్లను ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా నల్ల బర్లీ పొగాకు ను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిందని మంత్రి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సంక్షేమం కోసం రూ.10,000 కోట్లకు పైగా తల్లికి వందనం ద్వారా అందించినట్లు వివరించారు. పాఠశాల విద్య బలోపేతానికి 16,000 పైగా టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేశామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. గుండ్లకమ్మ అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండా., అబద్ధపు ప్రచారాలతో ప్రాజెక్టు పూర్తయ్యిందని జాతికి అంకితం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుండ్లకమ్మ ముంపు గ్రామాలకు రూ.900 కోట్లకు పైగా నిధులను మంజూరు చేశామన్నారు. ప్రతినెలా గుండ్లకమ్మ ప్రాజెక్టును ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారని తెలిపారు. 70 శాతం పూర్తయిన పోలవరాన్ని కూడా పూర్తి చేయని అసమర్థ పాలన వైసీపీదని గొట్టిపాటి రవి కుమార్ దుయ్యబట్టారు.

జగన్ మోహన్ రెడ్డికి ఒక్కసారి ఓటేసినందుకే రాష్ట్రం సర్వనాశనమైందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న సమయంలో ఇంట్లో నిద్రపోవడమే జగన్ కు సరిపోయిందన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క కిలోమీటర్ కూడా రోడ్డు వేయలేదన్నారు. ఒక్క తట్ట మట్టితో రోడ్ల మరమత్తులు కూడా చేయలేదన్నారు. వెనకబడిన రాయలసీమ ప్రాంతంలో కియా కార్ల పరిశ్రమను తెస్తే.. అంతా నేనే చేశానని వైసీపీ నేత చెప్పుకుంటున్నాడని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్నఅభివృద్ధి, సంక్షేమాన్నికూడా తానే చేశానంటూ., తన ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. జగన్ చేస్తున్న ఇటువంటి కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి కోరారు. అరకొర సంక్షేమంతో అబద్ధాలు ప్రచారం చేస్తూ మోసం చేయడం జగన్మోహన్ రెడ్డి పార్టీకే సొంతమని చెప్పారు. రాబోయే రోజుల్లో సీఎం చంద్రబాబు నాయుడు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత సంక్షేమాన్ని అందిస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బీఎన్ విజయ్ కుమార్, ఉగ్ర నరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డితో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థకు లోకేష్ ఊపిరి!

- జీవో నెం.117తో వ్యవస్థను భ్రష్టుపట్టించిన వైసీపీ
- జీవోను రద్దు చేసి.. వ్యవస్థను సంస్కరించిన లోకేష్
- నాడు గొడ్డలి పార్టీ శ్రేణులకే అమ్మఒడి పథకం..
- నేడు అర్హులందరికీ.. 'తల్లికి వందనం'
- 'లీప్'తో కార్పొరేట్ విద్యకు దీటుగా సర్కారీ చదువులు



మంగళగిరి (చైతన్య రథం): గొడ్డలి పార్టీ పాలనలో విధ్వంసమైన విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వం పునర్జీవం పోసి విద్య వెలుగులు పంచుతోందని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జీవో నెం.117తో విద్య వ్యవస్థను భ్రష్టుపట్టిస్తే.. నేడు దానిని రద్దు చేసి విద్య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్ అని కొనియాడారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పురోగతిని సహించలేకనే జగన్ రెడ్డి డ్రామా కంపెనీ వాళ్లు కొత్త నాటకాలు ప్రదర్శించి ప్రజల దృష్టిలో నవ్వులపాలు అవుతున్నారని ఎద్దేవా చేశారు. పిల్లలే రేపటి భవిష్యత్ గా భావించిన చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యను బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. లీప్ కార్యక్రమంతో కార్పొరేట్ విద్య వ్యవస్థలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అందుకు ఉదాహరణగా మంగళగిరి నియోజక వర్గంలోని నిడమనూరు పాఠశాలను ఇంటర్నేషనల్ స్కూల్ మాదిరి తీర్చిదిద్దినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో 175 నియోజక వర్గాల్లో ఇలాంటి బడులు వస్తాయని పేర్కొన్నారు.

**పిల్లల్లో మానసిక ఒత్తిడి తగ్గించాలనే నో బ్యాగ్ డే**

"ప్రభుత్వ విద్యార్థులకు నేడు మంచి పోషకాహారం అందిస్తున్నాం. ఎమ్మెల్యేలు నుంచి ముఖ్యమంత్రి వరకు వాళ్లతో కలిసి భోజనం చేస్తున్నారు. విద్యార్థులకు కావాల్సిన అవసరాలను ప్రభుత్వం గుర్తించి మంచి కార్యక్రమాలు చేపడుతోంది. వైసీపీ హయంలో ఒక్క రోజైనా జగన్ రెడ్డి పిల్లలతో కలిసి భోజనం చేశారా? వాళ్ల ఎమ్మెల్యేలు ఏనాడైన ప్రభుత్వ పాఠశాలలు సందర్శించిన సందర్భాలు ఉన్నాయా? విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా చాలా ప్రత్యేకం. క్రీడల్లో విద్యార్థులు పాల్గొంటే నే విద్యార్థులకు ఒత్తిడి తగ్గుతుంది.అందుకే నారా లోకేష్ గారు ప్రతీ శనివారం "నో బ్యాగ్ డే"గా ప్రకటించి విద్య వ్యవస్థలో అద్భుత ఆలోచన తీసుకొచ్చారు.

**నేడు అర్హులందరికీ తల్లికి వందనం**

గతంలో అందరికీ తల్లికి వదనం ఇస్తామని హామీ ఇచ్చిన జగన్.. ఇంట్లో ఒకరికే ఇచ్చి హామీని తుంగలో తొక్కాడు. సొంత పార్టీ మనుష్యులకే అమ్మఒడి పథకం ఇచ్చే వారు.. నేడు ఇంట్లో ఎంత మంది ఉన్న అందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం. విద్యార్థుల స్కూల్ కిట్స్, యూనిఫాం లో కూడా గొడ్డలి పార్టీ నాయకులు రాజకీయ ప్రచారం కోసం వాడుకున్నారు. స్కూల్ బ్యాగ్స్ పై జగన్ ఫొటోలు వేసి ఎన్నికల ప్రచారం చేసుకున్నారు. నాసిరకం కిట్స్ ఇచ్చి విద్యార్థులను మోసం చేశారు. నేడు రాజకీయాలకు అతీతంగా స్కూల్ కిట్స్ ఇస్తున్నాం. నాణ్యమైన యూనిఫాం అందిస్తున్నాం.

**వైన్ షాపుల దగ్గర టీచర్లను కాపలాపెట్టిన నీచ చరిత్ర వైసీపీది**

విద్య వ్యవస్థలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ప్రభుత్వ స్కూల్స్ లో విద్యార్థుల చేరికలు పెరిగాయి. వంద రోజుల పక్కా ప్రణాళికలతో పదో తరగతిలో ప్రభుత్వ విద్యార్థులు మెరుగైన మార్కులు సంపాదించారు. గతంలో న్యూస్ పేపర్లలో కార్పొరేట్ స్కూల్స్ విద్యార్థుల ఫొటోలు కనిపించేవి. నేడు కూటమి ప్రభుత్వం పదో తరగతిలో ఉత్తమ మార్కులు పొందిన వారిని అన్ని న్యూస్ పేపర్లలో యాడ్ వేయించాం. గతంలో గౌరవంగా బతుకుతున్న ఉపాధ్యాయులను వైసీపీ ప్రభుత్వం మద్యం షాపుల దగ్గరగా కాపల పెట్టింది. అడ్డగోలు యాప్ లతో తీవ్రంగా హింసించారు. ఉపాధ్యాయుల పోస్టింగ్ లు, బదిలీల్లో రాజకీయ నాయకులు తలదూర్చేవారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఒకటో తేదీకే జీతాలు అందిస్తున్నాం. వారికి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ సకాలంలో అందిస్తున్నాం. మెగా పేరెంట్స్ మీటింగ్ తో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులతో సమన్వయం చేస్తున్నాం. వారికి కావాల్సిన అవసరాలను సకాలంలో తీర్చి విద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చాం. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారు. సంక్షేమ ఫలాలు అందరి గడపకు చేరుతున్నాయి. ఇది సహించలేక జగన్ రెడ్డి అనేక రోజుకి డ్రామాతో ముందుకు వస్తున్నారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన కులాలకు అంటగట్టి రాష్ట్రంలో అలజడి సృష్టించి రాజకీయ ఉనికి కాపాడుతున్నారు.

**డీఎస్సీపై మాట్లాడితే కేసులు పెట్టింది జగన్ జమానాలోనే..**

"జగన్ ఐదేళ్ల కాలంలో ఒక్క డీఎస్సీ కూడా తీయలేదు. ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వని జగన్ రెడ్డి నేడు నియామకాలు గురించి మాట్లాడుతున్నారు. డీఎస్సీ గురించి మాట్లాడితే నిరుద్యోగులపై కేసులు పెట్టిన జగన్ రెడ్డి… నేడు డీఎస్సీ నియామకాలు గురించి మాట్లాడటం సిగ్గు చేటు. వైసీపీ వేసిన 240 కేసులను ఎదుర్కొని 149రోజుల్లో డీఎస్సీ ప్రక్రియా పూర్తి చేశాం. 16,347 ఉపాధ్యాయులను నియమించి రికార్డు నెలకొల్పాం. అలాంటి డీఎస్సీపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం బాధాకరం. గతంలో జగన్ రెడ్డి ఇంటి వద్దకు రావాలంటే అంతర్జాతీయ సరిహద్దు దాటాల్సిన పరిస్థితి ఉండేది. రోడ్లపై బార్ గేట్లు ఏర్పాటు చేసి ఆ ఇంటి పరిసరాలకు కూడా ఎవరిని రానిచ్చేవారు కాదు. అలాంటి వ్యక్తి ప్రజల మధ్య ఉంటున్న వారి కష్టాలు తెలుసుకుంటున్నానని చెప్పడం నిజంగా హాస్యాస్పదం. విద్య వ్యవస్థలను రాజకీయ అవసరాలకు వాడుకున్న ఘనత జగన్ రెడ్డికే చెందుతుంది" అని డూండీ రాకేష్ ధ్వజమెత్తారు.




# అమరావతి క్వాంటం వ్యాలీ ఫేజ్-2 ఫలితాలు విడుదల!

*అమరావతి (చైతన్య రథం): దేశంలో క్వాంటం టెక్నాలజీ రంగంలో నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న 'అమరావతి క్వాంటం వ్యాలీ ప్రోగ్రామ్' ఫేజ్-2 అసెస్మెంట్ ఫలితాలు విడుదలయ్యాయి. వైజర్ భాగస్వామ్యంతో 'క్యూబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్' నిర్వహించిన కఠినమైన శిక్షణ, పరీక్షల్లో పలువురు విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఫేజ్-1లో రిజిస్టరైన 50 వేల మంది నుండి కేవలం మూడు వేలమందిని మాత్రమే ఫేజ్-2కు ఎంపిక చేసి అడ్వాన్స్డ్ శిక్షణ ఇచ్చారు. గడచిన మే 24న జరిగిన ఫేజ్-2 పరీక్షలకు విద్యార్థులు హాజరై ఘన విజయం నమోదు చేశారు. అభ్యర్థుల ఉత్తీర్ణత సాధించిన వివరాలు, వారి డిజిటల్ సర్టిఫికెట్లు ఫైల్ రూపంలో భద్రపరచబడ్డాయి.*

**నిర్వాహకుల అభినందనలు:**

*"కఠినమైన శిక్షణ, ఎంతో క్లిష్టంగా సాగిన ఫేజ్-2 అసెస్మెంట్ను అధిగమించి విజయం సాధించిన అభ్యర్థుల కృషి అభినందనీయం. భవిష్యత్ సాంకేతిక రంగానికి వీరి నైపుణ్యాలు ఎంతో దోహదపడతాయి" అని ఏక్యూవీ ప్రోగ్రామ్ టీమ్ ఒక ప్రకటనలో ప్రశంసించింది. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డిజిటల్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను ఈ-మెయిల్ ద్వారా పంపించడం జరిగింది. ఈ ఫలితాలు లేదా సర్టిఫికెట్లకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా, అభ్యర్థులు తమ రోల్ నంబర్, సీరియల్ నంబర్లను పేర్కొంటూ support@qubitech.io మెయిల్ ఐడీ ద్వారా నిర్వాహకులను సంప్రదించవచ్చని సంస్థ తెలిపింది. రాష్ట్రంలో క్వాంటం కంప్యూటింగ్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ పరిశోధనలకు ఈ ఫలితాలు సరికొత్త ఉత్తేజాన్ని ఇస్తాయని నిపుణులు భావిస్తున్నారు. అలాగే ఇందులో ఉత్తీర్ణత సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రముఖ సంస్థల్లో ఇంటర్న్‌షిప్‌లతోపాటు మరిన్ని ఉన్నత ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.*

# పారదర్శకత.. సాంకేతికత.. సంస్కరణలు

- గనుల రంగంలో రాష్ట్ర ఆదాయానికి కొత్త ఊపిరి
- ప్రజాభ్యున్నతే ఖనిజ సంపద వినియోగం
- గనులు భూగర్భ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసి పరిశ్రమలు, ఉపాధి, పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గనుల రంగంలో సమగ్ర సంస్కరణలను అమలు చేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, గనులు & భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థాగత అవినీతి, అక్రమ మైనింగ్, ఇసుక దోపిడీ, కొందరి చేతుల్లో ఖనిజ సంపద కేంద్రీకరణ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న గనుల రంగాన్ని పునరుద్ధరించి రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు పారదర్శకతను నెలకొల్పామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సహజ వనరులు కొద్దిమంది స్వార్థ ప్రయోజనాలకు కాకుండా ప్రజల సంక్షేమానికి ఉపయోగపడాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ గత రెండేళ్లలో గనులు & భూగర్భ శాఖ పరంగా అమలుపర్చిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు.

**గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రానికి రూ.19,137 కోట్ల ఆదాయ నష్టం...**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేసిన శ్వేతపత్రం ద్వారా గనుల రంగంలో జరిగిన భారీ అక్రమాలను బహిర్గతం చేశామని మంత్రి తెలిపారు. 2019-2024 మధ్య కాలంలో గనుల లీజుల నిర్వహణలో లోపాలు, ఖనిజాల అక్రమ తవ్వకాలు, ఇసుక విధానంలో అవకతవకలు, వేలం విధానంలో పారదర్శకత లోపం, ప్రభుత్వ ఆదాయాన్ని దెబ్బతీసే నిర్ణయాలు వంటి కారణాలతో రాష్ట్ర ఖజానాకు మొత్తం రూ.19,137 కోట్లు నష్టం వాటిల్లినట్లు శ్వేతపత్రం ద్వారా వెల్లడించామన్నారు. కొన్ని అంశాల్లో ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీలు, సీజినియరేజ్ ఫీజులు, ప్రీమియంలను కావాలనే తగ్గించడం వల్ల వేల కోట్ల రూపాయల ప్రజాధనం నష్టపోయిందని పేర్కొన్నారు.

**2025 మైనర్ మినరల్ పాలసీ -- పెట్టుబడులకు ప్రోత్సాహం, ప్రభుత్వానికి అధిక ఆదాయం...**

గనుల రంగ పునరుజ్జీవనానికి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆ్రా మైనర్ మినరల్ పాలసీ-2025 పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంచిందని మంత్రి తెలిపారు. ఈ పాలసీ కింద వార్షిక డెడ్ రెంట్‌ను 10 రెట్ల నుంచి 5 రెట్లకు తగ్గించడంతో పాటు కొత్త మైనింగ్ లీజుల కాలపరిమితిని 20 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాలకు, లీజుల పునరుద్ధరణ కాలాన్ని 10 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. గతంలో అమలులో ఉన్న వేలం విధానానికి బదులుగా పారదర్శకమైన దరఖాస్తు ఆధారిత విధానాన్ని పునరుద్ధరించడంతో పాటు పారిశ్రామిక ఖనిజాల అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించడం జరిగిందన్నారు.

ఈ సంస్కరణల ఫలితంగా గత రెండేళ్లలో 1,700కు పైగా దరఖాస్తులు అందగా 172 కొత్త మైనింగ్ లీజులు మంజూరయ్యాయన్నారు. లీజుల మంజూరు ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.172 కోట్ల ఆదాయం సమకూరగా, గత ప్రభుత్వ కాలంతో పోల్చితే గనుల రంగంలో 262 శాతం వృద్ధి నమోదైందని మంత్రి వెల్లడించారు.

**మేజర్ మినరల్స్‌లో రికార్డు స్థాయి పురోగతి...**

కేంద్ర ప్రభుత్వ గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం -ఎంఎండీఆర్ యాక్ట్ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్రంలో ఖనిజ బ్లాకుల వేలంపాటలను వేగవంతం చేశామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 21 ఖనిజ బ్లాకులను వేలం వేయగా 11 మైనింగ్ లీజులు మరియు 10 కాంపోజిట్ లైసెన్సులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ చర్యల ఫలితంగా గనుల రంగంలో పెట్టుబడిదారుల ఆసక్తి గణనీయంగా పెరిగి రాష్ట్రంలో భారీ పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టికి మార్గం సుగమమైందని పేర్కొన్నారు.




**జాతీయ, అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులు...**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక విధానాలు, సంస్కరణలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం కారణంగా ఆంధ్రప్రదేశ్ గనుల రంగంపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వాసం పెరిగిందని మంత్రి తెలిపారు. ఫలితంగా జేఎస్‌డబ్ల్యూ స్టీల్, వేదాంత, హిందుస్థాన్ జింక్, అంబుజా సిమెంట్స్, శ్రీ సిమెంట్స్, దాల్మియా సిమెంట్, జేకే సిమెంట్, వీఏస్ఆర్ మినరల్స్ వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని వెల్లడించారు.

**ఉచిత ఇసుక విధానం -ప్రజలకు భారీ ఉపశమనం...**

గత ప్రభుత్వ హయాంలో ఇసుక సరఫరాను కొద్దిమంది ప్రైవేట్ సంస్థల చేతుల్లో పెట్టడంతో భారీ దోపిడీకి తావు కలిగిందని మంత్రి విమర్శించారు. ఆ సమయంలో టన్ను ఇసుక ధరను రూ.475 నుంచి రూ.625 వరకు నిర్ణయించడమే కాకుండా అదనపు అక్రమ వసూళ్ల ద్వారా ప్రజలపై భారీ భారం మోపారని తెలిపారు. ఈ విధానం కారణంగా సుమారు రూ.6,940 కోట్లకు పైగా అక్రమ లాభాలు ఆర్జించబడినట్లు ప్రాథమిక అంచనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ పరిస్థితికి ముగింపు పలుకుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1,91,85,793 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా సరఫరా చేయగా రాష్ట్రవ్యాప్తంగా 412 ఇసుక రీచ్‌లు/డిస్పాచ్ కేంద్రాలు మరియు 238 స్టాక్ యార్డులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అదనంగా వర్షాకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 64 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ నిల్వలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. ఈ విధానం అమలుతో నిర్మాణ వ్యయాలు సుమారు 50 శాతం వరకు తగ్గాయని, సాధారణ ప్రజలు, గృహనిర్మాణదారులు, చిన్న కాంట్రాక్టర్లు, నిర్మాణ రంగ కార్మికులు గణనీయంగా లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.

**అక్రమ ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు...**

అక్రమ ఇసుక తవ్వకాలు మరియు రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఉపగ్రహ పర్యవేక్షణ, డ్రోన్ సర్వేలు, జీఐఎస్ మ్యాపింగ్, రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థలు ప్రవేశపెట్టడంతో పాటు జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ఈ చర్యల ఫలితంగా రూ.3,500 కోట్లకు పైగా డిమాండ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

**సిలికా శాండ్, గ్రానైట్, లేటరైట్ రంగాల్లో అక్రమాల బహిర్గతం...**

గత ప్రభుత్వ హయాంలో సిలికా శాండ్ లీజులను కేవలం 20 మందికి మాత్రమే పరిమితం చేసి మార్కెట్‌ను కొందరి గుత్తాధిపత్యానికి అప్పగించారని మంత్రి ఆరోపించారు. దాదాపు 240 లీజుల బదిలీలు అనుమానాస్పద పరిస్థితుల్లో జరగగా గ్రానైట్ మరియు లేటరైట్ రంగాల్లో తగిన నియంత్రణ లేకపోవడం వల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం వాటిల్లిందన్నారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో 154 గ్రానైట్ లీజులను పరిశీలనకు తీసుకోగా అక్రమాలు నిర్ధారణ అయిన 23 కేసుల్లో రూ.114 కోట్ల మేర డిమాండ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

**గనుల రంగంలో పూర్తి డిజిటలైజేషన్...**

అక్రమ మైనింగ్‌ను పూర్తిగా అరికట్టడంతో పాటు పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. జీపీఎస్ ట్రాకింగ్, సీసీటీవీ నిఘా వ్యవస్థలు, ఆన్‌లైన్ అనుమతుల జారీ, ఆన్‌లైన్ చెల్లింపులు, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR), వాహన ట్రాకింగ్ వ్యవస్థలు, డ్రోన్ మానిటరింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగిస్తున్నామని వెల్లడించారు. ఈ సాంకేతిక సంస్కరణలను మరింత బలోపేతం చేయడానికి ఐఐటీ (ఐఎస్ఎం) ధన్‌బాద్‌కు చెందిన టెక్స్‌మిన్ ఫౌండేషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు.

**బీచ్ శాండ్స్ -- రూ.20,000 కోట్ల పెట్టుబడులకు అవకాశం...**

తమిళనాడు తర్వాత దేశంలో అత్యధిక బీచ్ శాండ్ ఖనిజ సంపద ఆంధ్రప్రదేశ్‌లోనే ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర తీరప్రాంతాల్లో లభిస్తున్న ఇల్మెనైట్, రూటైల్, జిర్కాన్, గార్నెట్, టైటానియం ఖనిజాలు అంతర్జాతీయ మార్కెట్లో అత్యంత డిమాండ్ కలిగిన విలువైన ఖనిజాలుగా గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే టైటానియం స్పాంజ్, టైటానియం మెటల్, రేర్ ఎర్త్ ప్రాసెసింగ్ యూనిట్లు, అధునాతన ఖనిజ ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని వెల్లడించారు. ఈ పరిశ్రమల ద్వారా సుమారు రూ.20,000 కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షించే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.

**జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ -- రాష్ట్రానికి కొత్త అధ్యాయం...**

అనంతపురం జిల్లాలోని జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్ట్ త్వరలో వాణిజ్య ఉత్పత్తి దశలోకి ప్రవేశించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సుమారు 1,500 ఎకరాల మైనింగ్ లీజు మంజూరు కాగా ఇప్పటివరకు 400-500 ఎకరాల ప్రాంతంలో నిర్వహించిన అన్వేషణలో సుమారు 13 టన్నుల బంగారు నిల్వలు గుర్తించబడ్డాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా తెలిపారు. జొన్నగిరితో పాటు రామగిరి బెల్ట్, చిగురుగుంట ప్రాంతం, విశాఖపట్నం పరిసర ప్రాంతాలు మరియు మరో సంభావ్య ఖనిజ మండలంలో దశలవారీగా అన్వేషణ చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా చిత్తూరు జిల్లాలో 17 ఖనిజ బ్లాకుల్లో బంగారం, ఇనుప ఖనిజం, సున్నపురాయి తదితర విలువైన ఖనిజ వనరుల అన్వేషణ వేగంగా కొనసాగుతోందని వెల్లడించారు.

**ఆదాయంలో గణనీయ వృద్ధి.. 2025-26లో రూ.3,500 కోట్ల లక్ష్యం...**

గనుల రంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల ఫలితంగా గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే శాఖ 32 శాతం ఆదాయ వృద్ధిని సాధించిందని మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,500 కోట్ల మొత్తం ఆదాయ లక్ష్యంతో పాటు 30 శాతం వృద్ధి లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు నిర్దేశించిన రూ.680 కోట్ల లక్ష్యంలో రూ.596 కోట్లు వసూలు చేసి 95 శాతం లక్ష్య సాధన నమోదు చేసినట్లు తెలిపారు.

**స్వర్ణాంధ్ర నిర్మాణంలో గనుల రంగం కీలక భూమిక...**

పారదర్శకత, సాంకేతికత, పెట్టుబడుల ఆకర్షణ, విలువ ఆధారిత పరిశ్రమలు, ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణ అనే ఐదు అంశాలపై గనుల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఖనిజ సంపదను ప్రజల సంక్షేమానికి వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమ గనుల నిర్వహణ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో గనులు మరియు భూగర్భ వనరుల శాఖ డైరెక్టర్ డబ్ల్యూ.బి. చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) జనరల్ మేనేజర్ రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.



## మంత్రి మండిపల్లి ప్రజా దర్బార్

బాధిత ప్రజలు సమస్యల పరిష్కారం కోరుతూ సమర్పించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని రవాణా, యువజన, క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాయచోటి నియోజకవర్గంలోని బోరెడ్డిగారిపల్లెలోని స్వగృహంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా విన్న మంత్రి.. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యతగా అభివర్ణించారు. అనంతరం ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటించిన మంత్రి.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.



# రెండేళ్లలో గృహ నిర్మాణ రంగానికి కొత్త ఊపిరి

- 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
- నిర్మాణ దశలో మరో 4 లక్షల ఇళ్లు
- పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యం
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టీకరణ




అమరావతి (చైతన్య రథం): రెండేళ్లలో గృహ నిర్మాణ రంగానికి కొత్త ఊపిరి లభించిందని, రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించగా, మరో 4 లక్షల గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం గృహ నిర్మాణ రంగానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ వేగవంతంగా ముందుకు సాగుతోందన్నారు. పేదల గృహ భద్రత, సామాజిక స్థిరత్వం, జీవన ప్రమాణాల మెరుగుదల ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచారం విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గృహ నిర్మాణ రంగంలో సాధించిన ప్రగతి, అమలులో ఉన్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ సమగ్ర వివరాలు వెల్లడించారు.

సొంత ఇల్లు అనేది ప్రతి కుటుంబం కల మాత్రమే కాకుండా ఆర్థిక భద్రతకు, సామాజిక గౌరవానికి, కుటుంబ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రారంభించిన పేదల గృహ సంక్షేమ దృక్పథాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరింత విస్తృత స్థాయిలో అమలు చేస్తున్నారని తెలిపారు. గతంలో వివిధ కారణాలతో నిలిచిపోయిన గృహ నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు కొత్తగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఏఒక్క అర్హ కుటుంబం కూడా గృహం లేకుండా ఉండకూడదన్న సంకల్పంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

**2014-2019లో చారిత్రాత్మక గృహ నిర్మాణ కార్యక్రమం**

2014-19 కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ రంగాన్ని పేదల సంక్షేమ కార్యక్రమాల్లో అత్యున్నత ప్రాధాన్యత కలిగిన అంశంగా పరిగణించి ప్రతి అర్హత గల కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో విస్తృత స్థాయిలో గృహ నిర్మాణ కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గృహ నిర్మాణ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వ సహాయంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా గణనీయమైన ఆర్థిక వనరులను సమకూర్చి పేదలకు నాణ్యమైన గృహాలను అందించే దిశగా చర్యలు చేపట్టిందన్నారు.

ఈ కాలంలో మొత్తం 8,04,288 గృహాలు మంజూరు చేయబడగా వాటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం విస్తృతంగా అందించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో గృహానికి రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2.50 లక్షలు యూనిట్ వ్యయంగా నిర్ణయించి అమలు చేయడం జరిగిందన్నారు. అదనంగా నిర్మాణ వ్యయాల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తన వంతు భాగస్వామ్యాన్ని పెంచి లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గించే చర్యలు తీసుకుందన్నారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) దేశవ్యాప్తంగా అమలులోకి రాకముందే పేదల గృహ అవసరాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం "ఎన్‌టీఆర్ హౌసింగ్" పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించాలనే దృక్పథంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది కుటుంబాలకు గృహ భద్రత కల్పించబడిందన్నారు. గృహ నిర్మాణం అనేది కేవలం సంక్షేమ కార్యక్రమం మాత్రమే కాకుండా సామాజిక, ఆర్థిక సాధికారతకు పునాదిగా భావించిన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మరియు ఇతర బలహీన వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ గృహాల మంజూరు చేపట్టిందన్నారు. పేదలకు గృహాలు కల్పించడంలో రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని, గృహ నిర్మాణ రంగంలో 2014-19 కాలంలో నమోదైన పురోగతి ఆంధ్రప్రదేశ్ సంక్షేమ చరిత్రలో ఒక కీలక అధ్యాయంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు.

**గత ప్రభుత్వ నిర్ణయాలతో లక్షలాది పేదలకు తీవ్ర నష్టం...**

ప్రభుత్వాలు మారినా ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో కొనసాగింపు ఉండటం పరిపాలనా వ్యవస్థకు ప్రాథమిక బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గృహ నిర్మాణ రంగంలో అప్పటికే అమలులో ఉన్న పలు కార్యక్రమాలను నిలిపివేయడం వల్ల లక్షలాది పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని విమర్శించారు. ముఖ్యంగా నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న సుమారు 4 లక్షల గృహాలను రద్దు చేయడం, అప్పటికే పూర్తి చేసిన 2.73 లక్షల గృహాలకు సంబంధించిన రూ. 995 కోట్ల బిల్లులను విడుదల చేయకుండా నిలిపివేయడం వంటి నిర్ణయాలు పేదల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగించాయని తెలిపారు.

ఈ నిర్ణయాల ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా 7.50 లక్షలకు పైగా పేద కుటుంబాలపై పడిందని పేర్కొన్నారు. ఈ ప్రభావానికి గురైన వారిలో అత్యధికులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన ఆర్థికంగా బలహీన కుటుంబాలే కావడం మరింత ఆందోళనకర విషయమన్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక సహాయం నిలిచిపోవడంతో వేలాది కుటుంబాలు మధ్యలోనే గృహ నిర్మాణాలను ఆపివేయాల్సి వచ్చిందని, అనేక మంది అప్పుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని వివరించారు. ఈ విధాన నిర్ణయాల ఫలితంగా గృహ నిర్మాణ రంగం తీవ్ర మందగమనానికి గురై రాష్ట్రంలో పేదల గృహ కలలు సంవత్సరాల పాటు నెరవేరని పరిస్థితి ఏర్పడిందని మంత్రి పేర్కొన్నారు.

**ఐదేళ్లలో పూర్తి చేసినవి 6.70 లక్షల ఇళ్లు మాత్రమే...**

గత ప్రభుత్వం గృహ నిర్మాణ కార్యక్రమాల కింద మొత్తం 10.54 లక్షల గృహాలను పునఃమంజూరు చేసినట్లు ప్రకటించినప్పటికీ వాటిలో కేవలం 6,70,636 గృహాలను మాత్రమే పూర్తి చేయగలిగిందన్నారు. మిగిలిన సుమారు 4 లక్షల గృహాలు వివిధ దశల్లో నిలిచిపోయి లక్షలాది పేద కుటుంబాల గృహ కలలు అసంపూర్తిగా మిగిలిపోయాయన్నారు.

నిర్మాణ వ్యయాల పెరుగుదల, లబ్ధిదారుల ఆర్థిక సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని అవసరమైన అదనపు ఆర్థిక సహాయాన్ని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని మంత్రి పేర్కొన్నారు. ఫలితంగా పునాదుల దశ, స్లాబ్ దశ, ఇటుక పనులు, ఫినిషింగ్ పనులు వంటి వివిధ నిర్మాణ దశల్లో వేలాది గృహాలు నిలిచిపోయాయని తెలిపారు. ఈ పరిస్థితి కారణంగా లక్షలాది పేద కుటుంబాలు పూర్తి కాని ఇళ్లతో, ఆర్థిక ఇబ్బందులతో, అనిశ్చిత పరిస్థితుల్లో జీవించాల్సి వచ్చిందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఇతర బలహీన వర్గాలకు చెందిన లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారని మంత్రి వివరించారు.

**కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వేగవంతమైన చర్యలు...**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గృహ నిర్మాణ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వివిధ దశల్లో నిలిచిపోయిన గృహాలన్నింటినీ పూర్తి చేసేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. పేదల గృహ కలలను సాకారం చేయడమే లక్ష్యంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై ప్రత్యేక సమీక్షలు నిర్వహించి నిర్మాణాలను వేగవంతం చేసే చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో గతంలో నిలిచిపోయిన గృహాల పూర్తి కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టగా కేవలం రెండేళ్ల వ్యవధిలోనే 4.50 లక్షలకు పైగా గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించడం జరిగిందన్నారు. అదేవిధంగా మరో 4 లక్షలకు పైగా గృహాలు ప్రస్తుతం వివిధ నిర్మాణ దశల్లో వేగంగా కొనసాగుతున్నాయన్నారు. నిర్మాణ వ్యయాల పెరుగుదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయాన్ని అందించగా లక్షలాది మంది లబ్ధిదారులు ఆ సహాయం ద్వారా తమ గృహాలను పూర్తి చేసుకునే అవకాశం పొందారన్నారు. గత ఐదేళ్లలో నిలిచిపోయిన గృహ నిర్మాణ కార్యక్రమాలకు తిరిగి జీవం పోసి రెండేళ్లలోనే లక్షలాది కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయగలిగిన ఈ పురోగతి గృహ నిర్మాణ రంగంలో ఒక విశేష విజయంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు.

**అదనపు ఆర్థిక సహాయంతో వేగవంతమైన నిర్మాణం...**

నిర్మాణ సామగ్రి ధరలు గణనీయంగా పెరగడం, పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటం వల్ల అనేక మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తి చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రత్యేక ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని అమలు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన లబ్ధిదారులకు అదనంగా రూ. 50,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన గృహాలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పనులు కొనసాగించలేకపోతున్న కుటుంబాలు, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న గృహాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక మద్దతు కల్పించామని తెలిపారు. ఈ అదనపు సహాయం వల్ల వేలాది పేద కుటుంబాలు తమ గృహ నిర్మాణాలను తిరిగి ప్రారంభించి పూర్తి చేసుకునే అవకాశం పొందాయని గతంలో నిలిచిపోయిన అనేక గృహాలు వేగంగా పూర్తి కావడానికి ఇది కీలకంగా దోహదపడిందని మంత్రి పేర్కొన్నారు.

**ఇళ్ల స్థలాల వినియోగంపై సమగ్ర సమీక్ష...**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల ఇళ్ల స్థలాలను పేద కుటుంబాలకు పంపిణీ చేసినప్పటికీ వాటిలో కేవలం 6 లక్షల స్థలాల్లో మాత్రమే గృహ నిర్మాణాలు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. మిగిలిన సుమారు 14 లక్షల గృహ స్థలాలు ఇప్పటికీ ఖాళీగానే ఉండటం ఆందోళనకర విషయమని పేర్కొన్నారు. ఇళ్ల స్థలం పంపిణీ చేయడం మాత్రమే కాకుండా ఆ స్థలంలో లబ్ధిదారుడు నివాసయోగ్యమైన ఇంటిని నిర్మించుకుని స్థిరపడేలా చూడడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు.

ఈ నేపథ్యంలో ఖాళీగా ఉన్న గృహ స్థలాల వాస్తవ పరిస్థితి, నిర్మాణాలు జరగకపోవడానికి గల కారణాలు, లబ్ధిదారుల అవసరాలు, ఆయా ప్రాంతాల భౌగోళిక మరియు సామాజిక పరిస్థితులపై ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేపట్టిందని తెలిపారు. గృహ స్థలాలు పంపిణీ చేసినప్పటికీ వివిధ కారణాలతో నిర్మాణాలు జరగని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పేద కుటుంబాలకు వాస్తవ ప్రయోజనం చేకూరేలా తగిన విధానపరమైన నిర్ణయాలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

**పీఎంఏవై 2.0 కింద రాష్ట్రానికి భారీ అవకాశాలు...**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి గణనీయమైన స్థాయిలో గృహాల మంజూరు లభించిందని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 87,000 గృహాలు మంజూరు కాగా వాటిలో ఇప్పటికే 10,000 నుంచి 12,000 గృహాలు పూర్తయ్యాయన్నారు. మిగిలిన అన్ని గృహాలు వివిధ నిర్మాణ దశల్లో వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో గృహ అవసరాలను గుర్తించేందుకు నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు విశేష స్పందన లభించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10.40 లక్షల దరఖాస్తులు అందగా వాటి పరిశీలన అనంతరం సుమారు 9 లక్షల మంది అర్హులుగా గుర్తించబడ్డారని తెలిపారు. ఈ అర్హుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపించడంతో పాటు 9 లక్షల గృహ యూనిట్ల మంజూరు కోసం ప్రతిపాదనలు సమర్పించినట్లు వెల్లడించారు. త్వరలోనే ్రాహీఞ్ 2.0 కింద రాష్ట్రానికి మరింత భారీ సంఖ్యలో గృహాల మంజూరు లభించే అవకాశాలు ఉన్నాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**పట్టణ పేదలకు వడ్డీలేని రుణాలు...**

పట్టణ ప్రాంతాల్లో పేద మరియు మధ్యతరగతి కుటుంబాల గృహ నిర్మాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వినూత్నమైన ఆర్థిక సహాయ విధానాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ క్రమంలో పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణానికి యూనిట్ వ్యయాన్ని రూ. 2.50 లక్షలుగా కొనసాగించడంతో పాటు లబ్ధిదారులకు రూ. 3 లక్షల వరకు అదనపు వడ్డీలేని రుణ సౌకర్యం కల్పించే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ రుణాలపై పడే వడ్డీ భారాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించనుందని వెల్లడించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో సొంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.

**అర్హులందరికీ సొంతింటి కల సాకారమే ప్రభుత్వ సంకల్పం...**

గృహ నిర్మాణ రంగంలో రెండేళ్లలో సాధించిన పురోగతిని మరింత వేగవంతం చేస్తూ 2026-27 సంవత్సరానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 4 లక్షల పెండింగ్ గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యతగా ఉంటుందని తెలిపారు. అలాగే పీఎంఏవై 2.0 కింద రాష్ట్రానికి అదనంగా 9 లక్షల గ్రామీణ గృహాల మంజూరు పొందేందుకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కొనసాగిస్తున్నామని వెల్లడించారు. గతంలో పంపిణీ చేసినప్పటికీ ఇప్పటికీ ఖాళీగా ఉన్న లక్షలాది గృహ స్థలాల వినియోగంపై సమగ్ర సమీక్ష చేపట్టి లబ్ధిదారులకు వాస్తవ ప్రయోజనం చేకూరేలా అవసరమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు.

పేదల గృహ కలలను సాకారం చేయడం కేవలం సంక్షేమ కార్యక్రమం మాత్రమే కాదని అది సామాజిక న్యాయం, ఆర్థిక భద్రత, గౌరవప్రదమైన జీవనానికి పునాది అని పేర్కొన్న మంత్రి, రాష్ట్రంలో అర్హత గల ఏఒక్క కుటుంబం కూడా గృహం లేకుండా ఉండకూడదు అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి అర్హ పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం సంపూర్ణ నిబద్ధతతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, సంచాలకులు అరుణ్ బాబు తదితరులు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# సుస్థిర పాలనతోనే అభివృద్ధి

- జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత వెల్లడి
- రాబోయే ఎన్నికల్లోనూ ప్రజలు కూటమికే మద్దతివ్వాలి
- వెన్నుపోటుకు జగన్... అభివృద్ధికి కూటమి.. కేరాఫ్ అడ్రెస్
- రెండేళ్లలో రాష్ట్రంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి
- సూపర్ సిక్స్ పథకాలను విజయవంతం చేశాం
- కూటమి కార్యకర్తలు గర్వపడేలా చంద్రన్న పాలన
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం
- 'సర్'తో దొంగ ఓట్లకు అడ్డుకట్ట
- ఐదేళ్లలో పులివెందుల, కడపలో జగన్ చేసిందేమీ లేదు
- సీఎం చంద్రబాబు హయాంలోనే రాయలసీమ అభివృద్ధి
- కడప అభివృద్ధిపై జగన్ చర్చకు రావాలి: మంత్రి సవాల్
- కడపలో ఘనంగా కూటమి '2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం'
- భారీగా తరలొచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు

కడప (చైతన్య రథం): అభివృద్ధికి కేరాఫ్ అడ్రాస్ కూటమి ప్రభుత్వమైతే... వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రాస్ జగన్, వైసీపీ అని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో కార్యకర్తలు కాలరెగేసేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో విధ్వంస రచన జరిగిందన్నారు. కనీసం పులివెందుల సహా కడపలోనూ జగన్ చేసిందేమీ లేదని, తమ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు.

ఎవరు అభివృద్ధి చేశారో చర్చకు రావాలని జగన్ కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్ విసిరారు. నగరంలోని బిల్డప్ సర్కిల్ వద్ద ఉన్న పుత్తా ఎస్టేట్ లో గురువారం నిర్వహించిన కుటమి ప్రభుత్వ రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోడి సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం, రాష్ట్రంలో రహదారుల నిర్మాణం చేపడుతూ సంక్షేమాన్ని సైతం అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం, దీపం-2, స్త్రీ శక్తి పథకం, ఉచిత ఇసుక, అన్న క్యాంటీన్లు ఏర్పాటు, పెన్షన్ల పెంపు ఇలా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.



సుస్థిర పాలనతోనే అభివృద్ధి

సుస్థిర పాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి సవిత తెలిపారు. గుజరాత్ వరుసగా బీజేపీ ప్రభుత్వాలు రావడంతోనే ఆ రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని, దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. కేంద్రంలోనూ ప్రధాని నరేంద్రమోడి నేతృత్వంలో వరుస విజయాలు సాధించడంతోనే దేశంలో అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ఏపీలోనూ సుస్థిర పాలన ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇందుకు ప్రజలంతా కూటమి ప్రభుత్వం వెంటే నిలవాలని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లో మరోసారి సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి ఉంటే, నేడు దేశంలోనే ఏపీ నెంబర్ వన్ గా నిలిచి ఉండేదన్నారు. దురదృష్టవశాత్తు జగన్ అధికారంలోకి రావడంతో, రాష్ట్రంలో విధ్వంస పాలన సాగిందన్నారు. దీనివల్ల రాష్ట్రం అన్ని విధాలా వెనుకబడిపోయిందని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు.

### వెన్నుపోటుకు జగన్... అభివృద్ధికి కూటమి కేరాఫ్ అడ్రెస్

ఒక్క ఛాన్సంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అన్ని వర్గాలకు వెన్నుపోటు పొడిచారని ఇన్చార్జి మంత్రి సవిత మండిపడ్డారు. అమ్మఒడి పథకంలో పిల్లందరికీ రూ.15 వేలు ఇస్తామని చెప్పి, ఒకరితోనే సరిపెట్టారన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలంటూ ఆ వర్గాలకు తీరని అన్యాయం చేశారన్నారు. వెన్నుపోటుకు జగన్ కేరాఫ్ అడ్రాస్ మిగిలిపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి కేరాఫ్ అడ్రాస్ గా నిలిచిందన్నారు. రాయలసీమకు నీళ్లిచ్చి, డ్రిప్ ఇరిగేషన్ ను ప్రోత్సహించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనని అన్నారు.

### కడప అభివృద్ధిపై చర్చకు రా... జగన్

రాయలసీమ బిడ్డనంటూ ఈ ప్రాంతానికి జగన్ తీవ్ర ద్రోహం చేశారని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మండిపడ్డారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో పులివెందులలోనూ, కడపలోనూ జగన్ చేసిసందేమీ లేదన్నారు. పులివెందులలో ఎంజేపీ గురుకుల పాఠశాలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.9 కోట్లు మంజూరు చేసి, అభివృద్ధి చేస్తోందన్నారు. త్వరలోనే ఈ గురుకుల పాఠశాలను ప్రారంభించనున్నామన్నారు. మైదుకూరులో ఎంజేపీ గురుకుల పాఠశాలను అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఈ గురుకుల పాఠశాలను కళాశాలగా అప్ గ్రేడ్ కూడా చేశామని, ఈ విద్యా సంవత్సరం నుంచే ఇంటర్ తరగతులు ప్రారంభించనున్నామని తెలిపారు. జగన్ మాదిరిగా మూడు పర్యాయాలు కొబ్బరి కాయలు కొట్టడంతోనే సరిపెట్టకుండా, జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్, సోలార్ ఎనర్జీ హబ్, పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేస్తున్నామన్నామని తెలిపారు. రాయలసీమలో నీటిపారుదల ప్రాజెక్టులకు అధిక నిధులు వెచ్చిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధిని, సంక్షేమాన్ని చేపట్టిందన్నారు. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో అత్యధిక శాతం ఏపీకే తరలొస్తున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచామన్నారు. ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నామని, ఆరోజు ఆదివారమైతే ముందురోజే పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. కూటమి పార్టీ కార్యకర్తలు గర్వ పడేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన కూటమి నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నసర్ కార్యక్రమంలోనూ చురుగ్గా పాల్గొన్నాలన్నారు. వైసీపీ వేసే దొంగ ఓట్లను అడ్డుకోడానికి సర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు. అనంతరం పలు డ్వాక్రా సంఘాలకు లింకేజీ రుణాలను జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పీ సచికేత్ విశ్వనాథ్, జేసీ నిధి మీనా,సబ్ కలెక్టర్ భావన, ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, వరదరాజుల రెడ్డి, పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, మాధవీరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీ రాం గోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, డీసీసీబీ చైర్మన్ సూర్యానారాయణరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు ముక్తియార్, రాంప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షులు భూపేష్ సుబ్బిరామిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, టీడీపీ జోనల్ ఇన్చార్జి శ్రీనివాసుల రెడ్డి, నియోజక వర్గ ఇన్చార్జి జగన్ మోహన్ రెడ్డి, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# డీప్ టెక్ స్టార్టప్‌ల కోసం ఏపీలో తొలి క్వాంటం ఇంక్యుబేటర్

## నేడు మేధా టవర్స్‌లో ఇంక్యుబేటర్ ప్రారంభించనున్న చండీగఢ్ యూనివర్సిటీ



అమరావతి (చైతన్య రథం): ఏపీని అంతర్జాతీయ స్థాయి క్వాంటం డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా మరో కీలకమైన ముందడుగు పడింది. డీప్ టెక్ స్టార్టప్‌లకు సహకారం అందించేలా మొట్టమొదటి క్వాంటం ఇంక్యుబేటర్ ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభం కానుంది. చండీగఢ్ యూనివర్సిటీ తొలి క్వాంటం ఇంక్యుబేటర్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ నెల 19న గన్నవరంలోని మేధా టవర్స్‌లో ఇంక్యుబేటర్‌ను ప్రారంభించనున్నారు. ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, అమరావతి క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఆర్టీఐహెచ్ సీఈఓ ధాత్రీ రెడ్డి, చండీగఢ్ యూనివర్సిటీ ప్రతినిధులు ఈ ఇంక్యుబేటర్‌ను ప్రారంభించనున్నారు. క్వాంటం టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్‌డ్ సెమీకండక్టర్లు, రోబోటిక్స్, స్పేస్ టెక్నాలజీ లాంటి ఇతర కీలకమైన సాంకేతికతలపై పనిచేసే స్టార్టప్‌లకు ప్రధాన వేదికగా క్వాంటం ఇంక్యుబేటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. డీప్ టెక్ స్టార్టప్ సంస్థలు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు, ఆవిష్కరణలు చేసేందుకు వీలుగా ఈ ఎకోసిస్టమ్ పనిచేయనుంది. మెంటార్షిప్, పరిశోధనా సహకారం, ఇన్వెస్టర్ నెట్‌వర్క్, ఇంక్యుబేషన్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలు, పరిశ్రమలకు సంబంధించిన తదితర అంశాల్లో ఒక ఎకోసిస్టమ్ తయారయ్యేందుకు వీలుగా స్టార్టప్‌లకు ఈ క్వాంటం ఇంక్యుబేటర్ సహకారాన్ని అందించనుంది. డీప్ టెక్ స్టార్టప్‌లకు అవసరమైన మార్కెట్ లింకేజ్ కూడా కల్పించేలా ఈ కేంద్రం పని చేయనుంది. తాత్కాలికంగా గన్నవరంలోని మేధా టవర్స్ నుంచి ఈ క్వాంటం ఇంక్యుబేటర్ పనిచేయనుంది. డీప్ టెక్ ఆవిష్కరణలతో పాటు పెట్టుబడులు, ఎక్కువ వేతన శ్రేణి ఉద్యోగాల కల్పన క్వాంటం ఇంక్యుబేటర్ ద్వారా సాకారం కానున్నాయి.

# పొగాకు రైతు ప్రయోజనాలే లక్ష్యం

## మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మంత్రులు అచ్చెన్నాయుడు, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఉగ్ర నరసింహారెడ్డి, బి.ఎన్. విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రకాశం జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలగకుండా కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు.



పొగాకు బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే వేలం వేదికల ద్వారానే కొనుగోళ్లు జరగాలని, అనధికార లావాదేవీలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు పండించిన పంటకు సరైన విలువ దక్కేలా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందని చెప్పారు. ఉత్పత్తి పెరిగిందనే కారణంతో రైతులకు నష్టం కలిగించే నిర్ణయాలను అనుమతించబోమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన పొగాకును తిరస్కరించడం వల్ల రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి పరిస్థితులు లేకుండా కనీస మద్దతు ధరగా రూ.200 తగ్గకుండా కంపెనీలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు చెప్పారు. గత ఏడాది మార్కెట్‌లో లభించిన ప్రోత్సాహకర ధరల కారణంగా ఈసారి సాగు విస్తీర్ణం పెరిగిందని, సిగిరెట్ వంటి వాటిపై ట్యాక్సులు పెరిగాయనే కారణాలు చెప్పి పొగాకును తిరస్కరించరాదని మంత్రి స్పష్టం చేశారు. పండించిన పంటకు మార్కెట్ కల్పించే బాధ్యతను సంబంధిత సంస్థలు నిర్వర్తించాల్సిందేనని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి, డిమాండ్, కొనుగోలు సామర్థ్యం వంటి అంశాలను ముందుగానే సమీక్షించి పంట ప్రణాళిక రూపొందించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. రైతులు, పొగాకు కంపెనీలు, బోర్డు అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని, రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# ప్రజా విశ్వాసం సాధించిన కూటమి

- **రాష్ట్రాభివృద్ధిలో కృష్ణా కీలక భూమిక**
- **సంక్షేమం, ఉపాధి, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట**
- **సేద్యంనుంచి పరిశ్రమల వరకు పురోగతి**
- **స్పష్టం చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్**

అమరావతి/మచిలీపట్నం (చైతన్య రథం): రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందని కార్మిక శాఖ, కృష్ణా జిల్లా ఇంచార్జి మంత్రి, వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం మచిలిపట్నంలోని సుల్తానగరంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన సందర్భంగా నిర్వహించిన రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి మరియు సంక్షేమం" జిల్లా స్థాయి కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత జిల్లా తెదేపా కార్యాలయం నుండి ఫంక్షన్ హాల్ వరకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. మంత్రి సుభాష్ బులెట్ నడుపుతూ కూటమి నాయకులకు ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుండగా, కృష్ణా జిల్లా అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. సంక్షేమం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధి, వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని ఆయన అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, మంత్రి నారా లోకేష్ సహకారంతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమాన ప్రాధాన్యంతో అమలు చేస్తున్నామని తెలిపారు. కృష్ణా జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.



వ్యవసాయ రంగంలో అన్నదాత సుఖీభవ

పీఎం కిసాన్ పథకం కింద 1.33 లక్షల రైతు కుటుంబాలకు రూ.252.94 కోట్ల పెట్టుబడి సాయం అందించామని తెలిపారు. రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా 29 కిసాన్ డ్రోన్లను సబ్సిడీపై పంపిణీ చేశామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు ఉద్యానవన రంగంలో వేలాది మంది రైతులకు సబ్సిడీలు అందించామని, పామాయిల్ రైతుల పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లించామని పేర్కొన్నారు. పశుసంవర్ధక రంగంలో ఇంటి వద్దకే పశువైద్య సేవలు అందిస్తున్నామని, పశుగ్రాసం, పశుదాణాపై సబ్సిడీలు అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వేట నిషేధ కాలంలో 13 వేలకుపైగా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించామని చెప్పారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. పరిశ్రమల రంగంలో గత రెండు సంవత్సరాల్లో 8,826 ఎంఎస్ఎంఈ యూనిట్లు స్థాపించబడి దాదాపు 30 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.

విద్యారంగంలో మెగా డీఎస్సీ ద్వారా 1,203 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, తల్లికి వందనం పథకం ద్వారా 1.98 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కల్పించామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆరోగ్య రంగంలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ ముందస్తు గుర్తింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రతి నెల 2.30 లక్షల మందికి ప్రయోజనం అందుతోందన్నారు. మహిళా సాధికారత కోసం డ్వాక్రా, స్త్రీనిధి ద్వారా వేల కోట్ల రూపాయల రుణాలు అందిస్తున్నామని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా 1.27 లక్షలకుపైగా భూ హక్కు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు.

కార్మికుల సంక్షేమం కోసం నిలిచిపోయిన పథకాలను పునరుద్ధరించామని, 4.83 లక్షల మంది అసంఘటిత కార్మికులను ఈ-శ్రమ్‌లో నమోదు చేశామని చెప్పారు. కార్మికుల సామాజిక భద్రతకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందన్నారు. మచిలీపట్నం పోర్టు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనుందని, పోర్టు మరియు ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టులు పూర్తయితే వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కృష్ణా జిల్లాను పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కల్పనలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, జిల్లా శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతుకు జగన్ ద్రోహం!

- **హామీలు అమలు చేయకుండా ఆ రంగాన్ని నష్టాల్లోకి నెట్టాడు**
- **ఫీడ్, సీడ్ ధరలు భారీగా పెరిగినప్పుడు జగన్‌ది మౌనం**
- **ఇప్పుడు కుల రాజకీయాలతో వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం**
- **ఆక్వా జోన్, నాన్-జోన్ ముసుగులో సబ్సిడీల కోత వైసీపీ ఘనతే**
- **ఆక్వా రైతుకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే**
- **ప్రోత్సాహకాలు అందిస్తోందన్న ప్రభుత్వ సలహాదారు షరీఫ్**



మంగళగిరి (చైతన్య రథం): గత ఐదేళ్లు ఆక్వాను దోచి, రైతులను మోసం చేసిన జగన్... ఇప్పుడు తన వైఫల్యాలకు కుల రాజకీయాల ముసుగువేసి మాట్లాడడం సిగ్గుచేటని ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. గురువారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్ఛాపురం నుంచి తడ వరకు సుమారు 900 కిలోమీటర్ల విస్తీర్ణంలో సముద్ర తీరం ఉండటం గొప్ప వరమని ఆయన పేర్కొన్నారు. ఈ విస్తారమైన తీర ప్రాంతం కారణంగా ఆక్వా రంగ అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గతంలో ధాన్యాగారాలుగా పేరుగాంచిన కోస్తా ప్రాంతాలను ఆక్వా రంగంలో ముందుకు తీసుకువచ్చి, రైతులు చేపలు, రొయ్యల సాగు ద్వారా అధిక ఆదాయం పొందేలా చేయాలని కలలు కన్న నాయకుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకరని అన్నారు. 1995లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వరకు ఆక్వా రంగ అభివృద్ధికి నిరంతర ప్రోత్సాహం అందిస్తూ రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

అధికారం కోల్పోయిన తర్వాత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి అంశాన్నీ రాజకీయ కోణంలో చూస్తూ, ఆక్వా రంగానికి సంబంధించిన సీడ్, ఫీడ్, ప్రాసెసింగ్ యూనిట్లకు కూడా కులరంగు పులుముతున్నారని షరీఫ్ విమర్శించారు. ముడి సరుకుల కొరత, అంతర్జాతీయ పరిస్థితులు, పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం వంటి కారణాల వల్ల ఫీడ్ ధరలు పెరుగుతున్నప్పటికీ, వాటిని పక్కనబెట్టి కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.

జగన్ పాలనలో ఆక్వా రంగానికి ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపించారు. 2019 నుంచి 2024 మధ్యకాలంలో ఆక్వా ఫీడ్ ధరలు భారీగా పెరిగాయని, కిలోకు రూ.90.40 ఉన్న ఫీడ్ ధర రూ.110కు పైగా చేరిందని చెప్పారు. టన్నుకు సుమారు రూ.20,200 వరకు అదనపు భారం రైతులపై పడిందన్నారు. అనంతరం ధరలు తగ్గించినట్లు ప్రచారం చేసినప్పటికీ, అది కేవలం కాగితాలకే పరిమితమైందని, రైతులు మాత్రం అధిక ధరలకే కొనుగోలు చేయాల్సి వచ్చిందని విమర్శించారు.

జే-ట్యాక్స్ పేరుతో ఫీడ్, సీడ్ కంపెనీలపై ఒత్తిళ్లు తెచ్చి వేల కోట్ల రూపాయలు వసూలు చేశారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో సీడ్, ఫీడ్, ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి సుమారు రూ.5,000 కోట్ల వరకు అక్రమ వసూళ్లు జరిగాయని పేర్కొన్నారు. ఆ భారాన్ని చివరికి ఆక్వా రైతులపైనే మోపారని అన్నారు.

పాదయాత్ర సమయంలో యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తామని జగన్ హామీ ఇచ్చినా, దాన్ని పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ఆక్వా జోన్, నాన్-జోన్ అనే పేర్లతో రైతులను విభజించి, 10 ఎకరాలకుపైగా సాగు చేసే రైతులకు విద్యుత్ సబ్సిడీ తొలగించారని అన్నారు. ఫలితంగా కేవలం 30 శాతం మందికే ప్రయోజనం చేకూరగా, మిగతా 70 శాతం మంది రైతులు నష్టపోయారని చెప్పారు.

వైసీపీ హయాంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం, తరచూ విద్యుత్ కోతలు విధించడం వల్ల రైతులు డీజిల్ జనరేటర్లపై ఆధారపడాల్సి వచ్చిందని తెలిపారు. దీంతో ఎకరానికి సుమారు రూ.70 వేల వరకు అదనపు వ్యయం భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యుత్ సబ్సిడీ బకాయిలుగా డిస్కంలకు సుమారు రూ.1,800 కోట్ల వరకు చెల్లింపులు చేయకుండా వదిలేశారని కూడా ఆరోపించారు.

ఆక్వా రైతులకు రొయ్యల ధరల విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందనన్నారు. కిలోకు రూ.240 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, రైతుల నుంచి కేవలం రూ.210కే కొనుగోలు జరిగిందని తెలిపారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఆక్వా ఉత్పత్తులపై ఉన్న 25 పైసల సెస్‌ను రూపాయికి పెంచి రైతులపై అదనపు భారం మోపారని విమర్శించారు. నీటి వినియోగ ఛార్జీలను కూడా భారీగా పెంచి ఆక్వా రైతుల ఖర్చులను అధికం చేశారని అన్నారు.

అమెరికా విధించిన దిగుమతి సుంకాల వల్ల రొయ్యల ఎగుమతులు ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించిందని షరీఫ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి, ప్రధానమంత్రి జోక్యంతో ఎగుమతులు కొనసాగేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. దీంతో రొయ్యలకు గిట్టుబాటు ధర లభించేలా చేసి రైతులను ఆదుకున్నామని వివరించారు.

ప్రస్తుతం ముడి సరుకుల ధరలు పెరిగినా, ఆ ప్రభావం రైతులపై తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఆక్వా జోన్, నాన్-జోన్ అనే తేడాలు లేకుండా నమోదైన ప్రతి ఆక్వా రైతుకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం కొందరికే ఈ సౌకర్యం కల్పిస్తే, కూటమి ప్రభుత్వం 100 శాతం అర్హులైన రైతులందరికీ వర్తింపజేస్తోందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పెంచిన మార్కెట్ సెస్‌ను కూటమి ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసిందని వెల్లడించారు. గతంలో విద్యుత్ సబ్సిడీ రూపంలో సుమారు రూ.800 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.1,200 కోట్లు వెచ్చిస్తూ రైతులకు అదనపు మద్దతు అందిస్తోందని తెలిపారు.

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద బాపట్ల జిల్లా నిజాంపట్నంలో రూ.88.08 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ పార్క్ ద్వారా ఆక్వా రంగానికి ఆధునిక సదుపాయాలు లభించడంతో పాటు ఉత్పాదకత, నాణ్యత, ఎగుమతులు మరింత పెరుగుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆక్వా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆక్వా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కుల రాజకీయాల కోణంలో చూడటం దురదృష్టకరమన్నారు. రైతులు వాస్తవాలను గమనించాలని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. ఆక్వా రంగాన్ని కాపాడేందుకు, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, ఆ ప్రయత్నాలకు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యతోనే బీసీల అభ్యున్నతి

- బీసీ సంక్షేమ మంత్రి సవిత ఉద్ఘాటన
- బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం
- ఎంజేపీ గురుకులాల సీట్లకు తీవ్ర పోటీ
- 6 ఎంజేపీలు జూనియర్ కళాశాలగా ఉన్నతి
- బీసీ విద్యార్థినుల విద్యకు కూటమి ప్రభుత్వం భరోసా
- జూనియర్ కళాశాలగా ఒనిపెంట ఎంజేపీ గురుకుల పాఠశాల
- ప్రారంభించిన మంత్రి సవిత, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్
- విద్యార్థినులకు స్పోర్ట్స్ ట్రాక్ షూట్లు పంపిణీ



మైదుకూరు/కడప (చైతన్య రథం): విద్యతోనే వెనుకబడిన వర్గాల అభ్యున్నతి సాధ్యమని, సమాజంలో బీసీ బాలికలకు నాణ్యమైన విద్య అందించాలన్న పూలే దంపతుల సంకల్పానికి ఎంజేపీ గురుకుల కళాశాల నిదర్శనమని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మైదుకూరు నియోజకవర్గంలోని ఒనిపెంటలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో జూనియర్ కళాశాల (బాలికలు)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌తో కలిసి జిల్లా ఇంచార్జి మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే ఆశయాలను నేటి ప్రభుత్వం కార్యరూపంలోకి తీసుకువస్తోందన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల బాలికలకు నాణ్యమైన విద్య అందించాలన్న పూలే దంపతుల సంకల్పానికి ఈ గురుకుల కళాశాల నిదర్శనమన్నారు. ఒనిపెంటలోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకులంలో జరిగింది ఒక విద్యాసంస్థ ప్రారంభం మాత్రమే కాదని, పేద, వెనుకబడిన వర్గాల బాలికల బంగారు భవిష్యత్తుకు వేసిన బలమైన పునాదని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన ప్రతి విద్యార్థిని పెద్ద కలలు కనాలి, కలెక్టర్, డాక్టర్, ఇంజనీర్, శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అందుకు అవసరమైన విద్యా వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా డిజిటల్ తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ప్రయోగశాలలు, లైబ్రరీలు, క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని పేర్కొన్న మంత్రి, జేఈఈ, నీట్, క్లాట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని, అందుకే ఎంజేపీ స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ ట్రాక్ ఇస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే స్పోర్ట్స్ కిట్లు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో చదివే తమ బిడ్డల పట్ల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలను నిర్మించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీసీ బాలికల కోసం ప్రత్యేక గురుకుల జూనియర్ కళాశాల ఏర్పాటు కావడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల బాలికలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి సవిత చేతుల మీదుగా విద్యార్థినులకు స్పోర్ట్స్ ట్రాక్ షూట్, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ సెక్రటరీ మాధవీలత, ప్రిన్సిపాల్ నిర్మల, ఆర్డీవో చంద్రమోహన్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలను కించపరచడమే వైసీపీ ఏజెండా

- జగన్ డైరెక్షన్‌లో 'గొడ్డలిదే గెలుపు' సినిమా స్క్రిప్ట్
- 2029లో ఎన్నికల విజయం కోసం జగన్ కుట్రలు
- మద్యం ముడుపుల సొమ్ములే వైసీపీ రాజకీయ పెట్టుబడి
- బూటకపు ప్రచారాలు.. ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నమే
- హోంమంత్రిపై గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు దుర్మార్గం
- సామాజిక సంక్షేమ మండలి ఛైర్మన్ పోతుల బాలకోటయ్య



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అడ్డుకోవడమే ధ్యేయంగా వైసీపీ ప్రమాదకరమైన "రాజకీయ రహస్య ఎజెండా"ను అమలు చేస్తోందని ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్మన్ పోతుల బాలకోటయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా బహుజన కులాలను తప్పుదోవ పట్టించేందుకు వైసీపీ ఆడుతున్న డ్రామాలను ఎండగట్టారు. "రాష్ట్రంలో ప్రస్తుతం హిడెన్ ఎజెండా నడుస్తోంది. 2019నుంచి 2024 వరకు మనం చూసిన గొడ్డలి పోటు, కోడికత్తి అరాచక పరిపాలనను మళ్లీ తెచ్చేందుకు, 2029లో ఆ గొడ్డలి పార్టీని ఎలాగైనా గెలిపించాలని ఒక సినిమా స్క్రిప్ట్ రెడీ చేశారు. ఈ చిత్రానికి వైసీపీ సౌజన్యమైతే.. నిర్మాత-దర్శకుడు సాక్షాత్తు మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి. గత ప్రభుత్వంలో మద్యం ముడుపుల ద్వారా అట్టపెట్టెల్లో దాచుకున్న నోట్ల కట్టలే ఈ సినిమాకు పెట్టుబడి. దీనికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు సజ్జల రామకృష్ణ రెడ్డి, అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్‌లు అందిస్తున్నారు. రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చు పెట్టి అశాంతి వాతావరణాన్ని సృష్టించడానికి నలుగురు ప్రధాన పాత్రధారులు రంగంలోకి దిగారని బాలకోటయ్య విమర్శించారు.

హర్షకుమార్ దళితులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. సస్పెండ్ అయిన ఐపీఎస్ సునీల్ కుమార్ ప్రస్తుత ఉపసభాపతి రఘురామకృష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో ముద్దాయిగా ఉన్నప్పటికీ వైసీపీ అజెండాను మోస్తున్నారు. రిటైర్డ్ ఐఏఎస్ విజయ్ కుమార్ గత ప్రభుత్వంలో వైసీపీ సీటు కోసం ఆశపడి పాదయాత్రలు చేసిన వ్యక్తి, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు. వీరంతా కలిసి జరగనిది జరిగినట్టు, జరిగింది జరగనట్టు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే పరిశ్రమలు వస్తున్నాయి, అభివృద్ధి జరుగుతోంది. కానీ ఈ విజయాలు ప్రజల్లోకి వెళ్లకుండా వీరు అడ్డుపడుతున్నారు. 2019-24 మధ్య కాలంలో ఐదేళ్లపాటు అట్టపెట్టెల్లో డబ్బులు పోగేసుకుని, చార్టర్డ్ ఫ్లైట్లలో తిరుగుతూ, క్లబ్బులు-పబ్బుల్లో జలసాలు చేసిన కొందరు నాయకులు, అధికారులు ఇప్పుడు ఆ దోపిడీ సొమ్మును కోల్పోయారు. మళ్లీ ఆ దోపిడీ భాగ్యం దక్కాలంటే 2029లో ఆ పార్టీని గెలిపించాలనే దురాశతోనే వీరంతా సమాజంలో అశాంతి రేపుతున్నారు.

ఒక దళిత మహిళ ఈ రాష్ట్రానికి హోమ్ మంత్రిగా ఉంటే చూసి ఓర్వలేక గుడివాడ అమర్నాథ్ అహంకారంతో మాట్లాడుతున్నారు. "ఎండలో నిలబడితే కేజీ మేకప్ కరిగిపోతుంది, ఆమె గతంలో ఏ ఉద్యోగం చేసిందో మాకు తెలుసు" అంటూ ఒక బాధ్యత గల హోమ్ మంత్రిని పబ్లిక్‌గా అవమానిస్తారా? అమర్నాథ్‌కు 1989 షెడ్యూల్డ్ కులాల, తెగల అత్యాచారాల నిరోధక చట్టం గురించి తెలుసా? ఒక దళిత మహిళను సమాజంలో ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తిని బహిరంగంగా కులం పేరుతో దూషించినా, అవమానించినా సెక్షన్ 3 కింద నేరం అవుతుంది. అమర్నాథ్‌పై ఎందుకు అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయకూడదో సమాధానం చెప్పాలి.

గత ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో ఎంతమంది మహిళలు అన్యాయమైపోయారు? ఎన్ని ఆత్మహత్యలు జరిగాయి? నాడు 'సిద్ధం' సభలు పెట్టి చొక్కాలు పైకెత్తండి, లుంగీలు పైకెత్తండి అని కార్యకర్తలను ఉసిగొల్పింది మీరే కదా! నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అని పదే పదే డైలాగులు చెప్పే జగన్ మీ మాజీ మంత్రి ఒక దళిత హోమ్ మంత్రిని అవమానిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? డోర్ డెలివరీ కేసులో, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్ష్యాధారాలతో దొరికిన మీ మాజీ ఎమ్మెల్సీ అనంతబాబుపై చర్యలు తీసుకోవడానికి మీ చేతులు రాలేదు. కానీ మా అనితమ్మను అవమానించిన అమర్నాథ్‌ను మాత్రం వెనకేసుకొస్తారా అని దుయ్యబట్టారు.

2029లో మేము అధికారంలోకి వస్తాం అని జగన్‌మోహన్ రెడ్డి బెదిరిస్తున్నారు. 2024కు ముందు కూడా ఇలాగే కదా బెదిరించావు? ప్రజలు బుద్ధి చెప్పినా నీ అహంకారం తగ్గలేదు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ చట్టప్రకారం, బాధ్యతాయుతంగా పరిపాలన సాగిస్తున్నారు. మీలాంటి తోడేళ్ళ మంద బెదిరింపులకు ఇక్కడెవరూ భయపడరు.

విజయవాడ కృష్ణలంకలో గాలే సాయికృష్ణ అదృశ్యం ఘటనపై ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయలేదు. సింగపూర్ పర్యటనలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి బాధ్యుడైన సీఐ నాగరాజును తక్షణమే సస్పెండ్ చేస్తూ సీనియర్ ఐపీఎస్ అధికారితో విచారణకు ఆదేశించారు. చనిపోయినట్లు ఆరోపణలు వస్తున్న సాయికృష్ణ కాపు సామాజిక వర్గం, ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఐ నాగరాజు కూడా కాపు సామాజిక వర్గమే అని గమనించాలి. అదే ఆ సీఐ గనుక కమ్మ సామాజిక వర్గానికి చెంది ఉంటే ఈ పాటికి అంబటి రాంబాబు, పేర్ని నాని ఎంత రాజకీయ మంట పెట్టేవారో ప్రజలు ఆలోచించాలి.

వైసీపీ ప్రభుత్వం నెలకు రూ. 250 చొప్పున పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు గుంజీలు తీస్తే కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి వాలంటీర్లు లేకుండా, సిబ్బందితోనే గౌరవప్రదంగా రూ. 4,000 పెన్షన్ ఇస్తోంది. కేవలం ఈ రెండేళ్లలోనే పెన్షన్ల కోసమే కూటమి ప్రభుత్వం అక్షరాలా రూ. 65,000 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మారుస్తూ దాదాపు రూ. 23 లక్షల కోట్ల ఎంఓయూలు కుదుర్చుకుని యువతకు ఉద్యోగ కల్పన చేస్తూనే మరోవైపు 'అన్న క్యాంటీన్లు', ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం' (రూ. 10,500 కోట్లు) అందిస్తూ ప్రభుత్వం దూసుకుపోతోంది. మెగా డీఎస్సీ ద్వారా మంత్రి నారా లోకేష్ 16 వేలకు పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తుంటే అందులోనూ వైసీపీ కుల రాజకీయం వెతుకుతోందని బాలకోటయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.

నర్సీపట్నంలో దళిత డాక్టర్ సుధాకర్‌ను చేతులు విరిచి నడిరోడ్డుపై హింసించి చంపినప్పుడు మీ నోళ్లు ఎందుకు పెగలలేదు? పోలీస్ స్టేషన్‌లో దళితుడికి శిరోముండనం చేసినప్పుడు మీ దళితాభిమానం ఏమైంది? రాజధాని కోసం 34 శాతం భూములిచ్చిన దళిత ఎస్సీ, ఎస్టీ రైతులను కౌలు ఇవ్వకుండా రోడ్డున పడేసి పాదయాత్రలు చేయిస్తే నాడు జగన్‌మోహన్ రెడ్డికి భజన చేసిన మీరు ఈ రోజు అంబేద్కర్ ఫోటోలు అడ్డం పెట్టుకుని మాట్లాడుతారా? ఒక దళిత హోమ్ మంత్రి అనిత వైసీపీ నేతలు ఏకవచనంతో పిలుస్తూ శీలహననం చేస్తుంటే కూటమి ప్రభుత్వం రెండేళ్లుగా భావప్రకటన స్వేచ్ఛను గౌరవించి భరిస్తోందని, కానీ ఈ కీచక పర్వాలను, తోడేళ్ళ మంద లాంటి కుట్రలను ఇకపై సాగనివ్వబోమని హెచ్చరించారు.

జగన్‌మోహన్ రెడ్డి! నీకు దళితుల గురించి మాట్లాడే అర్హత రావాలంటే మొదట హోమ్ మంత్రిని అవమానించిన అమర్నాథ్‌ను కంట్రోల్ చెయ్, దళిత డ్రైవర్‌ను చంపిన అనంతబాబు ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించు, ఆ తర్వాత దళితుల పేరు ఎత్తు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ అహర్నిశలు కష్టపడుతూ నాశనమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నారు. నాటి అరాచక అమరావతికి, నేటి ప్రగతి అమరావతికి; నాటి పోలవరం విధ్వంసానికి, నేటి నిర్మాణానికి; నాటి పారిశ్రామిక వేత్తల పారిపోకడలకు, నేటి పరిశ్రమల రాకకు ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారు.

జగన్‌మోహన్ రెడ్డి దళితుల, పేదల ఉసురు పోసుకున్నందుకే మీ ప్రభుత్వం పతనమైంది. డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ వజీరా, అబ్దుల్ సలామ్, అమర్నాథ్ గౌడ్ వంటి ఎందరో బాధితుల ఆత్మలు శపిస్తేనే మీ పార్టీ 11 సీట్లకు పడిపోయింది. అయినా మీకు బుద్ధి రాలేదు, మళ్లీ దళితుల జోలికి వస్తున్నారు. ఒక దళిత మహిళా హోమ్ మంత్రిని అవమానించిన గుడివాడ అమర్నాథ్‌పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ సెక్షన్ 3 కింద కేసు నమోదు చేసి 24 గంటల్లో అరెస్ట్ చేయాలి. లేకపోతే చట్టం తన పని తాను చేయలేదనే నింద ప్రభుత్వంపై పడుతుంది. ఇది దళిత సమాజం యొక్క ఆత్మగౌరవ సమస్య. వంగలపూడి అనిత పై జరిగిన కుల వివక్ష, అవమానకర వ్యాఖ్యలను ఎస్సీ, ఎస్టీ కమిషన్ సుమోటోగా స్వీకరించిందని, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ కూడా తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దళిత, బహుజన, బీసీ, మైనారిటీ సంఘాలు ఈ కుల హననాన్ని తీవ్రంగా ఖండించాలి, అమర్నాథ్‌ను చుట్టుముట్టాలని పిలుపునిచ్చారు. గుడివాడ అమర్నాథ్‌పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డీజీపీని, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్‌ను సోషల్ వెల్ఫేర్ బోర్డ్ తరఫున డిమాండ్ చేస్తున్నానని బాలకోటయ్య స్పష్టం చేశారు.

# విడాకుల కేసులో అత్తింటి దారుణాలపై ఫిర్యాదు

- మైనర్‌కు బలవంతపు పెళ్లి.. కట్నం కోసం భర్త వేధింపులు
- వైసీపీ నేతల భూఆక్రమణ.. న్యాయం చేయాలంటూ వినతి
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న నేతలు
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొలుసు, సవల, మల్లెల



మంగళగిరి (చైతన్య రథం): సత్యసాయి జిల్లా ముదిగుబ్బకు చెందిన సురేఖ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. హైదరాబాద్ ఎల్‌బీనగర్ కోర్టులో నడుస్తున్న విడాకుల కేసుకు సంబంధించి అత్తగారింటి వారు 2015, 2016 నాటి బ్యాంక్ డేట్లతో నకిలీ అద్దె ఒప్పంద పత్రాలు సృష్టించారు. తప్పుడు పత్రాల ద్వారా సుమారు రూ.3 కోట్లు క్లెయిమ్ చేస్తూ తప్పుడు కేసులు పెట్టారు. కేసులు వెనక్కి తీసుకోకపోతే చంపేస్తామని అర్ధరాత్రి ఫోన్లలో తీవ్రంగా బెదిరిస్తున్నారు. తమకు చెందాల్సిన నగదు, బంగారం (విలువ రూ.32,50,000) తిరిగి ఇచ్చేస్తామని తమ మామగారు అందరి ముందు ఒప్పుకుని నోటరీ పత్రం కూడా రాసిచ్చారు. కానీ ఆ డబ్బు, బంగారం ఇవ్వకపోగా కేసులు వెనక్కి తీసుకోకపోతే హతమారుస్తామని హెచ్చరిస్తున్నారు. తమకు ఇష్టం లేకపోయినా అత్తగారింట్లో బలవంతంగా అబార్షన్ చేయించారు. ఈ విషయమై పంచాయితీ పెట్టగా తమ తల్లిదండ్రులను తీవ్రంగా కొట్టారు. నల్లచెరువు పోలీసులు అవతలి పక్షానికే కొమ్ముకాస్తూ తమను ఇబ్బంది పెట్టారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ సవల దేవదత్, ఏపీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన జాగర్లమూడి పద్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ, తాను మైనర్‌గా ఉన్న సమయంలోనే (02-12-2009న) అదే గ్రామానికి చెందిన కోయ బ్రహ్మకృష్ణ అనే వ్యక్తి మాయమాటలతో, బెదిరింపులతో బలవంతంగా శ్రీశైలం తీసుకెళ్లాడు. అక్కడ బొమ్మినేని నాగేశ్వరరావు అనే వ్యక్తితో కుట్రపూరితంగా తనకు వివాహం జరిపించారు. పెళ్లయిన తర్వాత మూడేళ్లు భీమవరంలో, ఆ తర్వాత చిలకలూరిపేటలో కాపురం చేశారు. తమకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెళ్లయిన ఏడాది గడిచినప్పటి నుండి భర్త నాగేశ్వరరావు అసలు స్వరూపం బయటపడింది. భీమవరంలో ఉన్న తమ తల్లిగారి ఇల్లు అమ్మేసి ఆ డబ్బును కట్నంగా ఇవ్వాలంటూ ప్రతిరోజు మద్యం తాగి వచ్చి తనను దారుణంగా కొడుతూ మానసికంగా శారీరకంగా చిత్రహింసలకు గురిచేసేవాడు. ఈ వేధింపులు తట్టుకోలేక నెల రోజుల క్రితమే భీమవరంలోని తన తల్లి దగ్గరకు వచ్చేశారు. పెద్ద కుమార్తెను 10వ తరగతిలో చేర్పించేందుకు నివాసం వెతుక్కుంటూ ఈ నెల 10న చిలకలూరిపేటలోని పురుషోత్తంపట్నంలో తిరుగుతుండగా మధ్యాహ్నం 3:11 గంటలకు భర్త నాగేశ్వరరావు ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషిస్తూ తీవ్రంగా బెదిరించాడు. ఆ తర్వాత గంటకే మరోసారి ఫోన్ చేసి "నిన్ను చంపుతాననడంలో ఎలాంటి డౌటు లేదు" అంటూ ప్రాణాంతక హెచ్చరిక చేశాడు. గుంటూరులో నివసిస్తున్న భర్త సోదరుడు బొమ్మినేని రామమూర్తి, భీమవరం గ్రామానికి చెందిన కోయ బ్రహ్మకృష్ణలు భర్తతో చేతులు కలిపి ఈ చిత్రహింసలకు కారణమయ్యారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

అనంతపురం జిల్లా పామిడి మండలం అప్పాజీపేట గ్రామానికి చెందిన శివశంకర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ, సర్వే నెంబర్ 178-డిలో తమకు భూమి ఉందని, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీకి చెందిన స్థానిక నాయకులు జేసీబీ సహాయంతో 300 తాటి చెట్లను అక్రమంగా తొలగించి నేలమట్టం చేశారని తెలిపారు. అంతటితో ఆగకుండా ఆ భూమిని పూర్తిగా ఆక్రమించుకుని అందులో ప్రస్తుతం వరి నాట్లు వేసుకుని అనుభవిస్తున్నారు. ఈ విషయంపై అధికారులకు అనేక మార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన ఆదిలక్ష్మీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ, తమకు ఐదుగురు కుమార్తెలు ఉన్నారని, మూడో కుమార్తె మైనర్ బాలికను కొందరు వ్యక్తులు బయటకు తీసుకెళ్లి లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ ఘటనలో తాజ్, డేవిడ్ అనే వ్యక్తుల పాత్ర ఉందని వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. అలాగే తమ రెండో కుమార్తె మాదకద్రవ్యాల వ్యసనానికి గురైందని ఆమెకు తగిన కౌన్సెలింగ్, వైద్య సహాయం అందించి సాధారణ జీవితంలోకి తీసుకురావాలని కోరారు.

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం దేశపాత్రునిపాలెం గ్రామానికి చెందిన మోహన్ కిషోర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ, కర్రి సత్యరావు పేరుతో ఉన్న ఖాతా నంబర్ 682కు సంబంధించిన భూ రికార్డుల్లో అక్రమాలు జరిగాయని తెలిపారు. 2020 అక్టోబర్ 9న మీసేవా ద్వారా జారీ చేసిన దరఖాస్తు ఆధారంగా ఖాతా నమోదు ప్రక్రియ జరిగినట్లు రికార్డులు చూపుతున్నప్పటికీ అసలు దరఖాస్తు, విచారణ నివేదికలు, నోట్ ఫైళ్లు, ఆమోద ఉత్తర్వులు, ఇతర ఆధారపత్రాల పరిశీలన సక్రమంగా జరగలేదు. భూమి హక్కులకు సంబంధించిన చట్టాల ప్రకారం తమకు నోటీసులు జారీ చేయాల్సి ఉన్నప్పటికీ ఎలాంటి నోటీసులు అందించలేదు. గ్రామ ఖాతా రికార్డులు, సెత్వార్, ఎఫ్ఎంబీ, అడంగల్, 10(1) రిజిస్టర్, 1-బి రిజిస్టర్, రిజిస్ట్రేషన్ శాఖ పత్రాలు తదితర రెవెన్యూ రికార్డులను పరిశీలించాల్సి ఉన్నప్పటికీ అధికారులు ఆ ప్రక్రియ పాటించకుండా నకిలీ పత్రాల వినియోగంతో అధికార దుర్వినియోగం చేశారు. వీఆర్వో, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్, ధ్రువీకరణ అధికారులు, ఎంఆర్వోలు ఈ అంశాలను పట్టించుకోకుండా పట్టాదారు పాస్‌బుక్కులు జారీకి అనుమతించారు. వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

బాపట్ల జిల్లా ముత్తాయపాలెం గ్రామానికి చెందిన కొల్లాబత్తుల దుర్గమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ, తాను ఎస్సీ (మాల) సామాజిక వర్గానికి చెందిన మహిళ అయినప్పటికీ రికార్డులలో తన కులాన్ని ఓసీ (రెడ్డి)గా మార్చి తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు. కులాన్ని ఓసీగా మార్చడం వల్ల తన కూతురి చదువుకు అందాల్సిన ప్రభుత్వ స్కాలర్‌షిప్ ఆగిపోయిందని, ఎలాంటి సబ్సిడీలు రావడం లేదని, ఉండటానికి సొంత ఇల్లు కూడా లేదని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

వైఎస్ఆర్ కడప జిల్లా కాశినాయన మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఓబులమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ, సర్వే నెంబర్ 273 (గ్రామ కంఠం)లో స్థలం ఉందని, ఇటీవల జరిగిన రీ-సర్వేలో నోటీసు ఇవ్వకుండానే సర్వే పూర్తి చేశారని తెలిపారు. రికార్డులలో 25 సెంట్లు ఎక్కువగా ఉందనే నెపంతో అధికారులు తమకు సంబంధించిన ఫైలును పక్కన పెట్టారు. తమ వద్ద 8 పశువులు ఉన్నాయి, వాటి సంరక్షణ కోసం "పశువుల గోకులం" షెడ్ మంజూరు కావాల్సి ఉందని, రీ-సర్వే ఫైలు పెండింగ్‌లో ఉండటం వల్ల ఈ పథకం అందడం లేదని చెప్పారు. 4 సెంట్ల పట్టా మంజూరు చేసి 'పశువుల గోకులం' షెడ్ వచ్చేలా చూడాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యేశ్వరపురం గ్రామానికి చెందిన డా. పాతులోతు నాగేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ, తమ గ్రామ పరిధిలో "కోహెన్స్ లైఫ్ సైన్సెస్ ఫార్మా లిమిటెడ్" కంపెనీ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా విస్తరించి విపరీతమైన కాలుష్యాన్ని వెదజల్లుతోందని తెలిపారు. 2005లో కేవలం 3 ఎకరాలు, 2 ప్రొడక్షన్ బ్లాకులతో ప్రారంభమైన ఈ కంపెనీ 2019 నాటికి అదనంగా 20 ఎకరాలు ఆక్రమించి మొత్తం 28 బ్లాకులతో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తోంది. రోజుకు సుమారు 1,50,000 లీటర్ల భూగర్భ జలాలను భారీ మోటార్లతో తోడేస్తుండటంతో చుట్టుపక్కల 5 కిలోమీటర్ల పరిధిలో తీవ్ర నీటి కొరత ఏర్పడి పంటలు ఎండిపోతున్నాయి. జనవరి 5న కలెక్టర్ ద్వారా ఫిర్యాదు చేయగా కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ కనీస విచారణ చేయకుండానే కంపెనీకి అనుకూలంగా రెండుసార్లు ఫిర్యాదును క్లోజ్ చేశారు. అనుమతులు లేని ఈ ఫార్మా కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా, మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# రెండేళ్ల కూటమి పాలన సక్సెస్

### కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి కితాబు



కడప (చైతన్య రథం): ఏపీలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కడప నగరంలోని బిల్టప్ సర్కిల్ సమీపంలో నిర్వహించిన జిల్లాస్థాయి సభలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, కడప జిల్లా కూటమి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న మాధవి సభను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులను ఆమె వివరించారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక ప్రజాపాలన అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరింత అంకితభావంతో ప్రజాసేవకు కట్టుబడి పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, పేద, బలహీన వర్గాల సంక్షేమం, యువతకు అవకాశాల కల్పన, మహిళా సాధికారత లక్ష్యాల సాధన దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆమె స్పష్టం చేశారు.

# అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణికి శాప్ చైర్మన్ రవినాయుడి అభినందన



అమరావతి (చైతన్య రథం): జపాన్‌లో ఇటీవల నిర్వహించిన మహిళల అండర్-18 హాకీ ఆసియా కప్ పోటీలలో భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించిన ఏపీకి చెందిన అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి నమ్మి గీతశ్రీ గురువారం శాప్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ రవినాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గీతశ్రీ సాధించిన విశిష్ట విజయాన్ని అభినందిస్తూ రవినాయుడు శాలువాతో సత్కరించారు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టులో స్థానం సంపాదించి దేశానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావడం ప్రతి ఆంధ్రప్రదేశ్ వాసికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. చిన్న వయసులోనే క్రమశిక్షణ, కఠోర శ్రమ, అంకితభావంతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమని రవి నాయుడు గారు అన్నారు. మహిళల హాకీలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు మరింత ఉన్నత స్థాయికి చేరుకునేందుకు గీతశ్రీ వంటి యువ క్రీడాకారిణులు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగనున్న జాతీయ, అంతర్జాతీయ పోటీలలో మరిన్ని విజయాలు సాధించి భారతదేశానికి పతకాలు అందించాలని ఆకాంక్షిస్తూ గీతశ్రీకి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు శాప్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని, శాప్ తరపున ఆమెకు రావలసిన ప్రోత్సాహకాలు మరియు ప్రోత్సాహక నగదును త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారు.

## పదేళ్లు కూటమి ప్రభుత్వం కొనసాగితే..

# దేశంలోనే ఏపీకి అగ్రస్థానం

- జగన్ అరాచకంపై ప్రజా తిరుగుబాటే.. కూటమి గెలుపు
- ప్రజాకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం
- పరిశ్రమలు, పెట్టుబడులతో యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన
- వైసీపీ నేతలు బూతుల్లో పోటీ పడితే.. మేం అభివృద్ధిలో పోటీపడుతున్నాం
- రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో మంత్రి కొల్లు



మచిలీపట్నం (చైతన్య రథం): మరో పదేళ్లు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని కొనసాగించండి, దేశంలోనే ఏపీని అభివృద్ధికి కేంద్రంగా మార్చి తీరుతామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుని మూడో ఏడాదిలోకి అడుగు పెట్టడం ఆనందంగా ఉంది. అదే సమయంలో ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్రం 12 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం హర్షణీయమన్నారు. ఐదేళ్ల "వైసీపీ పాలనంతా విధ్వంసం రాజ్యమేలింది. వ్యవస్థలన్నీ నాశనమయ్యాయి. సామాన్యులు గోడు చెప్పుకునేందుకు కూడా దిక్కులేని పరిస్థితి నెలకొంది. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని రకాలైన ఇబ్బందులకు గురిచేసినా ప్రజలంతా ఏకమై కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లలో గెలిపించారు. 175 సీట్లలో 164 సీట్లలో గెలిపించినందుకు సంక్షేమం అభివృద్ధితో వారి రుణం తీర్చుకుంటున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నాం. గత ఐదేళ్లలో గుంతలు కూడా పూడ్చే దిక్కులేదు. కానీ కూటమి అధికారంలోకి రాగానే 25 వేల కిలోమీటర్లు గుంతలు పూడ్చాం" అన్నారు.

"పెన్షన్ల రూపంలో రూ.65 వేల కోట్లు అందించాం. అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో లాంటి అనేక పథకాలు అమలు చేసి చూపించాం. ప్రతి ఇంటికీ సోలార్ అందించే లక్ష్యంతో పని చేస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఏపీని మార్చేలా చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పరిశ్రమలను ఆకర్షిస్తున్నాం. గత రెండేళ్లలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో ఏపీకి 25 శాతం రావడం మన పరిపాలనా దక్షతకు నిదర్శనం. అర్సెలార్ మిట్టల్, గూగుల్ లాంటి పరిశ్రమల్ని తీసుకొచ్చాం. విశాఖ ఉక్కు కోసం కేంద్రం నుండి రూ.11 వేల కోట్లు సాధించాం. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పుట్టపర్తిలో డిఫెన్స్ సంస్థ ఏర్పాటవుతోందని అన్నారు.

కృష్ణా జిల్లాలోని అన్ని సీట్లలో కూటమి అభ్యర్థుల్ని గెలిపించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ అభివృద్ధి కోసం పోటీపడుతున్నాం. గత ఐదేళ్లు వైసీపీ శాసనసభ్యులకు బూతులు మాట్లాడడం, కేసులు పెట్టడం తప్ప ఏ రోజు కూడా జిల్లా అభివృద్ధి కోసం ఆలోచించలేదు. ప్రతి ఒక్కరూ ఏ నియోజకవర్గానికి ఏ ఫ్యాక్టరీ తీసుకురావాలి అనే పోటీతత్వంతో పని చేస్తున్నాం. గతంలో పంట అమ్ముకున్న రైతులు డబ్బులు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూడాల్సిన దుస్థితి ఉండేది. కానీ నేడు పంట అమ్మిన 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమంలో మహిళలను భాగస్వాముల్ని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. వచ్చే ఏడాది బందరు పోర్టును పూర్తి చేస్తాం.

అనుబంధ సంస్థలను తీసుకొచ్చి స్థానికంగానే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.

గతంలో సమస్య అంటూ ఎవరైనా వస్తే వాలంటీర్లతో నిఘా పెట్టారు. కానీ నేడు ప్రతి శాసనసభ్యుడు ప్రజల కోసం నిలబడి సమస్యలు తెలుసుకుంటున్నాడు. ప్రభుత్వం కొనసాగింపుతో మాత్రమే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. 2014 నుండి 2019 మధ్య కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాం. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడు. రెండు దశాబ్దాలు వెనక్కి నెట్టాడు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన రోజు నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. అందుకే పవన్ కళ్యాణ్ స్పష్టంగా చెప్పారు, రాబోయే 20 సంవత్సరాలు కూటమి ప్రభుత్వాన్ని కొనసాగించండి, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని హామీ ఇస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, బోడే ప్రసాద్, జిల్లా పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపాసురులు.. మహిళా శత్రువులు!



ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలను విమర్శించవచ్చు, నిర్ణయాలను ప్రశ్నించవచ్చు, రాజకీయంగా తీవ్రంగా ప్రతిఘటించవచ్చు. కానీ వ్యక్తిగతంగా దిగజారి, ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధుల పట్ల అవమానకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధం. ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సంస్కారహీనంగా మాట్లాడడం ఆయన నీచ నికృష్ట రాజకీయాలకు నిదర్శనం. హోంమంత్రి అనిత సాధారణ దళిత కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకురాలిగా, ప్రస్తుతం హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దళితురాలైన హోంమంత్రి అనితపై మాజీ మంత్రి అమర్నాథ్ అనుచిత వ్యాఖ్యలను మహిళా లోకంపై జరిగిన దాడిగా భావించాలి. ఒక మహిళా మంత్రిని మేకప్ మంత్రి అని సంబోధించడం అంటే ఒక్క అనితను మాత్రమే కాదు యావత్ మహిళా లోకాన్ని అవమానించారు. అమర్నాథ్ వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచాయి. ఒక మహిళ హోం శాఖ వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు ఆమె వ్యక్తిత్వాన్ని కించపరచడం ద్వారా సమాజానికి ఏ సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నారు? ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా యువతను కూడా తప్పుదారి పట్టించే అవకాశం ఉంది. మహిళలు రాజకీయాల్లో మరింతగా ముందుకు రావాలని కోరుకుంటున్న సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మహిళలను నిరుత్సాహపరచడమే అవుతుంది. హోమ్ మంత్రి అనిత అభివృద్ధి గురించి, శాంతి భద్రతల గురించి మాట్లాడుతుంటే, మాజీ మంత్రి వ్యక్తిగత దూషణలకు దిగడం దారుణం.

మహిళల ఆత్మాభిమానాన్ని గౌరవమర్యాదలను మంటగలిపే విధంగా విద్వేష వ్యాఖ్యలు చేస్తూ మహిళలను నోటికొచ్చినట్లు తిడుతున్న వైకాసురులపై కొరడా ఝుళిపించకుండా కేవలం ఉత్తిత్తి ఖండనలతో సరిపెట్టడంతో పైత్యం తలకెక్కి ఆవాకులూ చేవాకులు పేలుతున్నారు. మహిళలపై నిరంతరం విద్వేషాన్ని వెళ్లగక్కే వాళ్ళ మురికి బుద్ధులు మారవని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలతో మరోసారి రుజువైంది. ఆయన చేసిన వ్యాఖ్యలతో సభ్య సమాజం సిగ్గుతో తలదించుకొంది. గిట్టని వాళ్ళని నోటికి వచ్చినట్లు తిట్టకపోతే వైకాపాసురులకు ఆరోజు పూట గడవదు. మురుగు కాల్వల కంటే ఎక్కువగా కంపుగొట్టే భాషకు బ్రాండ్ అంబాసిడర్లుగా జగన్‌మోహన్ రెడ్డి వీర విధేయులు అందరూ మహిళల మీద కారుకూతలు కూయడం మానడం లేదు. వైకాపాసురులు మహిళా శత్రువులుగా మారారు. వారికి మహిళలంటే గిట్టదు. ఒక దళిత మహిళా మంత్రిని ఉద్దేశించి ఇంత నీచంగా మాట్లాడడం చూసి ఆయనది నోరా? లేక రోడ్డు పక్కన ఉండే డ్రైనేజీనా అని మహిళలు ప్రశ్నిస్తున్నారు. మహిళా మంత్రి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నా అమర్నాథ్ మాత్రం తాను చేసిన వ్యాఖ్యలు నిస్సిగ్గుగా సమర్థించుకుంటూ తన మాటలకు కట్టుబడే ఉన్నానంటూ నీచ రాజకీయానికి నిదర్శనం చేసుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రబుద్ధులను కట్టడి చేయకపోతే అభివృద్ధికి అవకాశముండదు. మహిళా శత్రువులై చెడతిట్టిపోస్తూ మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వైసీపీ పిశాచగణాలపై సుమోటోగా చర్యలు తీసుకోవడం ప్రభుత్వం విధ్యుక్తధర్మం. మహిళా వ్యతిరేకులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాల్సి ఉంది. మహిళలను అవమానించడం క్రిమినల్ నేరం. దానికి అనుగుణంగానే చర్యలు తీసుకోవాలి. మహిళలను కించపరిచే మాటలను మానేయాలని న్యాయవ్యవస్థ కూడా స్పష్టంగా చెబుతోంది. విద్వేష వ్యాఖ్యలపై ఫిర్యాదులు వచ్చేవరకు ఆగాల్సిన పనిలేదని, ప్రభుత్వాలే సుమోటోగా కఠినచర్యలు తీసుకోవాలన్న న్యాయవ్యవస్థ ఆదేశాలు కూడా ఉన్నాయి. మహిళలపై వైసీపీ ప్రబుద్ధుల విద్వేష వ్యాఖ్యలు ఒక దశను దాటిపోయాయి. వాటిని అలాగే ఉపేక్షిస్తే మహిళా భద్రత ప్రమాదంలో పడుతుంది. ఆ విషపురుగుల బారి నుంచి మహిళలను రక్షించాల్సి ఉంది. ప్రజా జీవితంలో ఉండి సభ్యత, సంస్కారాలకు తిలోదకాలు ఇస్తున్నారు. వారికి జుగుప్సే ఆదర్శంగా మారింది. వారి దుర్గంధభూయిష్టమైన భాష అందరికి రోత పుట్టిస్తుంది. వివేకం, ఇంగితం లేని వ్యాఖ్యలు, పచ్చిబూతులతో ఏపీ పరువును గంగపాలు చేస్తున్నారు. వైసీపీ నాయకుల్లో బూతులు మాట్లాడని, హింసకి, దౌర్జన్యం, దాడులు, అత్యాచారాలు, దోపిడీ జోలికి వెళ్ళని నాయకులు ఎవరో గుర్తించడం అంటే నేతి బీరలో నెయ్యి కోసం వెతికిన చందమే అవుతుంది. మహిళలంటే ప్రేమ, గౌరవం లేదు. మహిళల పట్ల చెత్త శుద్ధి తప్ప చిత్తశుద్ధి లేదు వారికి.

బూతులు తిట్టడం, ప్రజాధనం తెరాగా దోచుకు తినే పనికిరాని చెత్తంతా ఒకచోట పోగుపడినట్లు ఎక్కడెక్కడి బూతు పిశాచాలు, దాడులు చేసే రౌడీలు, గుండాలు అందరూ కట్టకట్టుకుని జగన్‌మోహన్ రెడ్డి చంకలోనే చేరారు. ఇతర పార్టీ నేతలనూ, వారి ఇళ్లలోని ఆడవాళ్లనూ పచ్చిబూతులు తిడుతుంటే విషపు నవ్వులు నవ్వుతూ వేడుక చూసినందుకే జనం గత ఎన్నికల్లో బండకేసి బాదారు. అయినా వారి వికృతగణాలకు సహజసిద్ధమైన రోత బుద్ధులు మరింత హద్దులు దాటుతున్నాయి. గతంలో అమరావతి మహిళా రైతులపై, చంద్రబాబు కుటుంబంపై, పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై, తమను ఎదిరించిన వారందరి కుటుంబాల మహిళలపై వెకిలి కూతలు కూస్తూ జగన్ శిష్యరత్నాలు పొందిన పైశాచికానందం దేశమంతా చూసింది. అమరావతిపై జగన్ నయవంచనకు పాల్పడడంపై ఉద్యమించిన అమరావతి మహిళలను ఉద్దేశించి "మొహానికి రంగులేసుకుని దీక్షలకు కూర్చుంటున్నారు" అంటూ అప్పటి సకల శాఖా మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి రోతగా మాట్లాడారు. అంబటి రాంబాబు "మహిళలు ఒళ్ళు బలిసినవాళ్లు" అంటూ రైతులను తిట్టారు. ఉద్యమం చేస్తున్న ఆడబిడ్డలను పెయిడ్ ఆర్టిస్టులంటూ నిత్యం హేళన చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అని జుగుప్సాకర తిట్ల దండకాన్ని జగన్ అనుచరగణాలు మహిళలను దారుణంగా అవమానించారు. మహిళలను కనీసం మనుషులుగా కూడా చూడరు. జగన్ ముఠా నోళ్లు తెరిస్తే వారి నోళ్ళ కంపు ముందు మురుగు పారే డ్రైనేజీలు కూడా పోటీ పడలేకపోతున్నాయి. మహిళలపై ఇంతటి హీనమైన తిట్లకు తెగిస్తుంటే వైసీపీ అధినేతగా ఖండించాల్సిన బాధ్యత జగన్ రెడ్డికి లేదా? ఇదేనా ఒక మాజీ ముఖ్యమంత్రికి ఉండాల్సిన బాధ్యత? ఇదేనా ఒక మాజీ ముఖ్యమంత్రికి ఉండాల్సిన సంస్కారం? అని మహిళలు నిలదీస్తున్నారు. నా అక్క చెల్లెమ్మలు అంటూ గొంతు చించుకుని దీర్ఘాలు తీసే జగన్ రెడ్డి, మీ శిష్యరత్నాలు మహిళలపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేస్తుంటే ఎందుకు నోరు కుట్టేసుకుంటున్నారు? చెవిటివాడిగా, గుడ్డివాడిగా ఉండటం మీ నటనా కౌశల పాండిత్య ప్రదర్శనలో భాగమేనా? ఏది ఏమైనా మాజీ మంత్రి అమర్నాథ్ మహిళల ఆత్మాభిమానాన్ని గౌరవమర్యాదలను మంటగలిపే విధంగా చేసిన వ్యాఖ్యలు క్షమించరానివి.

- తిరునగరి జ్యోత్స్న,
టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి

## గొడ్డల పార్టీ ప్రాపకం కోసమే అమర్నాథ్ దిగజారుడు రాజకీయాలు

- మండిపడ్డ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



విశాఖపట్నం (చైతన్యరథం): హోంశాఖ మంత్రి వంగలపూడి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసి, వ్యక్తిగత దూషణలకు పాల్పడిన మాజీ మంత్రి వైసీపీ నాయకుడు గుడివాడ అమర్నాథ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. వైసీపీ అధినేత జగన్‌రెడ్డి మహిళల పట్ల అవమానకరం మాట్లాడే వాళ్ళని అదుపు చేసి హుందాగా వ్యవహరించేలా చూడాల్సిన గొడ్డల పార్టీ అధ్యక్షుడు, వారిని ప్రోత్సహించడం, మందలించాల్సిన జగన్ రెడ్డి వారిని ప్రేరేపించడం చూస్తుంటే కులాల కుంపట్లో రేగిలేలా రాజకీయాలు చేయడం తగదని నాగ జగదీష్ హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలపై ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, మహిళలు ఖండించినప్పటికీ, అమర్నాథ్ ఎటువంటి మార్పు లేదని తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నానని చెప్పడం మహిళల పట్ల అతనికి ఉన్న అభిప్రాయాన్ని తేటతెల్లం చేసి చౌకబార్ రాజకీయాలు చేయడం ద్వారా రాజకీయ విలువలు దిగజారుస్తున్న అమర్నాథ్, తన తండ్రి గుడివాడ గురునాధరావు రాజకీయ చరిత్రలో ఇటువంటి వ్యాఖ్యలు ఏనాడో చేయలేన్నారు. గుడివాడ అమర్నాథ్ తండ్రి కేవలం సిద్ధాంతపరంగా విమర్శలు చేశారే తప్పా... అమర్నాథ్ లాగా దిగజారుడు రాజకీయాలు చేయలేదని నాగ జగదీష్ అన్నారు. సమాజంలో ఒక మహిళ, హోం శాఖ మంత్రిగా ప్రజలు భద్రత కోసం, గంజాయి, సంఘ వ్యతిరేక శక్తులు అదుపు చేయడంలో రికార్డులు సృష్టిస్తున్న అనితపై కావాలనే తప్పుడు ప్రచారం వ్యక్తి గత దూషణ చేయడం, రాజకీయ విమర్శలు విధానాల పరంగా ఉండాలే తప్ప వ్యక్తిగత దూషణకు దిగడం వైసీపీకే చెల్లిందని నాగ జగదీష్ అన్నారు.

## ప్రభుత్వం చేపడుతున్న మంచిని ప్రజలకు తెలియజేయండి : ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



చీరాల (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల విజయవంతమైన పాలనను... కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం 12 సంవత్సరాల ప్రగతి ప్రయాణాన్ని పూర్తి చేసిన శు భతరుణంలో... ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సిటిజెన్ ఔట్ రీచ్ అండ్ గవర్నెన్స్ రివ్యూ ప్రోగ్రామ్" (ప్రజా చైతన్య మరియు పాలన సమీక్షా ఉత్సవాలు)లో భాగంగా గురువారం శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గం, ఎచ్చెర్ల మండల హెడ్‌క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన ఎచ్చెర్ల నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావు, ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జ్ విశ్వక్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... "ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా విజయవంతంగా రెండేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సిటిజన్ ఔట్ రీచ్ అండ్ గవర్నన్స్ రివ్యూ ప్రోగ్రాం ఎంతో ప్రాధాన్యత కలిగిందన్నారు. గత రెండేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అనేక రంగాల్లో విశేషమైన పురోగతిని సాధించిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ఫలితాలను ప్రజలకు చేరవేయడం, ప్రజల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకోవడం, వాటి ఆధారంగా పాలనను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే మంచి పాలన సాధ్యమవుతుందనే నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు.

## ఎంపీ చింతకాయల విజయ్‌కు తెలంగాణ ఐటీడీపీ ఘన సన్మానం



హైదరాబాద్ (చైతన్యరథం): రాజ్యసభ ఎంపీగా నూతనంగా ఎన్నికైన చింతకాయల విజయ్‌ని తెలంగాణ ఐటీడీపీ ప్రతినిధులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ విజయ్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన నాయకులు.. ఆయన ప్రాతినిధ్యంతో యువత, ఐటీ నిపుణుల ఆకాంక్షలు నెరవేరుతాయని, ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తనను సన్మానించిన వారికి ఎంపీ విజయ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అరాచకం నుండి అభివృద్ధికి బాటలు వేసిన కూటమి సర్కార్

- అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దూసుకుపోతున్న డబల్ ఇంజన్ సర్కార్
- గిరిజన ఉప ప్రణాళిక నిధులను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం
- రెండేళ్ల విజయోత్సవ సభలో ఎమ్మెల్యే శిరీషాదేవి



రంపచోడవరం (చైతన్యరథం): గిరిజన సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ కొత్తమాసు దినేష్ కుమార్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవ సభను నిర్వహించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం సంయుక్త కలెక్టర్ ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ... అరాచక పాలన నుండి అభివృద్ధికి బాటలు పడి నేటికి రెండు సంవత్సరాలు అయిందన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో అన్ని రకాల వర్గాల వారికి భరోసా నమ్మకం ఉండేలా పాలన ఉందన్నారు. గిరిజన సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా పెద్ద పీట వేస్తే గత వైకాపా ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి హయంలో సుమారు 16 సంక్షేమ పథకాలు రద్దు చేశారని మండిపడ్డారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన గిరిజన ఉప ప్రణాళిక నిధులను రూ.5000 కోట్ల నిధులు చట్టానికి వ్యతిరేకంగా దారి మళ్లించి గిరిజనులను నిలువునా మోసం చేశారన్నారు. గిరిజనుల సంక్షేమ కోసం ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండు సంవత్సరాల్లో దాదాపు రూ; 25వేల కోట్లు నిధులు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.

**ప్రజలకు వెన్నుపోటు పోడిచిన వ్యక్తి జగన్‌రెడ్డి**

2019-24 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, సంపూర్ణ మద్యపాన నిషేధం, సి.పి.ఎస్ రద్దు, నిరుద్యోగ యువతకు జాబ్ కేలండర్ వంటి వాటితో ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనత జగన్ మోసం రెడ్డిదే అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేని వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు నష్ట పరిహారం అందించిన ఘనత తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే తలాతోకా లేని విధముగా రంప చోడవరం నియోజకవర్గాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా లో కలిసి గిరిజనులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా చంద్రబాబు నాయుడు గారు రంపచోడవరం నియోజక వర్గాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేసి గిరిజన పక్షపాతి అయ్యాడన్నారు. అలాగే గుర్తేడు గిరిజన మండలాన్ని ఏర్పాటు చేసి గిరిజన ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించినట్లు పేర్కొన్నారు.

## "కొల్లేరు సమస్యపై త్వరలోనే గొప్ప శుభవార్త": చింతమనేని



దుగ్గిరాల (చైతన్యరథం): దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న కొల్లేరు ప్రాంత ప్రజల, జిరాయితీ భూముల రైతుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో కృషి చేస్తోందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో దెందులూరు మండల పరిధిలోని కొల్లేరు జిరాయితీ భూముల రైతులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ భూములకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రైతులతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆత్మీయంగా మాట్లాడారు. కొల్లేరు సమస్యలపై కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ముందడుగును వివరిస్తూ.. "ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మన యువ నాయకులు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఎంపీ పుట్టా మహేష్ సహకారంతో కూటమి ప్రభుత్వం కొల్లేరు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు."
ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనిపై సుదీర్ఘంగా చర్చించి, కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు.
అంతేకాకుండా, సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికారత కమిటకి కూడా ఈ ప్రాంత రైతుల, ప్రజల ఇబ్బందులను వివరిస్తూ పూర్తి స్థాయి నివేదికలు అందజేసినట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

పర్యావరణ రక్షణతో పాటు రైతులకు మేలు - త్వరలోనే శుభవార్త:
కొల్లేరు ఒక అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన పర్యావరణ ప్రాంతం, రామ్‌సార్ ఒప్పందం కలిగిన ప్రాంతం అయినందున.. పర్యావరణాన్ని, సరస్సును సంరక్షిస్తూనే, మరోవైపు దశాబ్దాలుగా ఇక్కడే నమ్ముకుని జీవిస్తున్న జిరాయితీ రైతులకు, స్థానిక అన్ని వర్గాల ప్రజలకు పూర్తి న్యాయం జరిగేలా ప్రభుత్వం మార్గదర్శకాలను సిద్ధం చేస్తోందన్నారు.

రైతాంగం హర్షం - కృతజ్ఞతలు:
తమ సమస్యల పరిష్కారం కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటూ, సుప్రీంకోర్టు కమిటీల వరకు నివేదికలు పంపి దశాబ్దాల నాటి కల సాకారం చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రి లోకేష్‌కి, ఎంపీ పుట్టా మహేష్‌కి, కూటమి ప్రభుత్వానికి, మరియు తమకు ఎల్లప్పుడూ అండగా నిలిచే ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కి కొల్లేరు జిరాయితీ రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండలానికి చెందిన కొల్లేరు జిరాయితీ రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రెండేళ్ల పాలన విజయోత్సవ వేడుకల్లో కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు



పార్వతీపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయోత్సవ ర్యాలీలో తెలుగు తమ్ముళ్లు కదం తొక్కారు. పార్వతీపురం మండలం నర్సిపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర నివాళి అర్పించారు. 3,000 మందితో నర్సిపురం నుంచి భారీ ర్యాలీ చేపట్టి విజయోత్సవ సభకు ఎమ్మెల్యే చేరుకున్నారు. నర్సిపురం గ్రామం ప్రధాన రహదారి పసుపు మయంగా మారిపోయింది. విజయోత్సవ ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయింది. ఇచ్చిన ప్రతి హామీని నాయకులు, ఒకవైపుసంక్షేమం మరోవైపు అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు, వితంతువులకు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రానికి పెద్దపెద్ద కంపెనీలు వస్తున్నాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌ల కృషి ఫలితంగా రాష్ట్రం ముందుకు వెళ్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల వారికి సంతోషం సొంతమవుతుందని అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఎమ్మెల్యే అన్నారు. విజయోత్సవ ర్యాలీ వేడుకలు ఘనంగా జరగడంతో నాయకులు కార్యకర్తలు, అభిమానుల్లో ఉత్సాహం ఉరకలేసింది.

# ఆర్థిక ఇబ్బందులున్నా సరే, ఆగని అభివృద్ధి, సంక్షేమం

●కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి...

● ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్' రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా సరే అభివృద్ధి, సంక్షేమం ఎక్కడా ఆగలేదని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించి అప్పులు మిగిల్చి వెళ్లారని ఆయన విమర్శించారు. అప్పులు తీర్చడానికి, వడ్డీలు కట్టడానికి తిప్పలు పడాల్సి వస్తున్నా సరే, పథకాలు ఎక్కడా ఆపలేదని ఆయన అన్నారు. '2 సంవత్సరాల కూటమి ప్రభుత్వ ప్రస్థానం' పేరిట విజయోత్సవ సభ గురువారం మోరంపూడి జంక్షన్ శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రూరల్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కూటమి నాయకులు, అధికారులు హాజరైన ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున్న మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాలను దెబ్బతీస్తూ విధ్వంస పాలన సాగిస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం వికాసం వైపు పరుగులు తీస్తోందని ఎమ్మెల్యే గోరంట్ల అన్నారు. మద్యపాన నిషేధం విధించాకే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. పైగా మద్యంలో ఇష్టారాజ్యంగా దోచుకున్నారని, ఇసుక, మైనింగ్, ఇలా అన్నింటా దోపిడీలు సాగించారని గోరంట్ల విమర్శించారు. దోచుకున్న సొమ్ముతో ఇప్పుడు దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ధికారంలోకి వచ్చాక పెన్షన్లు మొదలుకుని దాదాపు అన్ని హామీలు నెరవేర్చడమే కాకుండా దాదాపు 100కార్యక్రమాలు చేసినట్లు ఎమ్మెల్యే గోరంట్ల చెప్పారు. ప్రధాని మోదీ ఇస్తున్న సహకారంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో అన్ని రంగాల్లో రాష్ట్రం ముందుకు దూసుకెళ్తోందని ఆయన అన్నారు. అమరావతి, పోలవరం వేగంగా ముందుకు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. మెగా డీఎస్సీ ఇస్తే దానిపై కూడా వైసీపీ విమర్శలు చేసి రెచ్చగొట్టడం శోచనీయమన్నారు.

# మంది నిండుగా.. రెండేళ్ల కూటమి పండుగ : ఎమ్మెల్యే నసీర్

●గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ... సంబరంగా సాగిన రెండేళ్ల ఉత్సవం



గుంటూరు (చైతన్యరథం): విజనరీ లీడర్ సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో ఆంధ్రగడ్డపై సువర్ణ అధ్యాయం లిఖించామని శ్రేణులు ఉప్పొంగాయి. రెండేళ్ల సుపరిపాలన సందర్భంగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ హెచ్ 16 వద్ద సాయినగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు కార్యకర్తలకు ఉరిమే ఉత్సాహంగా కదిలారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ముందుండి శ్రేణులు సమాయత్తం చేయగా.. ప్రతి కార్యకర్త గుండె సంబరంగా మారింది. వేల మంది నాయకులు, కార్యకర్తలు జై తెలుగుదేశం.. జైజై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని ప్రగతికి చిరునామాగా మార్చిన ఎమ్మెల్యే నసీర్‌కు ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కూలిన కలల పునాదులపై రాష్ట్ర నిర్మాణానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని సంతోషం వ్యక్తం చేశారు.

# అమర్‌నాథ్‌గౌడ్ త్యాగాన్ని రాష్ట్రం ఎన్నటికీ మర్చిపోదు

●బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం శాశ్వత అండగా నిలుస్తుంది



మచిలీపట్నం (చైతన్యరథం): బీసీ బిడ్డ అమర్‌నాథ్ గౌడ్ దుర్మరణం చెంది నేటికి మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజులు మొదట గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి తరువాత అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ... తన అక్కపై జరుగుతున్న వేధింపుల విషయమై ఫిర్యాదు చేసిన పదో తరగతి విద్యార్థి అమర్‌నాథ్ గౌడ్‌ను నడి రోడ్డుపై గోనె సంచిలో చుట్టి, నోటిలో కాగితాలు కుక్కి పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారనే ఆరోపణలు రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేశాయన్నారు. ఇంతటి కిరాతక ఘటన దేశ చరిత్రలోనే అత్యంత దారుణమైన సంఘటనలలో ఒకటిగా నిలిచిపోయిందన్నారు. బాధిత కుటుంబానికి ఆ సమయంలో పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదనే భావన ప్రజల్లో ఉందన్నారు.

**రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ...** అమర్‌నాథ్ గౌడ్ ఘటన రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే అత్యంత విషాదకరమైన ఘటనలలో ఒకటిగా నిలిచిపోయిందన్నారు. ఒక బీసీ కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన బాలుడికి ఇంతటి దారుణ పరిస్థితి రావడం సమాజం తలదించుకునే విషయమన్నారు. బాధిత కుటుంబం న్యాయం కోసం పోరాడుతున్న సమయంలో అప్పటి ప్రభుత్వం వారికి భరోసా కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

**కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ...** బీసీ బిడ్డ అమర్‌నాథ్ గౌడ్ దుర్మరణం చెంది నేటికి మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. తన అక్కపై జరుగుతున్న వేధింపుల విషయమై ఫిర్యాదు చేసిన పదో తరగతి విద్యార్థి అమర్‌నాథ్ గౌడ్‌ను నడి రోడ్డుపై గోనె సంచిలో చుట్టి, నోటిలో కాగితాలు కుక్కి, పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారనే ఆరోపణలు రాష్ట్ర ప్రజలను తీవ్రంగా కలచివేశాయని అన్నారు. ఇంతటి దారుణ ఘటన భారతదేశ చరిత్రలోనే అత్యంత విషాదకర సంఘటనలలో ఒకటిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు (చైతన్యరథం): తాళ్ళపూడి మండలం మాలకపల్లి గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్‌లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. మరియు 10వ తరగతిలో ఎక్కువ మార్కులతో పాసైన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. మద్దిపాటి సూర్య ప్రభాకరరావు 10వ తరగతిలో ఎక్కువ మార్కులతో పాసైన విద్యార్థులకు నగదు బహుమతి అందించారు.

# విధ్వంసం నుండి వికాసం వైపు: ఎమ్మెల్యే బండారు

●రాష్ట్రంలో రెండేళ్ల పాలనలో నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి

●ఇది మంచి ప్రభుత్వం.. స్వర్ణంధ్రను సాధించే కూటమి ప్రభుత్వం




కొత్తపేట (చైతన్యరథం): విధ్వంసం నుండి వికాసం వైపు సంక్షోభం నుండి స్వర్ణంధ్ర వైపు ఆంధ్రప్రదేశ్ రూపురేకలు మారుతున్నాయి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన రెండేళ్ల విజయోత్సవ సభలో అయన జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సాయి, ఏపీ బిసి కోపరేటివ్ ఫైనాన్స్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, కొత్తపేట నియోజకవర్గ అబ్జర్వర్ కన్నబాబు, ఆకుల రామకృష్ణ, పల్లి మంగాదేవి భీమరావు మరియు కూటమి నాయకులతో పాల్గొన్నారు. ముందుగా కొత్తపేట సుబ్బరాజు కళ్యాణ మండపం నుండి మహిళా కార్యకర్తలతో కలిసి సైకిల్ ర్యాలీగా కాపు కళ్యాణ మండపం చేరుకున్నారు అనంతరం కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకల స్టాల్స్‌ను చూసి అక్కడ ఉన్న లబ్ధిదారులతో సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త చరిత్రను లిఖిస్తూ 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంది. సంక్షేమం, అభివృద్ధి సూపరిపాలనతో ఇది ప్రజల ప్రభుత్వం, ప్రగతి ప్రభుత్వం అనే ముద్రతో ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంది. తల్లికి వందనం నుండి స్త్రీ శక్తి వరకు, అన్నదాత సుఖీభవ నుండి ఎన్టీఆర్ భరోసా వరకు, మహిళా సాధికార నుండి యువత ఉపాధి వరకు, రాజధాని అమరావతి నిర్మాణం నుంచి ప్రపంచ స్థాయి పెట్టుబడుల ఆకర్షణ వరకు ప్రతి రంగంలోనూ ప్రతి పౌరుడు గర్వించేల మన కూటమి ప్రభుత్వం పురోగతిని సంధించింది అని తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపటమని దానిలో ఆత్రేయపురం మండలం లొల్ల లాకులు ఆధునికరణ, వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంని కోట్లాది రూపాయలతో అభివృద్ధి, రావులపాలెం మండలం దేవరపల్లి ఎం.ఎస్.ఎం ఈ పార్క్ కొత్తపేట మండలం ఏనుగుమహల్ సబ్ స్టేషన్, కమ్మిరెడ్డి పాలెం రోడ్డు ఆలమూరు మండలం బడుగువానిలంక నాది కోత నివారణకు నిర్మాణం మరియు నియోజకవర్గంలో 36 విల్లాజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు మొదలు పెట్టామని తెలిపారు.

# రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం వైసీపీ దిగజారుడు తనానికి నిదర్శనం : ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): రాష్ట్రంలో కులాలు, మతాల మధ్య చిచ్చు రాజేసి ఆ తగాదాల ద్వారా తమ పబ్బం గడుపుకోవాలని వైసీపీ నాయకులు అనేక దుశ్చర్యలకు పాల్పడుతున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ధ్వజమెత్తారు. ప్రజల మధ్య ద్వేషాలు రగిల్చే విష ప్రవర్తనే వారి నైజంగా మారిపోయిందంటూ ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ వైసీపీ నాయకుల తీరుపై నిప్పులు చెరిగారు. ఇటీవల సాయికృష్ణ అనే వ్యక్తి కనిపించడం లేదని తెలిసిన వెంటనే కూటమి ప్రభుత్వం అప్పటికప్పుడు చర్యలు చేపట్టిందని, ఆ సర్కిల్ సిఐని వీఆర్‌కి పంపిందని ఎమ్మెల్యే చంటి తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం ఏమీ చేయలేదంటూ ఆ ఘటనను కులానికి ఆపాదిస్తూ కుల సంఘం నాయకులతో రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయించడం వైసీపీ దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కులాల్ని రెచ్చగొట్టేలా, విద్వేషాలు రగిల్చేలా వైసిపి చేస్తోన్న దుశ్చర్యను ప్రజలంతా గమనిస్తున్నారన్న ఎమ్మెల్యే బడేటి చంటి,,, ప్రజలే వాటన్నింటినీ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# అంబరుపేట గ్రామంలో SIR ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏపీ ఆప్కాబ్ చైర్మన్

భీమడోలు (చైతన్యరథం): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భీమడోలు మండలం కొత్తఅంబరుపేట గ్రామంలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆయన సందర్శించి, బూత్ లెవల్ అధికారి(బీఎల్ఓ), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో కలిసి ఇంటింటి సర్వే నిర్వహణ తీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు ఎలా చేపడుతున్నారనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాదిగా నిలుస్తుందని అన్నారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం అత్యంత ముఖ్యమని, అలాగే అనర్హుల పేర్ల తొలగింపుపై కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరగాలని చెప్పారు.

## ముఖ్యమంత్రి రావడం నియోజకవర్గ ప్రజల అదృష్టం

**●శనివారం చిలకలూరిపేట నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన**

**●పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కృతికాశుక్లాతో కలిసి పర్యవేక్షించిన ఎమ్మెల్యే**



చిలకలూరిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి హోదాలో నారా చంద్రబాబునాయుడు తొలిసారి నియోజకవర్గానికి విచ్చేయడం నిజంగా ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని, ప్రజానాయకుడి పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి శనివారం జరిగే ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అనంతరం ప్రత్తిపాటి, కలెక్టర్ కృతికా శుక్లాలు విలేకరులతో మాట్లాడారు.

**ముఖ్యమంత్రి కార్యక్రమాలను విజయవంతం చేస్తాం..**

శనివారం చిలకలూరిపేట నియోజకవర్గంలో జరిగే ముఖ్యమంత్రి కార్యక్రమాలను మునుపెన్నడూ లేని విధంగా విజయవంతం చేస్తామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి మొదటిసారి నియోజకవర్గానికి రావడం నిజంగా తమ ప్రజల అదృష్టమని ఆయన చెప్పారు. ఎన్నికలకు ముందు మూడుపార్టీలు కూటమిగా ఏర్పడ్డాక, నియోజకవర్గంలో ప్రధాని మోదీ సభ నిర్వహించి, భారీస్థాయిలో విజయవంతం చేశామని ఆయన తెలిపారు. మరలా నేడు ముఖ్యమంత్రి పర్యటనకు నియోజకవర్గం వేదిక కావడం తమకెంతో సంతోషాన్నిచ్చిందని ఆయన చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి ఎప్పుడొస్తారా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. 20న జరిగే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంతో పాటు. అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ యోజన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చిలకలూరిపేటకు వస్తున్నట్లు ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఆ రోజున ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ దిగిన వెంటనే ప్రకృతి సేద్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడతారని, అనంతరం అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడ జరిగే కార్యకలాపాలు పరిశీస్తారని ప్రత్తిపాటి తెలియచేశారు. భోజన విరామానంతరం 1200 మందితో జరిగే టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని చెప్పారు. అనంతరం పశ్చిమ బెంగాల్ నుంచి ప్రధాని మోదీ పాల్గొనే పీఎం కిసాన్ యోజన నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఇక్కడినుంచే లైవ్‌లో పాల్గొంటారని, తర్వాత అన్నదాతా సుఖీభవ ప్రజావేదిక నుంచి రైతులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి కార్యక్రమాలను టీడీపీ మరియు మిత్రపక్షాల శ్రేణులు విజయవంతం చేయాలని ప్రత్తిపాటి కోరారు.

## వినుకొండలో ఘనంగా కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ

**●కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ భారీ సభ... పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**




వినుకొండ (చైతన్యరథం): వినుకొండ నియోజకవర్గంలో ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం నిర్వహించిన విజయోత్సవ సభ నేపథ్యంలో జరిగిన భారీ ర్యాలీ విశేష స్పందన లభించింది. ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నాయకత్వంలో నిర్వహించిన ఈ భారీ ర్యాలీలో వేలాదిగా ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా పల్నాడు జోనల్ ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మారెడ్డి, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ తదితరులు హాజరయ్యారు.

## మంత్రి నారా లోకేష్ చొరవతో యర్రబాలెంలో శ్రామికులకు వెల్డింగ్ మెషిన్‌ల పంపిణీ

మంగళగిరి (చైతన్యరథం): యర్రబాలెం గ్రామంలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి మరియు మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ చొరవతో పఠాన్ కరిముల్లా ఖాన్, షేక్ నాగూర్ బాషా, సయ్యద్ జానీలకు స్వయం ఉపాధి కోసం వెల్డింగ్ మెషిన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ ప్రజాసేవే లక్ష్యంగా పేద మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా సొంత నిధులతో సహకారం అందించడం అభినందనీయమన్నారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

## ప్రజల విశ్వాసమే కూటమి ప్రభుత్వ బలం : ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ రెండేళ్లలో గుంటూరు పశ్చిమలోనే రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీటి సదుపాయాలు, కాలువల్లో పూడిక తీత పనులు, ట్రాఫిక్ నిర్వహణ, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.500 కోట్లకు పైగా పనులు పూర్తిచేశామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా గుంటూరు జిల్లా విజయోత్సవ బహిరంగ సభకు ముందు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో శ్రీనివాసరావుపేట టీడీపీ కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 600లకు పైగా ద్విచక్ర వాహనాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకమే రెండేళ్లుగా ప్రభుత్వం విజయవంతంగా ముందుకు సాగడానికి కారణమని, గత ఐదేళ్లలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, అరాచకాలను గుర్తుచేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలు ఇచ్చిన తీర్పును కూటమి ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు.

## మచిలీపట్నంలో ఘనంగా 'రెండేళ్ల నమ్మకం' వేడుకలు

**●పాల్గొన్న మంత్రులు సుభాష్, రవీంద్ర.... జిల్లాలోని కూటమి నాయకత్వం**

**●ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మచిలీపట్నం వేడుకలకు భారీగా కూటమి శ్రేణులు**



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో 'రాష్ట్రంలో 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. జిల్లా స్థాయి వేడుకల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నియోజకవర్గ కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే రాము నాయకత్వంలో గుడివాడ నుంచి కూటమి శ్రేణులు కార్ల ర్యాలీగా తరలి వెళ్లారు. సుమ ఫంక్షన్ హాల్ వద్ద ఎమ్మెల్యే రాము, ఏపీ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరావులకు జిల్లా టీడీపీ అధ్యక్షుడు విరంకి గురుమూర్తి, జిల్లా నాయకత్వం ఘన స్వాగతం పలికారు. వేడుకల్లో ఏర్పాటుచేసిన జానపద ప్రదర్శనలను ఎమ్మెల్యే రాము ఆసక్తిగా తిలకించారు. సహచర ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో సరదాగా ముచ్చటించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథులుగా, కలెక్టర్ డీకే బాలాజీ విశిష్ట అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. సభలో వేడుకల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని, ప్రజల సంతోషం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.

## జగ్గయ్యపేట బ్రాహ్మణ బజార్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పర్యటన

జగ్గయ్యపేట (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం, వార్డుల అభివృద్ధి మరియు మెరుగైన పౌర సేవల కల్పన లక్ష్యంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర 20వ వార్డులోని బ్రాహ్మణ బజార్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలు మరియు అభివృద్ధికి సంబంధించిన సూచనలను అడిగి తెలుసుకున్నారు. ప్రాంతంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రోడ్డు నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలపై ప్రజలు తెలిపిన సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా శాసనసభ్యులు తెలిపారు. ఇంటింటికీ చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు 10 ఈ-ఆటోలను కొనుగోలు చేయడంతో పాటు, 20 పుష్ కార్టులను కూడా సమకూర్చే ప్రక్రియలో మున్సిపాలిటీ ఉందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా పట్టణంలో పారిశుద్ధ్య ప్రమాణాలు మరింత మెరుగుపడి ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు.

## సంక్షేమం- అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బొండా

**●రెండేళ్లలోనే రాష్టానికి అభివృద్ధి దిశ... విజయవాడ సెంట్రల్‌కు బొండా ఉమ నాయకత్వంపై విశ్వాసం**




విజయవాడ (చైతన్యరథం): ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన విజయోత్సవ సభ ఘనంగా జరిగింది. సభకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వ రెండేళ్ల విజయాలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా... ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అంటే బొండా ఉమన్న... బొండా ఉమన్న అంటే ప్రజల నమ్మకం అనే స్థాయికి ఆయన ఎదిగారని కొనియాడారు. రాజకీయాల్లో పదవులు చాలామందికి వస్తాయని, కానీ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించేది కొద్దిమందేనని, అలాంటి నాయకుల్లో బొండా ఉమన్న ఒకరని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ ప్రజా సమస్యలపై రాజీ పడకుండా పోరాడిన నాయకుడు బొండా ఉమన్న అని, అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గ అభివృద్ధికి మరింత వేగం తీసుకొచ్చారని పేర్కొన్నారు. పేదల ఇళ్ల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రతి డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఆయన నాయకత్వ ప్రత్యేకత అని కొనియాడారు.

**ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ...** బొండా ఉమామహేశ్వరరావు గారు పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడని. కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే నాయకత్వం ఆయనదేనని, పార్టీ కష్టకాలంలోనూ కార్యకర్తలకు ధైర్యంగా అండగా నిలిచిన నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. విజయవాడ సెంట్రల్‌లో పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం



# పొగాకు రైతులకు సీఎం చంద్రబాబు భరోసా

## కృతజ్ఞతలు తెలిపిన ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు

దర్శి (చైతన్యరథం): పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటామన్న సీఎం సీఎం చంద్రబాబుకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. పొగాకు రైతుల సమస్య పై గురువారం సాయంత్రం ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పొగాకు కేంద్రాల అన్ని ఫ్లాట్ ఫామ్ లలో కొనుగోళ్లు జరగాలని, ప్రైవేట్ వ్యక్తులు , దళారీలు, రైతులను దగా చేస్తే సహించేంది లేదన్నారు. పొగాకు బోర్డు శ్రద్ద తీసుకుని కిలో పొగాకు రెండు వందల ధర తగ్గకండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. వ్యవసాయ మంత్రి అచ్చం నాయుడు తో కూడిన ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం కేంద్రం ప్రభుత్వం తో చర్చించేందుకు డిల్లీ వెళ్తున్నట్లు సీఎం ప్రకటించారు. అంతర్జాతీయ యుద్ధ పరిణామాలతో కంటైనర్ ల ధరలు పెరగడం తో, సిగ రెట్లు పై 28 శాతం టాక్స్ విదించడం , అంతే కాకుండా ముడి పదార్థమైన పొగాకు పై కుడా టాక్స్ విదించడం వల్ల ఇలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయని, కేంద్రం తో చర్చించి సమస్య ను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఇది దర్శి ప్రాంతంలోని పొగాకు రైతులకు శుభవార్తగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి ఎమ్మెల్యే జిల్లా టీడీపీ అధ్యక్షులు ఉగ్ర నరసింహా రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు శాసనసభ్యుడు కుమార్, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఉన్నారు.

# సీఎం సహాయనిధి పేదల పాలిట సంజీవని

## చెక్కుల పంపిణీ చేసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నిధులు మంజూరు చేస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ అనేది పేదల పాలిట సంజీవనిగా పనిచేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధే కాకుండా మానవతా దృక్పథంతో కూడా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు నెల్లూరు నగరంలోని విపిఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుండి కోవూరు నియోజకవర్గంలో 25 విడతలుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశామన్నారు. అనారోగ్య కారణాలతో బాధపడి ఆర్థిక ఇబ్బందులు కలిగిన వారికి ముఖ్యమంత్రి గారు ఇంటి పెద్దలాగా, ఆత్మ బంధువు లాగా సీఎం సహాయనిధితో అండగా నిలువడం అభినందనీయమన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 900 మందికి దాదాపు రూ. 10.5 కోట్ల మేర సీఎం సహాయనిధి అందజేశామన్నారు. నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా 138 మందికి దాదాపు రూ. 2 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేయడం జరిగిందన్నారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా అత్యవసర సహాయం అందిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు నిరుపేదలకు ఆపన్నహస్తం అందజేస్తున్నారన్నారు. అనారోగ్యబారిన పడి ఆర్థికంగా ఇబ్బందుల పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందన్నారు. విడవలూరు మండలం వరిణి గ్రామానికి చెందిన ముక్కు భానుచంద్రకు ఇటీవల విద్యుత్ షాక్ గురై అంగవైకల్యం కలిగిందన్నారు. వారికి రూ. 6 లక్షలను ముఖ్యమంత్రి మంజూరు చేసి ఆదుకున్నారన్నారు. నెల రోజుల్లో ప్రమాదంలో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు భీమా చెక్కులను రూ. 5 లక్షలచొప్పున అందజేశామన్నారు. .నియోజకవర్గంలో ఇప్పటివరకు 8 మందికి ప్రమాద బీమా చెక్కులను అందజేయడం జరిగిందన్నారు .పేదల పట్ల సిఎం చంద్రబాబు చేస్తున్న సహాయానికి కోవూరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా భానుచంద్ర తో పాటులబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు తమకు కష్టకాలంలో ప్రభుత్వం నుండి సిఎంఆర్ఎఫ్ సహాయం అందచేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, వేమిరెడ్డి దంపతులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీడీపీ బీమా చెక్కు పంపిణీ

## బాధిత కుటుంబాలను ఓదార్చిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు (చైతన్యరథం): కొత్తపట్నం గ్రామానికి చెందిన యాకసిరి వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వారి వృత్తి కల్లు గీత కార్మికుడు, తాటిచెట్టు మీద నుండి పడి మరణించడం జరిగినది, వారికి తెలుగుదేశం పార్టీ ప్రమాదభీమ పథకం క్రింద 5 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. గురువారం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నివాసం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సింగిరి శ్రీను, పురిని లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం

చీరాల (చైతన్యరథం): దేశంలో ఎక్కడా లేని విధంగా కోటికిపైగా కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక రాజకీయ పార్టీ..తెలుగుదేశం అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన తెలుగుదేశం కార్యకర్తల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందించేందుకు టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేశారన్నారు. చీరాల మండలం సావరపాలెం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్ యాక్సిడెంట్ లో మరణించిన టీడీపీ కార్యకర్త కొమ్మనబోయిన సుబ్బాయమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కును సంక్షేమ నిధి నుంచి అందించారు. మున్ముందు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని చీరాల శాసనసభ్యుడు మద్దులూరి మాలకొండయ్య వారికి భరోసా ఇచ్చారు.



# ఘనంగా కూటమి విజయోత్సవసభ

మదనపల్లె (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండు ఏళ్ళ పాలన పూర్తి చేసుకొని సంక్షేమం అభివృద్ధిలో విజయవంతంగా ప్రజా పాలన సాగుతున్న సందర్భంగా అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గంలో కూటమి రెండు ఏళ్ళ పాలన విజయోత్సవ సభ జరిగింది. ఈ విజయోత్సవ కార్యక్రమం లో అన్నమయ్య జిల్లా ఇంచార్జి మంత్రి రహదారులు, భవన కార్మిక శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జోనల్ ఇంచార్జి దామచర్ల సత్య , అన్నమయ్య జిల్లా ఇంచార్జీ సుగావాసి ప్రసాద్ బాబు, తంబళ్లపల్లి మాజీ శాసన సభ్యులు శంకర్ యాదవ్,పరిశీలకులు పోలం రెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు... ఈ కార్యక్రమం లో నియోజకవర్గం నుండి ఆరు మండల అధ్యక్షులు, క్లస్టర్స్, యూనిట్ ఇంచార్జి లు, గ్రామ అధ్యక్షులు, బూత్ ఏజెంట్స్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా కూటమి విజయోత్సవ ర్యాలీ

## భారీ ఎత్తున పాల్గొన్న ఎమ్మెల్యే, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల విజయవంతమైన పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే కార్యాలయం నుంచి శివాలయం సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాలయం సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ, ఇటీవల వైసీపీ నాయకులు "చంద్రబాబు వెన్నుపోటు, రెండు సంవత్సరాలు పూర్తి" అంటూ నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ తీవ్రంగా విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన చర్యలే ప్రజలకు నిజమైన వెన్నుపోట్లు, గొడ్డలిపోట్లు అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతను నిరాశపరిచారన్నారు. జగనన్న కాలనీల పేరుతో పేదల ఆశలను వమ్ము చేశారని, ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మ ఒడి అందిస్తామని చెప్పి చివరకు ఒక్కరికే పరిమితం చేయడం ద్వారా అనేక కుటుంబాలను నిరాశకు గురి చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వైసీపీ పాలనలో కల్తీ మద్యం కారణంగా అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను కూడా ప్రజలు మరచిపోలేదన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వానికి ఇచ్చిన అవకాశాన్ని వారు ఎలా వినియోగించుకున్నారో ఒకే ఒక్క పాలనా కాలంలోనే ప్రజలకు స్పష్టమైందన్నారు. అందుకే రాష్ట్ర అభివృద్ధి, సుస్థిర పాలన కోసం నారా చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ప్రజల తీర్పును గౌరవించి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు శాసనసభ్యుడు, నంద్యాల వరదరాజుల రెడ్డి గారితో ప్రభుత్వ సలహాదారులు హీూ షరీఫ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌తో కలిసి కనగానపల్లి మండల కేంద్రంలోని రెడ్డివారి కుంట చెరువు మరమ్మతు పనులను, రైతు శ్రీనాథ్ పొలంలో వేరుశనగ పంటను పరిశీలించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

# ప్రజాదరణే కూటమి పాలనకు గీటురాయి

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వెల్లడి

ఆత్మకూరు ( చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుని, సంక్షేమం అభివృద్ధిలో ప్రజాదరణతో దూసుకుపోతోందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో గురువారం నిర్వహించిన 'రెండేళ్ల పాలన – సంక్షేమం, అభివృద్ధి' సభ వేలాదిగా తరలివచ్చిన ప్రజల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందించిందని కొనియాడారు. కేంద్రంలో మోదీ సహకారం, రాష్ట్రంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సారథ్యంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు పడ్డాయని, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల కల్పన, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధించిందని వివరించారు. నియోజకవర్గ పరిధిలో గత రెండేళ్లలో రూ. 700 కోట్ల నిధులతో రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సున్నిపెంటలో రూ. 11 కోట్లతో రోడ్ల విస్తరణ, నూతన సీసీ రోడ్ల నిర్మాణం, ప్రధాన రహదారులపై డివైడర్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాల ఏర్పాటు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి అవసరాలు తీర్చేందుకు రూ. 140 కోట్లతో ఇంటింటికీ తాగునీటి సౌకర్యం, మరో రూ. 22 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ. శ్రీశైలం జలాశయం, సిద్ధాపురం ఎత్తిపోతల పథకం, తెలుగుగంగ, కేసీ కెనాల్ వంటి సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెట్టి రైతాంగాన్ని ఆదుకున్నామన్నారు. మహానంది – బోయలకుంట్ల మెట్ట వరకు సుమారు రూ.8కోట్లతో నూతన రహదారి నిర్మాణంతో పాటు బండి ఆత్మకూరు, మహానంది మండలాల్లో నూతన రహదారుల నిర్మాణంతో ప్రజా రవాణాను మెరుగుపరిచామన్నారు, బండి ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీశైలం, మహానంది దేవస్థానాల ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, ప్రభుత్వ కళాశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో మౌలిక వసతుల విస్తరణ. ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్‌లలో మినరల్ వాటర్ ప్లాంట్లు, మెరుగైన వసతుల కల్పన చేస్తున్నామన్నారు. తమను ప్రజలు చీదరించుకున్నా వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆ పార్టీ నేతలు ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారాలు, అహంకార ధోరణిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి దమ్ముంటే నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజల ముందే నేరుగా చర్చకు రావాలని సవాల్ విసిరారు. శిల్పా చక్రపాణి రెడ్డి అహంకార, దిగజారుడు తీరుపై విసుగు చెంది ఆత్మకూరు ఎంపీపీ తిరుపలమ్మ పాటు వెంకటాపురం, కరివేన గ్రామాలకు చెందిన సుమారు 150 కుటుంబాలు మైనార్టీ, దళిత కుటుంబాలు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పథకాల పట్ల ఆకర్షితులై.. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అహంకార ధోరణి పట్ల విసుగుచెంది టీడీపీలో చేరుతున్నట్లు ఎంపీపీ తిరుపలమ్మ పేర్కొన్నారు. వెంకటాపురం గ్రామానికి చెందిన మైనార్టీ నేత నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమని భావించి పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం అని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు అన్నారు. గురువారం ఆత్మకూరులో జరిగిన రెండేళ్ల పాలన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమం అనంతరం నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 51 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 30 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పంపిణీ చేశారు.



# పకడ్బందీగా అనంత కూటమి విజయోత్సవ ఏర్పాట్లు

## పరిశీలించిన కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు

అనంతపురం (చైతన్యరథం): జిల్లా కేంద్రంలో కూటమి రెండేళ్ల సుపరిపాలనపై విజయోత్సవ సభ నిర్వహిస్తున్న సందర్భంగా స్థానిక కక్కలపల్లి క్రాస్ వద్ద నీలం రాజశేఖర్ రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద సభ ఏర్పాట్లను ఆర్థిక మంత్రి కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణశ్రీ తో కలిసి పరిశీలించిన అనంతపురము జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు నిర్వహించే సభలో వేదిక ఏర్పాట్లు పరిశీలించారు. సభా ప్రాంగణం, హాజరైన వారికి భోజన వసతి, పార్కింగ్ ఏర్పాట్లను సమీక్షించారు. కూటమి నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పూల నాగరాజుతో పాల్గొన్నారు. ఏపీ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ జి. వెంకటశివుడు యాదవ్, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దిన్, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి తదితరులు పాల్గొన్నారు












# 2029 ఎన్నికల్లో విజయమే మన లక్ష్యం

## కూటమితోనే రాష్ట్ర ప్రగతి కొనసాగింపు... వర్జీనియా ఆత్మీయ సమావేశంలో నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్

**వాషింగ్టన్:** 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేద్దామని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పిలుపునిచ్చారు. అమెరికా రాజధాని ప్రాంతంలోని వర్జీనియా వేదికగా జరిగిన ప్రవాస తెలుగు వారి ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమితోనే ఏపీ ప్రగతి కొనసాగుతోందన్నారు. తెలుగు నేలపై 2024 ఎన్నికల విజయం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకున్న ప్రతి తెలుగువాడిదన్నారు. ఈ విజయంలో ప్రవాసుల కృషిని చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ప్రస్తావిస్తుంటారన్నారు. కూటమి ప్రభుత్వం, సమర్ధ నాయకత్వంలో రాష్ట్రం పలు రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యా రంగంలో నూతన సంస్కరణలకు ఇటీవలి పదో తరగతి ఫలితాలే నిదర్శనమన్నారు. ప్రజాభిమానం తోడుగా నగరి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి తన తండ్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు నుంచి ఈనాటి వరకు దశాబ్దాలుగా విలువలతో ప్రజా సేవలో ముందుకు సాగుతున్నామన్నారు. 2024 ఎన్నికల్లో ప్రవాస తెలుగు వారి పాత్ర, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి, సమర్ధ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ సహకారంపై అభిప్రాయలు, ఆలోచనలు పంచుకున్నారు. మాగులూరి భానుప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభలో అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన మాట్లాడుతూ గాలి ముద్దుకృష్ణమనాయుడు రాజకీయ జీవితం మార్గదర్శకమని, యువ శాసనసభ్యునిగా ప్రజాసేవలో భానుప్రకాష్ వారసత్వాన్ని, విజయాన్ని కొనసాగించాలన్నారు. చంద్రబాబునాయుడు, లోకేష్ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ విజయమే తమకు శిరోధార్యమన్నారు. సమన్వయకర్త మాగులూరి భానుప్రకాష్, యాష్ బొద్దులూరి, సుధీర్ కొమ్మి మాట్లాడుతూ మాతృభూమి, మాతృ భాష రెండు కళ్లుగా ప్రవాస తెలుగు వారు పనిచేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తమ వంతు సహకారం, తోడ్పాటు ఎల్లప్పుడూ అందిస్తామని... ఎన్నికల్లో విజయమే నేడు జరుగుతున్న అభివృద్ధికి కొనసాగింపు అన్నారు. కార్యక్రమంలో సాయిశ్రీనివాసరెడ్డి భూమిరెడ్డి, సత్యనారాయణరాజు, మాధవనాయుడు బోయెల్ల, ప్రదీప్ గుత్తా, సీతారామారావు యెండూరి, చంద్రనాథ్, వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు సామినేని, అమరలింగం, సుదర్శన్, సుబ్బారెడ్డి, సుబ్బారావు, వీరభద్రరావు, సురేష్, భిక్షపతి, శంకరరావు, పలువురు ప్రవాస తెలుగువారు పాల్గొన్నారు.

# అమెరికాలో మెరిసిన తెలుగు తేజం

**ప్రపంచవ్యాప్తంగా తాగునీటి ఎద్దడి పెరుగుతున్న తరుణంలో అమెరికాలో నివసిస్తున్న 11ఏళ్ల అమ్మాయి నీటి పొదుపుపై అద్భుతమైన పోరాటం చేస్తోంది. తన వినూత్న ఆలోచనలతో యూకే పార్లమెంట్, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికల దృష్టిని ఆకర్షించిన ఆ బాలికే నిత్య తమ్మన.**

**నిత్య కుటుంబం స్వస్థలం విజయవాడ. ప్రస్తుతం అమెరికాలో స్థిరపడింది. నిత్య తండ్రి వంశీ సైబర్ సెక్యూరిటీ రంగంలో రెండు సంస్థలను నిర్వహిస్తుండగా తల్లి లక్ష్మి క్వాలిటీ అనలిస్ట్‌గా పనిచేస్తున్నారు.**

**నిత్య అన్నయ్య నిహాల్ వెయ్యి మంది వాలంటీర్లతో కలిసి పాత బ్యాటరీలను రీసైకిల్ చేసి 'గిన్నిస్ రికార్డు' సృష్టించాడు. కుటుంబంలోని స్ఫూర్తితో నిత్య సమాజంలో ఏదైనా మార్పు తీసుకురావాలని ఆశించింది. ఒకరోజు ఇంట్లో గమనించిన ఒక సాధారణ విషయమే ఆమె ప్రయాణానికి పునాదిగా మారింది.**

- 11ఏళ్ల వయసులోనే పెద్ద ఆలోచన
- నీటి ఎద్దడి సమస్యకు పరిష్కారం
- 'యంగ్ ఇన్వెంటర్'గా నిత్య తమ్మన సరికొత్త చరిత్ర
- రూ.33 లక్షల బహుమతి సొంతం

**ఫ్లింట్, మిచిగాన్:** చిన్న వయసులోనే పెద్ద ఆలోచనతో అడుగులు వేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని విజయవాడకు చెందిన 11 ఏళ్ల తెలుగమ్మాయి నిత్య తమ్మన నిరూపించింది. అమెరికాలోనే ఎంతో గుర్తింపు ఉన్న యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల పోటీ 'మోట్ మిలియన్ డాలర్ ఛాలెంజ్'లో జాతీయ విజేతగా నిలిచి నిత్య సరికొత్త చరిత్ర సృష్టించింది. అమెరికాలో ఐదు నుంచి ఎనిమిదవ తరగతి విద్యార్థులు మొత్తం 50 రాష్ట్రాల నుంచి ఈ పోటీలో పాల్గొన్నారు. 5,300 మందికి పైగా పోటీదారులతో తలపడి పలు రౌండ్ల కఠినమైన వడపోత తర్వాత మిచిగాన్‌లో జరిగిన చివరి రౌండ్ ముఖాముఖి పోటీల్లో నిత్య అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీల ద్వారా ఆమె మొత్తం 40250 డాలర్లు (సుమారు ముప్పై మూడు లక్షల రూపాయలకు పైగా) బహుమతి మొత్తాన్ని సొంతం చేసుకుంది. "సాధారణంగా మనం షవర్ స్నానం చేసేటప్పుడు నీళ్లు వేడిగా వచ్చేంతవరకు ముందుగా వచ్చే చల్లటి నీటిని వృథాగా వదిలేస్తుంటాం. ఇది కేవలం కొన్ని నిమిషాల పాటే అయినా దీనివల్ల ఒక్కో కుటుంబం ఏడాదికి కనీసం 80వేల లీటర్ల నీటిని వృథా చేస్తోంది." అని నిత్య వివరించింది.





మనదేశంలోని బెంగళూరు వంటి నగరాల్లో ఇప్పటికే 50 శాతానికి పైగా బావులు ఎండిపోయాయని, ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందికి కనీసం తాగునీరు కూడా దొరకడం లేదని తెలుసుకున్న నిత్య ఈ సమస్యకు పరిష్కారం వెతకాలని నిశ్చయించుకుంది. తన తండ్రి ఇచ్చిన ప్రోత్సాహంతో "సేవ్ డ్రాప్" అనే లాభాపేక్ష లేని సంస్థను స్థాపించి పిల్లలందరినీ భాగస్వామ్యం చేస్తూ ఒక పెద్ద ఉద్యమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రకృతిని చూసి నేర్చుకున్న విషయాలతో ఆమె స్వయంగా ఒక సరికొత్త నీటి శుద్ధి పరికరాన్ని తయారుచేసింది. ప్రయోగశాల పరీక్షల్లో నీటిలోని ప్రమాదకరమైన సీసం వంటి విషపూరిత లోహాలను ఇది పూర్తిగా తొలగించి నీటిని స్వచ్ఛంగా మారుస్తుందని రుజువైంది. కేవలం పరికరాల తయారీకే పరిమితం కాకుండా, హోటళ్లు మరియు రెస్టారెంట్లలో నీటి వృథాను అరికట్టేందుకు 'సగం గ్లాసు నీరు మాత్రమే ఇవ్వండి' అనే సామాజిక ప్రచారాన్ని కూడా ఆమె విజయవంతంగా పడుపుతోంది. దీంతో పాటు నీటి పొదుపును పెంచేలా మోటార్ పంపుల వాడకంపై చట్టపరమై నిబంధనలు తేవడానికి కూడా ఆమె తన వంతు ప్రయత్నం చేస్తోంది.




చిన్న వయసులోనే పర్యావరణం, సమాజం పట్ల నిత్య చూపిన బాధ్యత, సాధించిన ఈ ఘన విజయం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ ఎంతో గర్వ కారణంగా నిలిచింది. ఒక పక్క సైన్స్ ఆవిష్కరణ, మరోపక్క సామాజిక మార్పును కలిపి నిత్య సాగిస్తున్న ఈ ప్రయాణం రేపటి తరానికి గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుంది.

# భారత్ పర్యటనకు చైనా విదేశాంగమంత్రి

## భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు నిర్ణయం

చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత్‌లో పర్యటించనున్నారు. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇచ్చిన ఆహ్వానం మేరకు వాంగ్ భారత పర్యటనకు వస్తున్నట్లు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. జూన్ 22 నుంచి 23 వరకు ఈ పర్యటన కొనసాగుతుంది. భారత్ ఆతిథ్యమిస్తున్న 16వ బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల, ఉన్నత ప్రతినిధుల సమావేశానికి వాంగ్ యీ హాజరవుతారు.



వాంగ్ యీ గతేడాది కూడా న్యూఢిల్లీని సందర్శించి, 24వ ప్రత్యేక ప్రతినిధుల సమావేశంలో భాగంగా అజిత్ దోవల్‌తో చర్చలు జరిపారు. ఆ సమావేశంలో, భారత్–చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సామరస్యాలు కొనసాగుతున్నాయని ఇరుపక్షాలు అభిప్రాయపడ్డాయి. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడాలంటే సరిహద్దుల్లో స్థిరత్వాన్ని కాపాడుకోవడం ఎంతో కీలకమని ఇరువురు పునరుద్ఘాటించారు.





# మైనర్లతో శారీరక సంబంధం

## క్షమార్హం కాదు: కేరళ హైకోర్టు తీర్పు

టీనేజీలో సాగే ప్రేమకథలు, మైనర్లతో కూడిన శారీరక సంబంధాలపై కేరళ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పరస్పర అంగీకారంతో ప్రేమించుకున్నప్పటికీ, మైనర్లతో లైంగిక సంబంధాలు పెట్టుకుంటే 'పోక్సో' చట్టం నుంచి ఎలాంటి మినహాయింపు లభించదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, టీనేజర్ల మనస్తత్వం, ఆ వయసులో వచ్చే హార్మోన్ల మార్పులను పరిగణనలోకి తీసుకుంటూ.. నిందితుడి భవిష్యత్తు పూర్తిగా నాశనం కాకూడదనే ఉద్దేశంతో శిక్షా కాలాన్ని తగ్గిస్తూ వినూత్న నిర్ణయం తీసుకుంది. 2017లో 19 ఏళ్ల ఒక యువకుడు, 14 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమ పేరుతో తీసుకెళ్లాడు. ఈ కేసును విచారించిన ట్రయల్ కోర్టు సదరు యువకుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. దీనిపై నిందితుడు హైకోర్టును ఆశ్రయించగా, జస్టిస్ పీజీ అజిత్‌కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసులో కీలక వ్యాఖ్యలు చేస్తూ తీర్పును వెలువరించింది. మైనర్ల 'అంగీకారానికి' చట్టబద్ధత లేదని చెప్పిన కోర్టు.. 'మేము ఇద్దరం ప్రేమించుకున్నాం.. ఇష్టపూర్వకంగానే కలిసున్నాం' అని చెబితే చట్టం ఒప్పుకోదని స్పష్టం చేసింది. చట్టం ప్రకారం మైనర్ల అంగీకారానికి ఎటువంటి చట్టబద్ధత లేదని, కాబట్టి అది కచ్చితంగా పోక్సో చట్టం కింద నేరమే అవుతుందని తేల్చి చెప్పింది. టీనేజీలో ఉండే ఉడుకు రక్తం, శరీరంలో వచ్చే హార్మోన్ల మార్పుల వల్లే యువత విచక్షణ కోల్పోయి, ఆవేశంలో ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటుందని కోర్టు అభిప్రాయపడింది. ఇదే సందర్భంలో నిందితుడు ప్రొఫెషనల్ క్రిమినల్ కాదని కోర్టు గుర్తించింది. జైలు శిక్ష కారణంగా అతని జీవితం, భవిష్యత్తు పూర్తిగా నాశనం కాకూడదని భావించిన న్యాయస్థానం.. ట్రయల్ కోర్టు విధించిన 10 ఏళ్ల కఠిన కారాగార శిక్షను 4 ఏళ్లకు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయా అనే ప్రశ్నకు కేంద్ర పెట్రోలియందేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయా అనే ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ సమాధానమిచ్చారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ..

## పెట్రో ధరలు తగ్గవు

వెంటనే దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించలేమని స్పష్టం చేశారు. ఇక, ధరల తగ్గింపు విషయంపై పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ కూడా తాజాగా స్పందించారు. హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకున్నప్పటికీ, తక్కువ ధరకు లభించే ముడి చమురు భారత్‌కు వచ్చేందుకు సమయం పడుతుందన్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా దేశంలోని చమురు కంపెనీలు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయన్నారు. అలాగే చమురుపై ఎక్సైజ్ సుంకం తగ్గింపు కారణంగా కేంద్రం రూ.12 వేల కోట్ల ఆదాయం కోల్పోయిందన్నారు. ఈ నేపథ్యంలో ధరల తగ్గింపు వెంటనే అమల్లోకి వచ్చే అవకాశం లేదన్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

## బొలెరో లోయలోపడి ఏడుగురు మృతి



చంబా జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఛత్రుండ్ వద్ద మస్రుండ్, చంబా రహదారిపై బొలెరో వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో తీవ్ర విషాదం నెలకొంది. మృతుల్లో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. బుధవారం నాడు కుథేడ్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం కాకదోతలో జరిగిన ముండన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లింది. వేడుకలో పాల్గొన్న అనంతరం అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణమైంది. అయితే, ఛత్రుండ్ వద్దకు రాగానే బొలెరో ప్రమాదవశాత్తూ అదుపుతప్పింది. కొండ ప్రాంతం కావడంతో వాహనం లోయలో పడిపోయింది. దీంతో డ్రైవర్‌తో పాటు బాధిత కుటుంబానికి చెందిన మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ప్రమాదం గురించి తమకు ఈరోజు గురువారం ఉదయం సమాచారం అందిందని జిల్లా అదనపు ఎస్పీ దినేశ్ శర్మ తెలిపారు. పోలీసు బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయని చెప్పారు. స్థానికుల సహాయంతో మృతదేహాలను వెలికితీసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం చంబా ఆస్పత్రికి తరలించినట్లు అదనపు ఎస్పీ దినేశ్ శర్మ తెలిపారు. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతిచెందారని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కాగా, ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మరణించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు కుథేడ్ గ్రామస్థులు కన్నీటిపర్యంతమవుతున్నారు.



# కస్టోడియల్ మరణాలపై హైకోర్టు సంచలన తీర్పు!

## నిందితులను కొట్టి చంపిన ఖాకీలపై విచారణకు ముందస్తు అనుమతి అసరం లేదు

కస్టోడియల్ మరణాలపై మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. నిందితులను కస్టడీలో కొట్టి చంపడం పోలీసుల 'అధికారిక విధి' కాదని తేల్చి చెప్పింది. నిందితులైన పోలీసులను శిక్షించేందుకు ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు ఇండోర్ జిల్లా కోర్టు ఉద్యోగి పంకజ్ వైష్ణవ్ కస్టోడియల్ డెత్ కేసులో పోలీసుల పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ గజేంద్ర సింగ్ సంచలన ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా కస్టోడియల్ మరణాలపై హైకోర్టు ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సభ్య సమాజంలో కస్టోడియల్ మరణాలు అత్యంత ఘోరమైన నేరాలని మధ్యప్రదేశ్ హైకోర్టు అభిప్రాయపడింది. థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, రికార్డులు ఫోర్జరీ చేయడం పోలీసుల విధి నిర్వహణ కిందికి రావని ఈ సందర్భంగా పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగుల ముందస్తు అనుమతి నిబంధన ఈ కేసులో వర్తించదని వెల్లడించింది. భోపాల్ ఎయిమ్స్ ఆస్పత్రి పోస్టుమార్టం నివేదికలో బాధితుడిపై పోలీసుల హింస నిజమేనని తేలిందని కోర్టు ప్రస్తావించింది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే పోలీసులకు రక్షణ కవచాలు ఉండవని స్పష్టం చేసింది. విచారణకు ముందస్తు అనుమతి అవసరం లేదన్న కోర్టు తీర్పుతో నిందితులైన పోలీసులపై విచారణకు మార్గం సుగమమైంది. ఇండోర్‌లోని జిల్లా కోర్టులో క్లాస్ ఫోర్ ఉద్యోగిగా పంకజ్ వైష్ణవ్ (24) పని చేసేవారు. 2015 డిసెంబర్‌లో ఓ స్కూటర్ దొంగతనం చేసినట్లు వైష్ణవ్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు డిసెంబర్ 19న ఇండోర్‌లోని ఎంజీ పోలీస్ స్టేషన్‌కు అతన్ని తీసుకెళ్లారు. అదే రోజు రాత్రి పోలీసుల అదుపులో ఉండగానే వైష్ణవ్ ప్రాణాలు కోల్పోయాడు. విచారణ సందర్భంగా వైష్ణవ్‌ను పోలీసులు విపరీతంగా కొట్టడంతోనే మృతిచెందినట్లు ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ కేసు సంచలనం సృష్టించగా.. సీఐడీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు కానిస్టేబుళ్లతో పాటు అప్పటి స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్ ఎంఏ సయ్యద్‌పై ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుపై ట్రయల్ కోర్టు విచారణ చేపట్టింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 197 కింద రక్షణ కల్పించాలన్న పోలీసుల అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీనిపై నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ విధుల్లో భాగంగానే విచారణ చేశారని, ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి లేకుండా విచారణ జరపలేరని పోలీసులు తరఫు న్యాయవాది వాదించారు. అయితే ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులనే తాజాగా హైకోర్టు సమర్థించింది. పోలీసుల రివిజన్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

చైతన్యరథం

# హమ్మయ్య... హోర్ముజ్ తెరుచుకుంటోంది!



## శాంతి ఒప్పందాలపై అమెరికా ఇరాన్ సంతకాలు

శాంతి ఒప్పందంపై అమెరికా, ఇరాన్ దేశాలు సంతకాలు చేశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ శాంతి ఒప్పందంపై డిజిటల్‌గా సంతకాలు చేశారు. నిన్నటి నుంచే శాంతి ఒప్పందం అమల్లోకి వచ్చింది. 3 నెలల పాటు సాగిన యుద్ధం ముగియటంతో పాటు.. అతి త్వరలో హోర్ముజ్ జలసంధి తెరుచుకోనుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జీ7 సదస్సులో పాల్గొనడానికి ఫ్రాన్స్ వెళ్లారు. బుధవారం ఫ్రాన్స్‌లోని వర్సైల్లెస్ ప్యాలెస్ లోపల శాంతి ఒప్పందంపై సంతకం చేశారు. శాంతి ఒప్పందంపై సంతకం చేసిన విషయాన్ని డొనాల్డ్ ట్రంప్ స్వయంగా మీడియాకు వెల్లడించారు. ప్యాలెస్ నుంచి బయటకు వెళ్లిపోతున్న సమయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'సంతకం చేయటం అయిపోయింది. ఇప్పుడే వర్సైల్లెస్‌లో ఒప్పందంపై సంతకం చేశాను' అని చెప్పుకొచ్చారు. ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘేయ్ ప్రభుత్వ అధికారిక వార్తా సంస్థ 'ఇస్లామిక్ రిపబ్లిక్ న్యూస్ ఏజెన్సీ' తో మాట్లాడుతూ.. 'రెండు దేశాల అధ్యక్షుల సంతకాలతో ఇస్లామాబాద్ అవగాహన ఒప్పందం జరిగింది. ఇప్పుడు ఈ ఒప్పందం అమలును పరిశీలించాల్సిన సమయం వచ్చింది' అని అన్నారు.

### మాట తప్పితే బాంబులు వేస్తాం

శాంతి ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ సంచలన కామెంట్లు చేశారు. శాంతి ఒప్పందానికి ఇరాన్ కట్టుబడి ఉండకపోతే ఆ దేశంపై మళ్లీ బాంబులు వేస్తామని హెచ్చరించారు. 'అవగాహన ఒప్పందం (ఎంవోయూ) ఫైనల్ కాదు. అది నాకు నచ్చకపోయినా, వాళ్లు (ఇరాన్) దానికి కట్టుబడి ఉండకపోయినా.. మేము మళ్లీ ఇరాన్‌పై బాంబులు వేస్తాం. ఎందుకంటే ఇరాన్ గత 47 ఏళ్లుగా మోసం చేస్తూనే ఉంది' అని అన్నారు.

# ఇజ్రాయెల్‌కు తప్పిన అణుబాంబు ముప్పు : ట్రంప్ విశ్లేషణ

అమెరికా ఇరాన్ దేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందం ఇజ్రాయెల్‌కు ఉన్న అతిపెద్ద భద్రతా ప్రమాదాన్ని(అణ్వాయుధ ముప్పు) తొలగిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ ఒప్పందంతో ఇజ్రాయెల్‌కు ఇరాన్ నుంచి అణు దాడి జరిగే ప్రమాదం తగ్గిపోయిందని చెప్పారు. ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో జరిగిన సంభాషణను అగ్రరాజ్య అధ్యక్షుడు వెల్లడించారు. జీ7 సదస్సు కోసం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ట్రంప్ మాట్లాడుతూ.. 'బీబీ(నెతన్యాహూ).. ఒకసారి ఆలోచించండి. మీరు కోరుకున్న అత్యంత ముఖ్యమైన అంశమిదే. ఇక మీ దేశంపై అణు బాంబు ముప్పు ఉండదు. ఇరాన్ ఒకే ఒక్క అణు బాంబును ఇజ్రాయెల్ మధ్యలో ప్రయోగించినా దేశం తీవ్ర ప్రమాదంలో పడేది. ఇప్పుడు ఆ ప్రమాదం తొలగిపోయింది' అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంతో ఇజ్రాయెల్ సంతృప్తిగా ఉందని పేర్కొన్నారు. అగ్రరాజ్యం మద్దతు లేకుండా ఇజ్రాయెల్ భద్రత సాధ్యంకాదన్న ట్రంప్.. తాను అధ్యక్షుడిగా తీసుకున్న నిర్ణయాలు ఆ దేశానికి ఎన్నో ప్రయోజనాలు చేకూర్చాయని చెప్పుకొచ్చారు. అమెరికా ఇరాన్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం.. ఇరాన్ తన అధిక సాంద్రత కలిగిన యురేనియం నిల్వలను తగ్గించేందుకు అంగీకరించింది. అలాగే అమెరికా మద్దతుతో అమలులో ఉన్న కొన్ని ఆంక్షలను సడలించే అంశాలూ ఇందులో ఉన్నాయి. భవిష్యత్తులో ఇరాన్ అణు కార్యక్రమంపై తుది నిర్ణయం తీసుకునేందుకు 60 రోజుల చర్చల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు సమాచారం. అయితే.. ఈ ఒప్పందంలో లెబనాన్ భౌగోళిక సమగ్రతకు సంబంధించిన అంశం మాత్రం చర్చనీయాంశమైంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు, హెజ్‌బొల్లాతో ఘర్షణల నేపథ్యంలో ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇజ్రాయెల్ మాత్రం తన భద్రత కోసం అవసరమైన చర్యలు తీసుకునే హక్కు తమకే ఉందని స్పష్టం చేస్తోంది. మరోవైపు.. లెబనాన్ నుంచి తమ దళాలను ఉపసంహరించుకునేదే లేదని నెతన్యాహూ స్పష్టం చేశారు. తాను ప్రధానిగా ఉన్నంతవరకు ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదని ఆయన ప్రకటించారు. దీంతో ఇజ్రాయెల్‌లో రాజకీయ చర్చలు ముదురుతున్నాయి. ఆ దేశ మాజీ ప్రధాని ఎహూద్ బరాక్.. నెతన్యాహూ తీరుపై మండిపడ్డారు. నెతన్యాహూ నిర్ణయాలు, ట్రంప్‌పై ప్రభావం చూపేందుకు చేసిన ప్రయత్నాల కారణంగానే ఇజ్రాయెల్ ఇప్పుడీ పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు.



# అమెరికాలో గుర్రపు బగ్గీపై నుండి పడి భారతీయ యువకుడి దుర్మరణం



అమెరికాలో పర్యటించడానికి వెళ్లిన ఓ భారతీయ యువకుడి జీవితం అర్ధాంతరంగా ముగిసిపోయింది. న్యూయార్క్ సిటీలో చోటుచేసుకున్న గుర్రపు బగ్గీ ప్రమాదంలో యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. గుర్రపు బగ్గీ పైనుంచి కిందపడ్డ యువకుడు తీవ్రగాయాలతో కన్నుమూశాడు. బుధవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. భారత దేశానికి చెందిన 18 ఏళ్ల రోమాంచ్ మహాజన్ ఫ్యామిలీతో కలిసి అమెరికా పర్యటనకు వెళ్లాడు. బుధవారం రోమాంచ్ ఫ్యామిలీ న్యూయార్క్ సిటీలో పర్యటించింది. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో సెంట్రల్ పార్కులో మహాజన్ కుటుంబం గుర్రపు బగ్గీ ఎక్కింది. గుర్రపు బగ్గీలో కూర్చున్న తర్వాత ఫ్యామిలీ మొత్తం ఫొటో తీసుకోవాలని అనుకుంది. దీంతో గుర్రపు బగ్గీ డ్రైవర్ ఫ్యామిలీ ఫొటో తీయడానికి కిందకు దిగాడు. గుర్రానికి ఏమైందో ఏమో తెలీదు కానీ, డ్రైవర్ కిందకు దిగగానే ముందుకు పరుగులు పెట్టింది. గుర్రం పరుగులు తీస్తున్న వేగానికి బగ్గీ అటు, ఇటు ఊగటం మొదలెట్టింది. లోపల ఉన్న మహాజన్ కుటుంబసభ్యులు భయంతో అరవసాగారు. ఈ నేపథ్యంలోనే రోమాంచ్ మహాజన్ తల్లి గుర్రపు బగ్గీ నుంచి కిందపడిపోయింది. తల్లిని కాపాడటం కోసం రోమాంచ్ మహాజన్ వెంటనే కిందకు దూకాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబసభ్యులు అతడిని దగ్గరిలోని ఆస్పత్రికి తరలించారు. రోమాంచ్ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి మీడియాతో మాట్లాడుతూ.. 'సాధారణంగా గుర్రపు బగ్గీ డ్రైవర్లు కిందకు దిగకూడదు. ఆ గుర్రం పార్కులోకి వచ్చి కేవలం 6 నెలలు మాత్రమే అయింది. మహాజన్ ఫ్యామిలీ ఫొటో తీయడానికి డ్రైవర్ కిందకు దిగాడు. డ్రైవర్లు అలా చేయకూడదు. గుర్రం భయంతో పరుగులు పెట్టింది. అందులోని జనం కిందపడిపోయారు' అని చెప్పాడు.

# ప్రముఖ హాలీవుడ్ నటి డేవే కన్నుమూత



ప్రముఖ హాలీవుడ్ నటి డేవే ఛేజ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మంగళవారం ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని డేవీ ఛేజ్ మేనేజర్ జాన్ రయాన్ జూనియర్ బుధవారం ధ్రువీకరించారు. డేవే ఛేజ్ పోషకాహార లోపం కారణంగా కొద్దిరోజుల క్రితం ఆస్పత్రిలో చేరారు. మెనింజైటిస్ రావటంతో ఆమె ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. ఆ అనారోగ్యం బ్లడ్‌స్ట్రీమ్ ఇన్‌ఫెక్షన్‌తో పాటు సెప్సిస్‌కు దారితీయటంతో పరిస్థితి మరింత దిగజారింది. డాక్టర్లు ఆమెను కాపాడ్డానికి చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. చికిత్స పొందుతూ మంగళవారం కన్నుమూశారు. డేవే ఛేజ్ మేనేజర్ జాన్ రయాన్ జూనియర్ మీడియాతో మాట్లాడుతూ.. 'తను చాలా గొప్ప మనిషి. ఆమెకు పిల్లులంటే చాలా ఇష్టం. పిల్లుల సంరక్షణ కోసం మాతో పాటు కలిసి పనిచేస్తోంది. ఛేజ్ ఒంటరిగా ఉండటానికి ఇష్టపడేది. ఆమె హాలీవుడ్ సినిమాలకు అంతగా ప్రాధాన్యం ఇచ్చేది కాదు. ఛేజ్ తరచుగా లాస్ వెగాస్‌లోని తన ఇంటికి వెళ్లి నెలల పాటు ఏకాంతంగా గడిపేది. చిన్న, ఇండిపెండెంట్ సినిమాల్లో నటించడం కోసం పెద్ద బ్యానర్ల సినిమాలను కాదంది. ఆమెకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, ఫేమస్ అవ్వాలన్న ఉద్దేశం లేదు' అని అన్నారు.

### డేవే ఛేజ్ సినిమా ప్రస్థానం..

ఛేజ్ 1998లో 'సబ్రినా ది టీనేజ్ విచ్' టెలివిజన్ షోతో యాక్టింగ్ ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. 2001లో విడుదలైన 'డోనీ డార్కో' సినిమాతో హాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. 2002లో విడుదలైన 'ది రింగ్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2016 వరకు సినిమాల్లో నటించారు. 'అమెరికన్ రొమాన్స్' ఆమె నటించిన చివరి చిత్రం. ఛేజ్ ఓ వైపు సినిమాలు చేస్తూనే మరో టెలివిజన్ షోలు కూడా చేశారు. 2015లో 'కిల్లర్ క్రష్' షోలో చివరగా కనిపించారు. 2016 నుంచి నటనకు దూరంగా ఉంటున్నారు.

# దద్దరిల్లిన రష్యా రాజధాని

## మాస్కోపై డ్రోన్లతో విరుచుకుపడిన ఉక్రెయిన్



రష్యా రాజధాని మాస్కో మరోసారి ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో దద్దరిల్లింది. ఉక్రెయిన్ నిర్వహించిన భారీ డ్రోన్ దాడిలో మాస్కోలోని కీలక చమురు శుద్ధి కేంద్రం దెబ్బతింది. అత్యంత ముఖ్యమైన ఇంధన శుద్ధి కేంద్రాలలో ఒకటి అయిన కపోట్న్యా ఆయిల్ రిఫైనరీపై ఉక్రెయిన్ డ్రోన్‌లు దాడి చేశాయి. ఆ దాడికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలలో, ఇంధన నిల్వ ట్యాంక్ వద్ద పేలుడు సంభవించడం కనబడుతోంది. ఆ తీవ్రతకు ట్యాంక్ పైకప్పు గాలిలోకి ఎగిరిపోయింది. ఆ తర్వాత రిఫైనరీ నుంచి మంటలు, నల్లటి పొగ పైకి లేవడం కనిపించింది. 'ఈ ఉదయం మాస్కో ఆయిల్ రిఫైనరీలోని ఒక ట్యాంక్‌ను ఉక్రేనియన్ డ్రోన్ ఢీకొట్టింది. ఆ ట్యాంక్ మూత వందల అడుగుల ఎత్తుకు ఎగిరిపడింది' అని సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్‌లో పేర్కొన్నారు

# భారత క్రికెట్‌లో సరికొత్త పేస్ గుర్రం..గుర్నూర్ బ్రార్

ప్రస్తుతం భారత క్రికెట్‌లో సరికొత్త పేస్ సంచలనం గుర్నూర్ బ్రార్ దూసుకుపోతున్నాడు. నిలకడగా 145+ కి.మీ. వేగంతో బంతులు వేయడం అతని ప్రత్యేకత. లైన్ అండ్ లెంగ్త్ విషయంలోనూ పర్‌ఫెక్ట్‌గా రాణిస్తున్న ఈ యువ పేసర్.. తాను దేశవాళీ క్రికెట్ నుంచి నేర్చుకున్న పాఠాలే అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించడానికి ఎంతో దోహదపడ్డాయని వ్యాఖ్యానించాడు. ముఖ్యంగా 'ఇండియా ఎ' జట్టుతో కలిసి చేసిన ప్రయాణమే తనకు బాగా కలిసివచ్చిందని తెలిపాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో అరంగేట్రం చేసిన గుర్నూర్ బ్రార్.. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనే ఆరు వికెట్లు పడగొట్టి టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు.

**"ఇండియా ఎ" ప్రయాణం**

**ఒక పెద్ద ప్లస్ పాయింట్**

"భారత్ ఎ సెటప్ నాకు ఒక పెద్ద ప్లస్ పాయింట్ అయింది. దులీప్ ట్రోఫీ, ఇరానీ ట్రోఫీ, రంజీ ట్రోఫీల్లో మంచి ప్రదర్శన చేయడంతోనే నాకు 'ఇండియా ఎ' నుంచి పిలుపు వచ్చింది. దేశవాళీ క్రికెట్‌లో ఎలాగైతే బౌలింగ్ చేశానో... అలాగే భారత్ 'ఎ' తరపున కూడా బంతిని విసిరాను. హార్డ్ లెంగ్త్‌తో బంతిని స్వింగ్ చేయగలిగాను. ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాక కూడా అదే ప్రణాళికను అమలు చేస్తున్నాను."

"గత రెండు మ్యాచ్‌ల్లో నా ప్రదర్శన సంతృప్తినిచ్చినప్పటికీ ఇంకా మెరుగవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను. ఇంతకంటే బాగా బౌలింగ్ చేయగలనని నాకు తెలుసు. మేనేజ్‌మెంట్ కూడా నాపై ఎలాంటి కొత్త ఒత్తిడి తీసుకురాకుండా, కేవలం నా బలాన్ని నమ్మి బౌలింగ్ చేయమని చెప్పింది" అని గుర్నూర్ వివరించాడు.

ఐపీఎల్ అనుభవాల గురించి మాట్లాడుతూ... గుజరాత్ టైటాన్స్ జట్టులో ఉండటం తనకు ఎంతో కలిసివచ్చిందని గుర్నూర్ బ్రార్ తెలిపాడు. ఆశిష్ నెహ్రా సర్, కగిసో రబడా, సిరాజ్ భాయ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ వంటి దిగ్గజ ఫాస్ట్ బౌలర్ల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పాడు.

వ్యూహాల మార్పు: ప్రతి క్రికెటర్ తమ అవకాశం కోసం ఎదురుచూస్తారని, తాను కూడా అలాగే ఓపికగా ఉన్నానని తెలిపాడు. మైదానంలో ఎప్పుడూ వేగాన్నే నమ్ముకోకూడదని, కొందరు బ్యాటర్లకు పేస్ అంటే ఇష్టముంటుందని, అలాంటప్పుడు పిచ్ సహకారం లేనప్పుడు ప్రత్యర్థిని బట్టి బౌలింగ్‌లో మార్పులు చేసుకోవాలని, బంతి స్వింగ్ కానప్పుడు వ్యూహం మార్చుకోవాలని గ్రహించినట్టు వివరించాడు.

**ఐపీఎల్ వేలంలో గుర్నూర్ బ్రార్:**

2023లో పంజాబ్ కింగ్స్ తరపున ఐపీఎల్‌లో అడుగుపెట్టిన గుర్నూర్... ఆ సీజన్లో కేవలం ఒకే ఒక్క మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత 2025 మెగా వేలంలో గుజరాత్ టైటాన్స్ జట్టు ఇతడిని రూ. 1.3 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే గత సీజన్లో మాత్రం అతనికి ఆడే అవకాశం దక్కలేదు. అయినప్పటికీ ఆ సమయంలో లభించిన అనుభవాన్ని ఉపయోగించుకుని ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై భారత్ తరపున సత్తా చాటుతున్నాడు.



# ఇంగ్లాండ్ సూపర్ విక్టరీ



క్రొయేషియాపై 4-2తో ఘన విజయం

ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్ ఎల్ ఓపెనింగ్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ టీమ్ అద్భుత ప్రదర్శన చేసింది. టెక్సాస్‌లోని డల్లాస్ స్టేడియం వేదికగా జరిగిన ఈ ఉత్కంఠభరిత పోరులో క్రొయేషియాపై 4-2 తేడాతో ఇంగ్లాండ్ ఘన విజయం సాధించి తమ వరల్డ్ కప్ ప్రస్థానాన్ని ఘనంగా ప్రారంభించింది. కొత్త హెడ్ కోచ్ థామస్ తుచెల్ నేతృత్వంలో ఇంగ్లాండ్‌కు ఇది తొలి మేజర్ టోర్నమెంట్ విజయం. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ కెప్టెన్ స్టార్ ఆటగాడు హ్యారీ కేన్ రెండు గోల్స్‌తో చెలరేగాడు. మ్యాచ్ 12వ నిమిషంలో లభించిన పెనాల్టీని గోల్‌గా మలిచి ఇంగ్లాండ్‌కు తొలి ఆధిక్యాన్ని అందించిన కేన్... ఆ తర్వాత 42వ నిమిషంలో హెడర్ ద్వారా మరో అద్భుత గోల్ చేశాడు. ఈ గోల్‌తో ఇంగ్లాండ్ తరపున అత్యధిక వరల్డ్ కప్ గోల్స్ (10 గోల్స్) చేసిన గ్యారీ లినెకర్ రికార్డును కేన్ సమం చేశాడు.

మరోవైపు ఇంగ్లాండ్ డిఫెన్స్ లోపాలను వాడుకుంటూ క్రొయేషియా మొదటి సగంలో గట్టి పోటీనిచ్చింది. 36వ నిమిషంలో మార్టిన్ బాతురినా, ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి పెటార్ ముసా గోల్స్ చేయడంతో తొలి సగం ముగిసేసరికి స్కోరు 2-2తో సమమైంది. ఇక రెండో సగంలో ఇంగ్లాండ్ ఆటతీరు పూర్తిగా మారిపోయింది. కోచ్ తుచెల్ ఇచ్చిన హాఫ్-టైమ్ స్పీచ్ జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపినట్టు తెలుస్తోంది. తెలుస్తుంది. దీంతో సెకండ్ హాఫ్ ప్రారంభమైన కేవలం రెండు నిమిషాలకే (47వ నిమిషంలో) యువ స్టార్ జూడ్ బెల్లింగ్‌హామ్ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో ఇంగ్లాండ్‌ను 3-2 ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత మ్యాచ్ ముగియడానికి మరో ఐదు నిమిషాలు ఉండగా (85వ నిమిషంలో), సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మార్కస్ రాష్‌ఫోర్డ్, బుకాయో సాకా అందించిన పాస్‌ను గోల్‌గా మలిచి ఇంగ్లాండ్ విజయాన్ని 4-2తో ఖాయం చేశాడు. దీంతో దాదాపు 15 ఏళ్ల తర్వాత ఒక స్టార్ జట్టును ఇంగ్లాండు జట్టు మట్టికరిపించింది. ఇక ఈ గ్రూప్‌లో ఇంగ్లాండ్ తమ తదుపరి మ్యాచ్‌లో ఘనాతో, క్రొయేషియా జట్టు పనామాతో తలపడనున్నాయి.

# ఐపీఎల్‌కు ఎండావాన సెగ

***2027 ఎడిషన్‌పై బీసీసీఐ కీలక నిర్ణయం***



వేసవిలో క్రీడా వినోదం పంచే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయానికి సిద్ధమవుతోంది. ప్రతి సీజన్నూ మార్చి నెలాఖరులో ప్రారంభించే బీసీసీఐ 2027 ఎడిషన్ విషయంలో ముందుచూపుతో వ్యవహరించాలనుకుంటోంది. సీజన్ మధ్యలో మండుటెండలు, అకాల వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులకు చెక్ పెట్టాలనే ఉద్దేశంతో ఐపీఎల్ 2027ను కాస్త ముందుగానే జరపాలని భావిస్తోంది. ఈ విషయమై ఐపీఎల్ వచ్చే సీజన్ షెడ్యూల్‌పై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా గురువారం హింట్ ఇచ్చేశారు.

'ఈ ఏడాది ఐపీఎల్ మార్చి 29(28)వ తేదీన ప్రారంభమైంది. అయితే మే రెండోవారం టోర్నీ సమయంలో వర్షాలుపడ్డాయి. ముందుస్తు వానల కారణంగా టోర్నీకి అంతరాయం కలిగింది. ఎండ తీవ్రతకు ఆటగాళ్లు, అభిమానులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ, ఐపీఎల్ కార్యనిర్వాహణ మండలి కీలక ఆలోచన చేస్తోంది. ఐపీఎల్ 2027ను మార్చి నెలాఖరున కాకుండా ముందుగానే జరపాలని భావిస్తున్నాం. మార్చి 10 నుంచి 15 మధ్య సీజన్‌ను ఆరంభించే అవకాశముంది' అని దేవజిత్ సైకియా వెల్లడించాడు. అంతేకాదు షెడ్యూల్‌ను ముందుకు జరిపాలని అభిమానుల నుంచి అభ్యర్థనలు వస్తున్నాయి. దాంతో మే 15కల్లా టోర్నీని ముగించాలని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఐపీఎల్ 19వ సీజన్ కాస్త ఆలస్యమైన విషయం తెలిసిందే.

# ఫుట్‌బాల్ ప్రపంచం మళ్లీ అదే తప్పు చేస్తోంది

**క్రీడాకారులకు రొనాల్డో స్ఫూర్తి : విరాట్ కోహ్లీ**

ఫిఫా ప్రపంచకప్ 2026లో ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన పోర్చుగల్ మొదటి మ్యాచ్‌లోనే అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ఆ దేశ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డోకు కెరీర్‌లో ఇదే చివరి వరల్డ్ కప్ కావడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అతడి అభిమానులు రొనాల్డో ఆటపై బాహాటంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆల్‌టైమ్ అత్యుత్తమ క్రీడాకారుల్లో రొనాల్డో బుధవారం జరిగిన ఫిఫా ప్రపంచ కప్ ప్రారంభ మ్యాచ్‌లో డీఆర్ కాంగోతో పోర్చుగల్ డ్రాతో సరిపెట్టుకోవడంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు.

**143 గోల్స్ చేసినా సామర్థ్యంపై అనుమానాలు**

పోర్చుగల్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న 41 ఏళ్ల రొనాల్డో తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోవడంతో అంతర్జాతీయంగా 143 గోల్స్ చేసి రికార్డు సృష్టించిన ఈ దిగ్గజం ఆటతీరుపై క్రీడా విశ్లేషకులతో పాటు అభిమానులు అతడి ఆట తీరుపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు అతడిని జట్టులోకి ఎందుకు ఎంపిక చేశారనే స్థాయి దాకా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే రొనాల్డో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న తరుణంలో తన కెరీర్ చివరి దశలో దాదాపు ఇలాంటి పరిస్థితులనే ఎదుర్కొన్న ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ మూడేళ్ల క్రితం ప్రపంచానికి చెప్పిన మాటలు ఈ సందర్భంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**ఫుట్‌బాల్ ప్రపంచం మళ్లీ అదే తప్పు చేస్తోంది**

సరిగ్గా ఇలాంటి విమర్శలనే తన కెరీర్‌లో ఎదుర్కొన్న కోహ్లీ రొనాల్డో విషయంలో ప్రపంచాన్ని హెచ్చరిస్తూ పలు సందర్భాల్లో తన మద్దతు చాటుకున్నాడు. రొనాల్డోను విమర్శిస్తూ ఫుట్‌బాల్ ప్రపంచం మళ్లీ అదే తప్పు చేస్తోందన్నారు. 2022లో ఖతార్ ప్రపంచకప్ నుంచి పోర్చుగల్ నిష్క్రమించినప్పుడు రొనాల్డో తీవ్ర నిరాశలో కూరుకుపోయి కన్నీళ్లు పెట్టుకున్నాడు. అప్పుడు కోహ్లీ స్ఫూర్తిదాయక సందేశాన్ని పోస్ట్ చేశాడు. 'డియర్ రొనాల్డో ఏ ట్రోఫీ లేదా టైటిల్ కూడా ఈ క్రీడకు మీరు చేసిన సేవను, ప్రపంచవ్యాప్తంగా క్రీడాభిమానులపై మీరు చూపిన ప్రభావాన్ని తగ్గించలేదు. ఆటపై మీకున్న మమకారం, జనం మిమ్మల్ని చూసినప్పుడు పొందే అనుభూతిని ఏ టైటిల్ వివరించలేదన్నారు. ప్రతిసారీ తన పూర్తిస్థాయిలో హృదయంతో ఆడే వ్యక్తికి ఇది నిజమైన ఆశీర్వాదం. ప్రపంచంలోని క్రీడాకారులందరికీ మీరు నిజమైన స్ఫూర్తి. నా దృష్టిలో మీరే ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ ప్లేయర్' అని కోహ్లీ పేర్కొన్నాడు. నలువైపుల ఉంచి విమర్శల దాడి కొనసాగుతుండంతో కింగ్ కోహ్లీ ఘాటుగానే స్పందించాడు.







రొనాల్డో రాణించకపోవడానికి అతడి సామర్థ్యం తగ్గడం కాదని, వేగవంతమైన యూరోపియన్ లీగ్‌ల్లో ఆడే సహచరులతో సరైన సమన్వయం లేకపోవడమేనని తన మద్దతు చాటిచెప్పాడు. కాగా రొనాల్డో, కోహ్లీ ఇద్దరూ తమ తమ క్రీడల్లో దిగ్గజాలే.. వారి కెరీర్‌లో ఇలాంటి విమర్శలను ఎదుర్కొని, తమ ఆటతోనే సమాధానం చెప్పినవారే. కోహ్లీ బ్యాట్‌తో చెలరేగి పరుగుల వరద సృష్టించి విమర్శకుల నోళ్లు మూయించాడో అలాగే రొనాల్డో కూడా రాణించి పోర్చుగల్‌కు వరల్డ్ కప్ అందివ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు.

చైతన్య రథం సినిమా

శుక్రవారం 19 జూన్ 2026 X


# డూప్ లేకుండా చేశా.. రక్తం కూడా వచ్చింది

### 'మా ఇంటి బంగారం' సమంత



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'మా ఇంటి బంగారం'. నందిని రెడ్డి దర్శకత్వంలో ఫ్యామిలీ యాక్షన్-కామెడీ డ్రామాగా రూపొందిన ఈ చిత్రం జూన్ 19 (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చెన్నైలో నిర్వహించిన ప్రీ-రిలీజ్ వేడుకలో సమంత పాల్గొని సినిమాలో తాను చేసిన రియలిస్టిక్ యాక్షన్ సీక్వెన్స్‌ల గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**గాల్లో ఎగరడాలు ఉండవు.. అన్నీ రియల్ స్టంట్స్!**

సినిమాలోని యాక్షన్ సీన్లు చాలా సహజంగా రావడం కోసం తాను పడిన కష్టాన్ని సమంత వివరించారు. "ఈ సినిమాలో ఎలాంటి స్లో-మోషన్ సీక్వెన్స్‌లు, గాల్లో ఎగిరే ఫైట్లు, అనవసర రపు బిల్డప్‌లు ఉండవు. ప్రతీదీ చాలా సహజంగా ఉంటుంది. సినిమాలో చూపించిన యాక్షన్ సన్నివేశాలన్నీ నిజమైనవి. వాటిలో నటిస్తున్నప్పుడు నాకు చాలా దెబ్బలు తగిలాయి, రక్తం కూడా వచ్చింది. ఎంత కష్టమైన సన్నివేశమైనా నేను డూప్ ఉపయోగించలేదు. అందుకే అవి అంత సహజంగా వచ్చాయి. ఈ ఫైట్స్ కచ్చితంగా అందరికీ నచ్చుతాయి" అని సమంత ధీమా వ్యక్తం చేశారు. తనకు డాన్స్ కంటే యాక్షన్ సన్నివేశాల్లో నటించడమే ఎక్కువ ఇష్టమని ఆమె తెలిపారు. సమంత తన సొంత బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రం U/A సర్టిఫికెట్ పొంది మరికొన్ని గంటల్లో థియేటర్లలోకి రానుంది.

**విజయ్ విజయం అకస్మాత్తుగా రాలేదు.. ఎన్నో ఏళ్ల కష్టం!**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను మర్యాదపూర్వకంగా కలవడంపై కూడా సమంత ఈ వేడుకలో స్పందించారు. "నేను ఇప్పటివరకు ఎవరిని కలిసినా ఇంత ఉత్సాహంగా, ఆసక్తిగా ఎదురుచూడలేదు. కానీ ఆయన్ను కలవడం కోసం చాలా ఆతృతగా ఎదురుచూశాను. ఆయన చాలా స్పెషల్. అనుకున్నది చేస్తారని నాకు ముందే తెలుసు. సినిమా సెట్‌లో ఉన్నప్పుడు కూడా ఆయన ఎప్పుడూ తన లక్ష్యం గురించే ఆలోచించేవారు. దానిపైనే దృష్టి పెట్టేవారు. ఆయనకు ఈ రాజకీయ విజయం అకస్మాత్తుగా వచ్చింది కాదు.. ఎన్నో ఏళ్ల కష్టం" అని సమంత కొనియాడారు. సమంత, విజయ్ కలిసి గతంలో మూడు సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# అంతర్జాతీయ వేదికపై 'బాహుబలి'

### ప్రెస్టీజియస్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు యానిమేషన్ చిత్రం

రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా దర్శకేంద్రుడు ఎస్ఎస్ రాజమౌళి ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించిన 'బాహుబలి' చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి సంచలనాలు సృష్టించిందో అందరికీ తెలిసిందే. దేశాలు, భాషల సరిహద్దులు దాటి మరీ ఈ చిత్రం అభిమానులను సొంతం చేసుకుంది. ఇప్పుడు మరోసారి 'బాహుబలి' పేరు అంతర్జాతీయ వేదికపై మార్మోగుతోంది. 'బాహుబలి' ఫ్రాంచైజీ కొనసాగింపులో భాగంగా వస్తున్న ప్రతిష్ఠాత్మక యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' (Baahubali: The Eternal War) సరికొత్త రికార్డు సృష్టించింది. ఫ్రాన్స్‌లో జరగబోయే ప్రెస్టీజియస్ 'అన్సీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్‌'లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ఈ చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. ఈ చిత్రానికి ఎస్ఎస్ రాజమౌళి సమర్పకుడిగా వ్యవహరిస్తుండడం విశేషం.

**రెండు నిమిషాల్లోనే టికెట్లు హాట్ కేకుల్లా**

ఈ నెల చివరి వారంలో ఫ్రాన్స్‌లోని అన్నీ నగరంలో ఈ చిత్రోత్సవాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి బుకింగ్స్ ప్రారంభించగా.. కేవలం రెండే



రెండు నిమిషాల్లో 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' టికెట్లన్నీ అమ్ముడైపోయాయి. గ్లోబల్ ఆడియన్స్‌లో 'బాహుబలి' ఫ్రాంచైజీకి ఉన్న క్రేజ్ ఇప్పటికీ ఏమాత్రం తగ్గలేదని అనడానికి ఈ ఘటనే నిదర్శనం.

**ఆస్కార్ చిత్రాల సరసన 'బాహుబలి'**

గతంలో 'స్పైడర్‌మ్యాన్ ఇన్ టు ది స్పైడర్ వర్స్'తో పాటు ఆస్కార్ అవార్డు గెలుచుకున్న 'ఫ్లో' వంటి పలు ప్రపంచ ప్రసిద్ధ యానిమేషన్ చిత్రాలు ఈ 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శితమయ్యాయి. ఇప్పుడు ఆ ప్రతిష్ఠాత్మక చిత్రాల సరసన 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' కూడా నిలిచి సత్తా చాటింది. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ యానిమేషన్ చిత్రానికి జీవన్ కృష్ణ దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. మొదటి భాగానికి సంబంధించిన టీజర్ ఇప్పటికే విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ మోస్ట్ అవైటెడ్ యానిమేషన్ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 2027 సంక్రాంతి రేసులో చిరంజీవి

### అనిల్ రావిపూడి సినిమాకు పోటీగా 'మెగా 158'



మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ బాబీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'మెగా 158' రెండో షెడ్యూల్‌కు రంగం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని అల్యూమినియం ఫ్యాక్టరీలో చిత్ర బృందం ప్రత్యేకంగా వేసిన భారీ సెట్‌లో ఈ కీలక షెడ్యూల్ మొదలుకానుంది. మెగాస్టార్ చిరంజీవి సెట్స్‌లోకి అడుగుపెట్టి షూటింగ్‌లో పాల్గొననున్నారు.అయితే ఈ షెడ్యూల్ లో మెగాస్టార్ ఇమేజ్‌కు తగ్గట్టుగా హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు కథకు కీలకమైన ఎమోషనల్ టాకీ పార్ట్‌ను కూడా తెరకెక్కించనున్నట్లు సమాచారం. దాదాపు నెల రోజులపాటు నాన్‌స్టాప్‌గా జరిగే ఈ షెడ్యూల్ కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు.

మరోవైపు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ట్రేడ్ వర్గాల్లో, అభిమానుల్లో విపరీతమైన బజ్ నెలకొంది. సంక్రాంతి 2027కానుకగా 'మెగా 158'ను ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ గట్టిగా డిసైడ్ అయ్యారు. ఈ సినిమాలో చిరంజీవి సరసన నటించే హీరోయిన్ ఎవరనేది ఇప్పటివరకు సస్పెన్స్‌గా ఉంచారు. అయితే ఈ సెకండ్ షెడ్యూల్ పూర్తయ్యేలోపే హీరోయిన్‌ను అధికారికంగా అనౌన్స్ చేసేందుకు కేవీఎన్ ప్రొడక్షన్స్ ప్లాన్ చేస్తోంది. దీంతో మెగా ఫ్యాన్స్‌కు ఉన్న పెద్ద సస్పెన్స్‌కు త్వరలోనే తెరపడనుంది. అయితే సంక్రాంతికి అనిల్ రావిపూడి, విక్టరీ వెంకటేశ్, కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం కూడా విడుదల కానుంది. మరి ఈ రెండు సినిమాలు క్లాష్ కాబోతున్నాయా అనేది చూడాల్సి ఉంది.

ఇక రాక్‌స్టార్ థమన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తుండగా, మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ మెగాస్టార్ కుమార్తె పాత్రలో కనిపించనుంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో, హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాబీ మార్క్ మాస్ ఎలిమెంట్స్, చిరంజీవి స్టైలిష్ యాక్షన్ అవతార్‌తో 'మెగా 158' బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించడం ఖాయమని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# శర్వానంద్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇదే

### 'భోగి' దర్శకుడు సంపత్ నంది

చార్మింగ్ స్టార్ శర్వానంద్, మాస్ డైరెక్టర్ సంపత్ నంది కాంబినేషన్‌లో రూపొందుతున్న పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా 'భోగి'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్,పోస్టర్లతో ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ క్రమంలోనే 'భోగి' సెట్స్ నుంచి ఓ ఎమోషనల్ అప్డేట్ బయటకొచ్చి సినీ వర్గాల్లో హాట్ టాపిగ్గా మారింది. తాజాగా జరిగిన షెడ్యూల్లో శర్వానంద్ పండించిన ఓ కీలక ఎమోషనల్ సీన్‌చూసి తాను 'కట్' చెప్పడం కూడా మర్చిపోయానని దర్శకుడు సంపత్ నంది సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. గత పదేళ్లలో శర్వానంద్ ఇచ్చిన బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇదేనని, అతడి కెరీర్‌లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ ఎమోషనల్ సీన్‌లో ఇదిఒకటని సంపత్‌నంది కొనియాడారు. ఆసీన్ పూర్తయిన వెంట నేసెట్‌లో ఉన్న 200మందికి పైగా యూనిట్ సభ్యులు ఒక్కసారిగా చప్పట్లు కొడుతూ, కళ్లలో నీళ్లుతుడుచుకున్నారని ఆయనఎమోషనల్‌గా తెలిపారు. దర్శ కుడిగా తన కెరీర్‌లో ఇలాంటి అను భూతి కలగడం ఇదేమొదటిసారని, సెట్ లోని వాతావరణం పూర్తిగా ఎమోషనల్ గా మారిపోయిందని చెప్పారు. ఇప్పుడు తాను చెప్పిన ఈ మాటలను ప్రేక్షకులు గుర్తుపెట్టుకోవాలని, థియేటర్లలో 'భోగి' చూస్తున్నప్పుడు ఆడియెన్స్ కూడా కచ్చితంగా ఇదే ఎమోషన్‌కు, ఇదే ఫీల్‌కు గురవుతారని సంపత్ నంది గట్టి ధీమా వ్యక్తం చేశారు. పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న 'భోగి'లో శర్వానంద్ సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. సౌందర్‌రాజన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు.శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శర్వానంద్‌ను ఇప్పటి దాకా చూడని మాస్, రగ్డ్ లుక్‌లో ప్రెజెంట్ చేస్తున్న సంపత్ నంది ఈ సినిమాతో బ్లాక్‌బస్టర్ కొట్టడం ఖాయమని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉంది.

# "గాసిప్" నుంచి తొలి గీతం 'సిప్పు సిప్పు'

మోస్ట్ టాలెంటెడ్, ఎనర్జిటిక్ రాశి సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నా వైభవ్ సినీ స్కల్ప్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై యతి నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'గాసిప్. నేటి తరానికి కనెక్ట్ అయ్యే ఎమోషన్స్, అందమైన ప్రేమ కథతో మేళవిస్తూ సోషల్ సెటైర్‌గా డైరెక్టర్ వైభవ్ కొండిన్య ద్వారా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదలైన సిప్పు సిప్పు సాంగ్ ప్రోమోకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ మ్యూజికల్ జర్నీ స్టార్ట్ చేస్తూ ఈ సినిమా నుంచి సిప్పు సిప్పు ఫుల్ లిరికల్ సాంగ్‌ని ఆదిత్యమ్యూజిక్ ద్వారా విడుదల చేశారు. శక్తికాంత్ కార్తీక్ స్వరపరిచిన ఈ ఎనర్జిటిక్ పబ్ డాన్స్ ట్రాక్‌కు కాసర్ల శ్యామ్ అందమైన సాహిత్యాన్ని అందించగా సింగర్ మాళవిక వోకల్స్‌తో పాటను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సునీల్ సున్నపు మాస్టర్, ఫల్గుణి బంగెర కొరియోగ్రఫీ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# వెంకీ, కల్యాణ్‌రామ్ క్రేజీ మల్టీస్టారర్... షురూ



టాలీవుడ్‌లో మరో భారీ మల్టీస్టారర్ చిత్రానికి అధికారికంగా శ్రీకారం చుట్టుకుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోలుగా తెరకెక్కబోతున్న ఈక్రేజీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు గురువారం హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ దర్శకుడు రాఘవేంద్ర రావుతోపాటు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు విచ్చేసి సందడి చేశారు. ఇక ఈ సినిమాలో నటించబోయే కథానాయికలకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లో వెంకీ మామకు జోడీగానేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ నటిస్తుండగా...నందమూరి హీరో కళ్యాణ్‌రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతిశెట్టి సందడి చేయనుంది.

అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ గ్రహీత జీవీ ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తుండగా.. ఫైన్ ప్రింట్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్,జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అనిల్ రావిపూడికి బాగా కలిసివచ్చిన సంక్రాంతి సీజన్కే ఈ సినిమాకు కూడా లాక్‌చేశారు. 2027 సంక్రాంతి కానుకగా ఈఅవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దగ్గుబాటి, నందమూరి వంశాల హీరోలు కలిసి నటిస్తుండటంతో...అనిల్ రావిపూడి మార్క్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్ టైన్ మెంట్‌పై అటు అభిమానుల్లో, ఇటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది.